13-05Pg1exHMNWJQERS.qxd:13-05Pg1exHMNWJQERS.qxd 1/1/02 7:37 AM Page 1

సాహితీ
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 101 పేజీలు: 16 వెల: 6.50



టెస్టులకు విరాట్ కోహ్లి గుడ్‌బై ఆటలో

# ఉగ్రవాదుల్ని ఊడ్చేశాం

## వారు కలలో కూడా ఊహించని దెబ్బకొట్టాం

మన త్రివిధ దళాలు ఎప్పుడూ సర్వసన్నద్ధం

మహిళల సిందూర రక్షణకే 'ఆపరేషన్ సిందూర్'

పాక్ క్షిపణులు భారత్‌లోకి రాలేకపోయాయి

భారత్ సైన్యానికి, శాస్త్రవేత్తలకు నా సెల్యూట్

### జాతినుద్దేశించిన ప్రసంగంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 12:** ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనివిధంగా భారత సైన్యం దెబ్బతీసిందని, భారత మహిళల నుదుట సింధూరాన్ని దూరంచేస్తే మూల్యం ఎలా ఉంటుందో కూడా వారికి తెలిసొచ్చేలా చేసామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్ పాక్‌లమధ్య కాల్పుల విరమణ అనంతరం సోమవారం ఉదయం నుంచి విస్తృత స్థాయిలోరక్షణరంగ సమీక్షలు నిర్వహించిన ప్రధాని మోడీ రాత్రి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సింధూర్ అనేది ఒక ఆపరేషన్ కంటే మన భారత మహిళల ఆవేదన అని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని వీడకపోతే పాకిస్తాన్‌కు మనుగడ అనేదే ఉండదని, ఉగ్రవాదులు భవిష్యత్తులో దాడిచేస్తే ఆపరేషన్ సింధూర్‌కు రెట్టింపుస్థాయిలో జవాబిస్తామని హెచ్చ రించారు. ఉగ్ర వాదం ఏరూపంలో ఉన్నా తుదముట్టిస్తామన్నారు. అణ్వా యుధాలను బూచిగా చూపించి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడ తామంటే సహించేదిలేదని, సమూలంగా పెకలించివేస్తా మన్నారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే పాకిస్థాన్‌తో చర్చలుంటాయని ఆయన స్పష్టంచేసారు. పాకిస్థాన్‌తో చర్చలు అంటూ జరిగితే కేవలం ఉగ్రవాదంపైనే ఉంటాయని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. గడచిన నాలుగురోజులుగా మన సైన్యం సామర్థ్యాన్ని మనంచూసామని, నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్ర సాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసిందని మనదేశ అసమాన వీరత్వం ప్రదర్శించిందని మోడీ ఈసందర్భంగా వారికి శెల్యూట్‌చేసారు. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యులముందే, భర్తలను దారుణంగా కాల్చిచంపారని, వ్యక్తిగతంగా ఇది తనకెంతో బాధాకరం అనిపించిందని అన్నారు. చనిపోయిన ఉగ్రవాదులనుచూసి పాకిస్థాన్ అధికారులు కన్నీళ్లపెట్టుకోవడం మనం చూసామని, దీన్నిబట్టిచూస్తే పాకిస్థాన్‌లో ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదులకు పాకిస్తాన్ అధికారుల ప్రోత్సాహం, మద్దతు ఉందని అన్నారు. పాకిస్థాన్‌లోని బహావ ల్‌పూర్, మురిద్కే వంటి స్థావరాలు ఉగ్రవాద యూనివర్సిటీలుగా ఉన్నాయని, అమాయక యువతను ప్రలోభపెట్టి వారిని లొం గదీసుకుని ఈ కేంద్రాల్లోనే శిక్షణ ఇచ్చి వారిని భారత్‌పైకి ఉసి గొలుపుతున్నారని, అందుకే ఉగ్రవాద మూలాలను ధ్వంసం చేసా మని ప్రధాని మోడీ అన్నారు. కేవలం ఉగ్రవాదంపైనే అనుకుంటే పొరుగుదేశం మన స్కూళ్లు, మందిరాలు, మసీదులు, గురుద్వా రాలు, సామాన్యుల ఇళ్లపైనా దాడులు చేసిందని, ఇక సహించలేకనే మన శక్తిసామర్థ్యాలను చూపించామన్నారు. >>2



## జమ్ము సరిహద్దుల్లో రాత్రి కాల్పులు జరిపిన పాక్

డ్రోన్లను కూల్చివేసిన భద్రతా దళాలు

జలంధర్, ఫిరోజ్‌పూర్‌లో బ్లాకౌట్

# మళ్లీ ఉల్లంఘన

**న్యూఢిల్లీ, మే 12:** కాల్పుల విరమణ ఉల్లంఘనను పాకిస్థాన్ నిస్సిగ్గుగా ఉల్లంఘించింది. రెండుదేశాల డిజిఎంఒల చర్చల అనంతరం కూడా పాకిస్తాన్ ఈ నిర్వాకానికి పాల్పడింది. రెండురోజులపాటు తీవ్రస్థాయి దాడులు చవిచూసిన తర్వాతకూడా పాక్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. జమ్ముకాశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖవెంబడిసాంబ, కతువా జిల్లాల్లో డ్రోన్లను ప్రయోగించి దాడులకు పాల్పడిందని సైనిక వర్గాలు ధృవీకరించాయి. దీనితో సరిహద్దు రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తంచేసింది .పంజాబ్, రాజస్థాన్, జమ్ము, గుజరాత్ రాష్ట్రాల్లోని కీలక స్థావరాలున్న ప్రాంతాలను బ్లాకౌట్‌ప్రకటించింది. పంజాబ్‌లోని జలం ధర్, ఫిరోజ్‌పూర్లలో కూడా బ్లాకౌట్ అమలు చేసారు. మరోపక్క వాస్తవాధీనరేఖ వెంబడి పాక్ సైన్యం జరుపుతున్న దాడులను భారత్‌రక్షణ వ్యవస్థ తిప్పికొట్టింది. డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించింది. ఇదిలా ఉండగా ప్రధాని మోడీ ప్రసంగం తర్వాతనే పాకిస్థాన్ రెచ్చిపోయింది. డ్రోన్లను >>2




## భారత్, పాక్ అణుయుద్ధాన్ని నేనే ఆపా: ట్రంప్

2లో

# ఏజెన్సీలో ఉద్యోగాలు పూర్తిగా గిరిజనులకే

**విజయవాడ, మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యో గాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పిం చేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్దరణకు తీసుకావల్సిన చర్య లపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020 లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్దరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరి జనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీం కోర్టు రద్దుచేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర అలసత్వం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయార్తు అని సిఎం అన్నారు.



### జీవో నం-3 పునరుద్ధరణకు చర్యలు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటిస్తాం

ప్రత్యేక పథకాలు కూడా అమలు చేస్తాం

గిరిజన సంక్షేమశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం**

జీవో నెంబర్ 3 పునరుద్దణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమ యంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణా మాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్దరించేందుకు తీసుకో వాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3పునరుద్దరిచేందుకు తీసుకో వా ల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసు కోవాలని సిఎం అధికారులకు >>2

# ఎపి భవన్‌కు చేరిన 400 మంది విద్యార్థులు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** భారత సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఢిల్లీ లోని ఏపీ భవన్‌కు చేరుకున్న విద్యార్థుల సుమారు సంఖ్య 400కి చేరింది. జమ్మూకాశ్మీర్,పంజాబ్‌ల్లోని పలు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న వీరంతా ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో స్వస్థలాలకు తిరుగుపయనమయ్యారు. ఢిల్లీ చేరుకున్న వీరికి ఏపీ భవన్ అధికారులు తాత్కాలిక వసతి,భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి 91 మంది విద్యార్థులు ఉండగా,ఆదివారం నాటికి ఆ సంఖ్య 350కి చేరింది. ఇక్కడి సిబ్బంది వారికి రైలు టికెట్ కన్ఫర్మేషన్ చేయించడంతో పాటు, ఎయిర్‌పోర్టు,రైల్వే స్టేషన్లకు వెళ్ళటానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సమయంలో దేశ >>2

# సైనికులతో సమానంగా నర్సులు సేవలందించాలి

## రాష్ట్ర వైద్య,ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైంది, గౌరవనీయ మైందని,ఎంతో చిత్తశుద్ధితో నిర్వహించాలని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.రోగులకు చిరునవ్వుతో సేవలందిం చాలన్నారు.వారిని అదే చిరునవ్వుతో ఆస్పత్రి నుంచి పంపించేలా మాట్లాడుతూ మొదటిసారిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల ప్రదానం చేపట్టామన్నారు..ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్వంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్ర మంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నర్సుల సేవలు అనితర సాధ్యమైనవని, నర్సులు సం పదను సృష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరో గ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగ డట మేనన్నారు. సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటే ఫిర్యాదులు వస్తాయన్నారు. ప్రజలకు పటిష్టమైన వైద్యం అందించాల్సిన బాధ్యత మంత్రిగా నాపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉందన్నారు. అందుకోసమే బడ్జెట్ లో వైద్య రంగానికి రూ.20 వేల కోట్లు కేటా యించారన్నారు. హక్కుల గురించి మాట్లాడుతు న్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడ దన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తా మని, మానవతా దృక్పధంతో కూడా ఆలోచి స్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మానవతా దృక్పధంతో పనిచేస్తుందన్నారు. మా స్థాయిలో మేము సమస్యలు పట్ల సానుకూలంగా ఉంటూ, క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నా, క్షేత్ర స్థాయికి వెళ్లటంలేదనే విమర్శలు చేస్తున్నార న్నారు. ఇవన్నీ వాస్తవాలు కాదని వారికి కూడా తెలుసునన్నారు. ఇటీవల ఒక ఉద్యోగి నన్ను బెదిరిస్తూ నాకు కామెంట్ పెట్టారని, అదే గత ప్రభుత్వం అయితే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించేదన్నారు. నేను అలా చేయలేదని, కాని మేము అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఇటీవల అనంతపురంలో బేబీ మిస్సింగ్ లో మీడియా లో వచ్చిన వార్తలు వల్ల నర్సు మీద చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, నిజం తెలుసుకుని తర్వాత సరిచేసామన్నారు. ఏపీ లో నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నా రన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్దితిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్సరం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కొరకు రిజిష్టర్ చేసుకుం టున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంవోయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పిస్తామన్నారు. దీనివల్ల మన వాళ్లు విదేశాల్లో కూడా నర్సుల ఉద్యోగాల ద్వారా సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. సరైన అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూ డదని ఈ విధంగా వృత్తి నైపుణ్యంలో కూడా శిక్షణను అందిస్తామన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

## జూన్ 13 దాకా హైకోర్టుకు సెలవులు

**విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టుకు ఈ రోజు సోమవారం నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటిం చారు. తిరిగి జూన్ 16 నుంచి పూర్తిస్థాయి కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాను న్నాయి. ఈ నేపథ్యంలో అత్యవసర వ్యా జ్యాల విచారణకు వెకేషన్ కోర్టులు ఏర్పా టు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మొదటి దశ వెకేషన్ కోర్టులు ఈ నెల 15, 22, 29వ తేదీల్లో విచారణలు చేపడ తాయి. ఇందులో భాగంగా మే 15, 22వ తేదీల్లో న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా విచారణలు చేయను న్నారు. మే 29న జస్టిస్ ఎన్.హరి >>2

## తమిళ ప్రజలకు జనసేన తోడ్పాటు

### డి. సిఎం పవన్

**విజయవాడ, మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం అంటే ప్రజాక్షేమాన్ని ఆలోచించే మార్గమని నేను నమ్ముతానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.అదే భావనతో జనసేన పార్టీని స్థాపించామ న్నారు. రాజకీయం బాధ్యత దీన్ని గుర్తించా మన్నారు.అందుకే ఓట్లు, సీట్ల లెక్కలు వేసుకోకుండా ప్రజలకు మేలుచేసే దారిలో ముందుకెళ్లామన్నారు. ప్రజలు దాన్ని అర్థం చేసుకుని ఆశీర్వదించారు. తమిళనాడు ప్రజలకు మేలుచేసే విషయాల్లో అవసరమైన తోడ్పాటు అందిస్తాం అని జనసేన అధ్య క్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పేర్కొన్నారు.మంగళగిరిలోని >>2

### హెలికాప్టర్‌పై దాడి కేసు

# మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిని విచారణ చేసిన పోలీసులు



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి

చెన్నేకొత్తపల్లి పిఎస్‌లో సాగిన విచారణ

నేడు రానున్న పైలట్ అనిల్ కుమార్

లింగమయ్య హత్య కేసులో పరిటాల శ్రీరామ్‌పై కేసు ఎందుకు పెట్టలేదన్న తోపుదుర్తి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో గత నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో హెలికా ప్టర్‌పై దాడి జరిగిన కేసులో వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. చెన్నె కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఉదయం 3 గంటల పాటు పోలీసుల విచారణకు హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ విచారణ జరిగింది. వైసీపీ కార్యకర్తలు, అభిమానులు దూసుకు రావడం వల్ల వైఎస్ జగన్ ప్రయా ణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న విషయం హెలి కాప్టర్ దాడి కేసులో ఇప్పటికే హెలికాప్టర్‌కు సంబంధించిన సంస్థకు, పైలెట్, కో పైలెట్‌కు పోలీసులు నోటీ నోటీసులు జారీ చేయగా గతం లో హెలికాప్టర్ సంబంధించిన సంస్థ ఒక న్యా యవాది ద్వారా తన అభిప్రాయాన్ని తెలి యజేసింది. ఇదే సమయంలో కో పైలెట్ కూడా విచారణకు హాజరై పోలీసుల ప్రశ్నలకు సమా ధానం చెప్పారు. అయితే గతంలో పోలీసు విచారణకు హెలికాప్టర్ పైలెట్ అనిల్ కుమార్ హాజరు కాలేదు. మళ్లీ రెండోసారి పైలట్ పోలీసులు నాటి నోటీసులు జారీ చేయగా మంగళవారం రోజు విచారణకు హాజరవుతున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో పైలట్ విచారణ పూర్తయితే ఈ కేసు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని మరోసారి అవసరం అయితే పిలుస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా సోమవారం రోజు చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పోలీసు విచారణ పూర్తయిన తర్వాత స్టేషన్ బయట మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మీడియాతో ఏమన్నారంటే హెలికాప్టర్ వద్ద జరిగిన సంఘటనలో నా ప్రమేయం ఏమీలేదు. నేను జనాన్ని అదుపు >>2

# వడదెబ్బకు నలుగురు మృతి

## రాష్ట్రమంతా అత్యధిక ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఎండలు దంచి కొట్టాయి. ఎన్టీఆర్,కృష్ణా,ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు 43.1గా ఉన్నట్లు సమా చారం.ఎండ దెబ్బకు ఈ రోజు జనం అల్లాడారు. శీతల వాతావరణ సదుపాయాలు ఉన్న ఇండ్లలో సైతం జనం ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. మధుమేహం,రక్తపోటు వంటి అనారోగ్య కారణాలు నలుగురు వ్యక్తులు ఎండ వేడిమి తట్టుకోలేక మృత్యువాత పడ్డారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఒకరు.ఏలూరు జిల్లాలో ఒకరు గుంటూరులో ఇద్దరు వడదెబ్బకు మరణించారు. 70 మండలాల్లో వడగాడ్పులు వీసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. 29 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 41 మం డలాల్లో వడగాడ్పులు వీచాయి. తీవ్ర గాడ్పులు వీచిన మండలాల్లో శ్రీకాకుళంలో 6, విజయనగరంలో 9, పార్వతీపురం మన్యం 19, కాకినాడ 3, తూర్పుగోదావరి 1 మండలాలు ఉన్నాయి. వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం 7, విజయనగరం 14, పార్వతీపురం మన్యం 4, అల్లూరి సీతారామరాజు 4, అనకాపల్లి 4, కాకినాడ 4, తూర్పుగోదావరి 1, కృష్ణాలో 3 మండలాలు ఉన్నాయి.

నిన్న ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల, శ్రీకాకుళం జిల్లా జగ్గిలి బొంతులో 42.2 డిగ్రీల చొప్పున, తిరుపతి జిల్లా ఓజిలి, అల్లూరి జిల్లా ఎర్రంపేటలో 41.8 డిగ్రీల చొప్పున, ఎన్టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, చిత్తూరు జిల్లా పిపల్లిలో 41.6 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తమ్మీద ఆదివారం 144 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరుగా వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న మూడు రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిస్తే, మరోవైపు వేడి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

ఐఎండీ అంచనా ప్రకారం మే 12 నుంచి 15 వరకు ఉరుములు మెరుపులతో పాటు బలమైన గాలులు వీస్తాయి. ఇవి కొన్ని ప్రాంతాల్లో ఉపశమనం కలిగించేలా ఉంటే, మరికొన్ని చోట్ల ఆందోళనకరంగా ఉంటా యని ఐఎండీ పేర్కొంది. దేశరాజధాని దిల్లీలో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉండి తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది.

13-5pg2exHMNWJQE.qxd:13-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:35 AM Page 1





చీనాబ్ నదిపై రామ్‌బాన్‌లో నిర్మించిన బాగ్లీహార్ హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్ కేంద్రం

## తమిళ ప్రజలకు జనసేన తోడ్పాటు

>> ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో తమిళనాడుకు చెందిన రచయిత పర్యావరణ ఉద్యమకారుడు కేఎస్ రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో తమిళ రచయిత పబ్లిషర్ మరవన్‌పులవు కె.సచ్చిదానందన్, ఎంజీఆర్ మనవడు సత్యనారాయణన్, పలు ప్రజాసంఘాలు నాయకులు విద్యావంతులతో కూడిన బృందం శనివారం పవన్ కళ్యాణ్‌తో సమావేశమైంది. తమిళనాడులోని వర్తమాన రాజకీయ పాలనాపరమైన పరిస్థితులు ఆ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు సంస్కృతి ధర్మపరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. తమిళనాడులోని సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి. వాటి పరిష్కారానికి జనసేన తన వంతు తోడ్పాటు అందిస్తుంది. ప్రజలకు మేలు చేకూరాలంటే బలమైన నాయకత్వం ఉండాలి. అప్పుడే భద్రంగా ఉన్నామనే భావన ప్రజల్లో కలుగుతుంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా మనం ఎంతటి శక్తిసామర్థ్యాలతో ఉన్నామో ప్రపంచం గుర్తించింది. అందుకు దేశానికి బలమైన నాయకత్వం ఉండటమే కారణం. సమాజంలో ఐక్యత ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అని స్పష్టం చేశారు. మాజీ సీఎంలు ఎంజీఆర్ జయలలితలు శాంతిభద్రతలతోపాటు భిన్నత్వంలో ఏకత్వం సామాజిక ఐక్యత కు ప్రాధాన్యం ఇచ్చేవారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ స్ఫూర్తిని కొనసాగించాలని అని సూచించారు. ఎన్నో విశిష్టతల సమాహారం ద్రవిడ భూమి. ఏ రాష్ట్రంలో అయినా స్థిరమైన నాయకత్వం కావాలంటే ఎన్నికల్లో ఓట్లు చీలికను అరికట్టడం ముఖ్యం. దేశాభివృద్ధికి భవిష్యత్తు రాజకీయాల్లో బలమైన పాత్ర అవసరం ఉందని నమ్ముతా. దానివల్ల ప్రజలకు మేలు కలుగుతుంది అని వివరించారు.

## కాశ్మీర్‌లో మళ్లీ మోగనున్న బడిగంట

**న్యూఢిల్లీ, మే 12:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ అమలులోకి రావడం, సరిహద్దులోని పరిస్థితి సద్దుమణుగుతున్న నేపథ్యంలో కశ్మీర్‌లో మంగళవారం నుంచి మళ్లీ పాఠశాలలు తెరుచుకోనున్నాయి. సరిహద్దు జిల్లాలైన కుప్వారా, బారాముల్లా, బండిపోరాలోని గురెజ్ సబ్‌డివిజన్ మినహా కశ్మీర్ అంతటా ఈ నెల 13 నుంచి స్కూళ్లు తెరుచుకుంటాయని కశ్మీర్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రకటించారు. భారత్-పాక్ మధ్య పరస్పర కాల్పుల నేపథ్యంలో ఇంతకుముందు ఈ బడులను ముందుజాగ్రత్త చర్యగా మూసేశారు. కాగా, పంజాబ్‌లోని సంగ్రూర్ సహా ఐదు సరిహద్దు జిల్లాల్లో సోమవారం కూడా బడులు మూసే ఉంచారు. తక్కిన ప్రాంతాల్లో మాత్రం విద్యాసంస్థలు తిరిగి తెరుచుకున్నాయి. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న పఠాన్‌కోట్, అమృతసర్, ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్ జిల్లాల్లో పాఠశాలలు మూసే ఉంచారు. పాకిస్థాన్‌తో పంజాబ్‌కు 553 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గత నెల 22న ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చిచంపడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేయడం, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో యుద్ధపరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు ఈ నెల 10న అంగీకరించడంతో సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణుగుతున్నాయి.

## మద్యం కుంభకోణం నిందితులను కఠినంగా శిక్షించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాంగ్రెస్ పార్టీ నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబందించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7800కి పెరిగినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు.

## సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త :** నదులను దేవతలుగా భావించి, పూజించే సంస్కృతి మన దేశానిది మన జీవఅవసరాలను తీర్చే నదులకు కృతజ్ఞతలు తెలుపుకొనే సాంప్రదాయాన్ని పుష్కరాల రూపంలో పూర్వికులు నిర్దేశించారు. తదనుగుణంగా ఒక్కొక్క రాశిలో బృహస్పతి ప్రవేశించినప్పుడు.. ఒక్కొక్క నదికి పుష్కరాలు జరుగుతాయి. పన్నెండు ప్రధాన నదులకు.. పన్నెండేళ్లకు ఒక్కసారి పుష్కరాలు వస్తాయి.ఆ పుష్కర నదుల్లో సరస్వతి ఒకటి. మిగిలిన నదుల్లా కాకుండా అంతర్వాహినిగా ప్రవహించడం ఈ నది యెక్క ప్రత్యేకత, రుగ్వేదం, పురాణాల్లో సరస్వతీ నది ప్రస్తావన ప్రముఖంగా ఉంది. పవిత్రమైన సప్తనదుల్లోనూ సరస్వతికి విశిష్టస్థానం ఉంది. అందుకే, స్నానం చేసినప్పుడు... గంగే చయమునే చైవ గోదావరీ సరస్వతీ నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు..... అంటూ ఈ నదులను తలచుకోవడం పుణ్యప్రదమని చెప్పారు పెద్దలు. బృహస్పతి మిధున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఈనెల 15 నుంచి 26 వరకూ పన్నెండు రోజుల పాటు సరస్వతీ నదికి పుష్కరాలు జరగబోతున్నాయి.

మానా... సరస్వతి నది జన్మస్థానం సరస్వతీ నది పుట్టిన చోటుగా పరిగణించే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బద్రినాథ్ సమీపంలో ఉన్న మానా గ్రామం. అక్కడ కూడా పుష్కర స్నానాల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సరస్వతీ నది అలకనంద నదికి ఉపనది కేశవ ప్రయాగ దగ్గర అలకనందలో కలుస్తుందంటారు. అలాగే సరస్వతీ నది అంతర్వాహినిగా....ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగలో, గుజరాత్‌లోని సోమనాథలోని త్రివేణీ సంగమాల్లో, రాజస్థాన్లోని పుష్కరలో కలుస్తుందనే విశ్వాసం ఉంది. ఆ ప్రాంతాల్లో కూడా పుష్కరాలను నిర్వహిస్తున్నారు.తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం. సరస్వతీ నది పుష్కరాలకు సిద్ధమవుతోంది. గోదావరి, ప్రాణహిత నదులతో సరస్వతి కలిసే త్రివేణీ సంగమంలో పుష్కర స్నానాల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాళేశ్వరంలో ప్రస్తుతం ఉన్న ఘాట్‌కు ప్రస్తుతం ఉన్న ఘాట్‌ను విస్తరిస్తూ సుమారు 86 మీటర్ల వెడల్పుతో నూతన ఘాట్‌ను నిర్మించారు. నూతన ఘాటపై 16 అడుగులు ఎత్తయిన సరస్వతి అమ్మవారి రాతి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు.పుష్కరాలు జరిగే 12 రోజులు నది హారతి నిర్వహిం చేందుకు హారతి ప్లాట్ ఫాంను ఏర్పాటు చేశారు.ప్రస్తుతం ఆ ఘాట్‌ను విఐపి ఘాట్‌గా పిలుస్తుండగా ఇక నుంచి సరస్వతి ఘాట్‌గా నామకరణం చేశారు.

## ఇడి విచారణకు మహేష్ బాబు గైర్హాజర్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో మహేష్ బాబు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరు కాలేదు. సోమ వారం నాడు మహేష్ బాబు ఈడీ విచారణకు హాజరవుతారని వార్తలు వచ్చినా లండన్‌లో షూటింగ్‌లో వుండడంతో ఆయన రాలేదు. ప్రముఖ నిర్మాణ రంగ స ంస్థ సూర్య డెవలపర్స్‌తో పాటు సురానా సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) గత నెలలో జరిపిన దాడుల తరువాత ఈ సంస్థ లకు ప్రమోటర్‌గా వున్న హీరో మహేష్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేయడం తెలిసిందే. ఈ రెండు సంస్థల ప్రాజెక్టులకు మహేష్ బాబు ప్రచారకర్తగా వ్యవ హరించారని ఈడీ గుర్తించడం విదితమే. ఇందుకుగానూ ఆయన 2.5 కోట్ల రూపాయల నగదు, 3.4 కోట్ల మేరకు చెక్ రూపంలో అందుకున్నట్లు ఈడీ నిర్ధారిం చి ఏప్రిల్ 28వ తేదీన హైదరాబాద్‌లోని తమ కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మహేష్ బాబు ప్రచారం చేయడం తతవల్లే తాము ఈ సంస్థల్లో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మోసపోయామని కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సాయి సూర్య డెవ లపర్స్‌తో పాటు సురానా సంస్థలపై ఈడీ దాడులు చేబట్టింది. అయితే షూటింగ్‌ల కారణంగా మహేష్ బాబు ఏప్రిల్ 28వ తేదీ విచారణకు రాలేదు. సోమవా రం నాడు ఆయన కచ్చితంగా వస్తారని భావించినా లండన్‌లో వుండడం వల్ల రాలేదని తెలిసింది. అయితే దీనిపై ఈడీ అధికారులు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మహేష్ బాబుకు మరో తేదీన విచారణకు రావాలని ఆదేశించే వీలుంది.

# ఉగ్రవాదుల్ని ఊడ్చేశాం

>> ఉగ్రవాదం చర్చలు ఒకే మార్గంలో నడవలేవని, ఉగ్రవాదం వాణిజ్య ఒకే బాటలో ఉండవని, అలాగే నదీజలాలు రక్తపుటేరులు ఒకే తీరులో ఉండబోవని పొరుగుదేశం గుర్తుంచుకోవాలనిమోడీ హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని, ఏరూపంలో ఉన్నా ఎక్కడ ఉన్నా అణిచివేస్తామని నిర్మూలించివేస్తామన్నారు. మన మేడిన్‌ఇండియా సాంకేతిక వ్యవస్థలతో రూపొందిన యుద్ధసామగ్రితోనే పొరుగుదేశానికి, ఉగ్రవాదులకు మన శక్తిసామర్థ్యాలను రుచిచూపించామన్నారు. రెండుదశాబ్దాలుగా పాకిస్తాన్‌లో విశృంఖలంగా ఉన్న ఉగ్రవాద తాండాలను ఒక్కదెబ్బతో తుడిచిపెట్టామని భారత్ వ్యతిరేకంగా కుట్రలుచేస్తున్న ఉగ్రతాండాలను తుదముట్టించామన్నారు. దీనితోభారత్‌అచేతనావస్థలోకి వెళ్లిందని, ఎటూపాలుపోని పాకిస్తాన్ మనదేశంలోని జనావాసాలు, పాఠశాలలపై దాడిచేసిందన్నారు. పాక్‌నుంచి ప్రయోగించిన మిసైళ్లు, డ్రోన్లను భారత క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దుల్లోకి రాకుండానే కూల్చివేసిందన్నారు.పాకిస్థాన్‌లోని కీలకమైన వైమానిక స్థావరాలకు తీవ్రనష్టం కలిగించామని దీనితోనే పాక్ బెంబేలెత్తిపోయిందన్నారు. పాక్ వైమానికస్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత మిసైళ్లు విధ్వంసం సృష్టించాయన్నారు. ఇప్పటికే మెరుపుదాడులు, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదంపై మన వైఖరిని స్పష్టంచేసామని, ఉగ్రవాదంపై భారత్‌షరతులమేరకే చర్చలు ఉంటాయని, భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలుసాగుతాయని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. అణ్వాయుధాలను చూపించి ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తామంటే భారత్ ఉపేక్షించదని, ఏరూపంలో ఎక్కడ నక్కినా భారత్ తుదముట్టిస్తుందని, అందుకు ఈమూడురోజులపాటుజరిగిన దాడులే నిదర్శనమని మోడీ అన్నారు. మరోసారి భారత త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలకు ప్రధానిమోడీ సెల్యూట్‌చేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచం మొత్తంచూసిందని, భారతశక్తిసామర్థ్యాలను తక్కువగా అంచనావేయవద్దని ఆయన సూచించారు. మేడిన్‌ఇండియా ఆయుధాలతోనే మా సత్తాచూపించామని మోడీ గుర్తుచేసారు. ఉగ్రవాదమౌలిక వనరులను నిలిపివేస్తే తప్ప పాకిస్తాన్‌కు మనుగడ లేదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నంతసేపూ ఆదేశానికి అభివృద్ధి కష్టమేనని మోడీ స్పష్టంచేసారు. బుద్ధపూర్ణిమరోజని బుద్ధుడు మనకు శాంతిని ప్రబోధించాడని, అలాగే శాంతితోపాటు మన శక్తిసామర్థ్యాలనుచాటిచెప్పినపుడే శాంతిసామరస్యవాతావరణం నెలకొల్పగలుగుతామని మోడీ అన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని, ఉగ్రవాదులయుగం కూడా కానేకాదని మోడీ చెపుతూ భవిష్యత్తులోకూడా భారత్ ఉగ్రవాదులు దాడులుచేయాలని ఆలోచిస్తే ఇంతకు రెట్టింపుస్థాయిలో జవాబిస్తుందని పాకిస్థాన్‌కు స్పష్టమైన హెచ్చరికలు చేసారు.

### మళ్లీ ఉల్లంఘన

>> భారత్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలే టార్గెట్‌గా దాడులుచేసింది. హోషియార్‌పూర్‌లో సైరన్లు మోగించారు. సాంబా, ఆర్నియాలో డ్రోన్ల కదలికలను గుర్తించారు.

## భారత్, పాక్ అణుయుద్ధాన్ని నేనే ఆపా: ట్రంప్

**వాషింగ్టన్, మే 12:** భారత్ పాకిస్థాన్‌లమధ్య అణుయుద్ధాన్ని తానే ఆపానని, అణుయుద్ధంజరిగి ఉంటే లక్షలాదిమందిప్రాణాలు కోల్పోయేవారని అమెరికా అధ్యక్షుడుడొనాల్డ్‌ట్రంప్ పేర్కొన్నారు. అందుకే తాను అణుయుద్ధాన్ని ఆపేలా భారత్ పాక్‌లపై ఒత్తిడి తెచ్చానన్నారు. యుద్ధం కొనసాగిస్తామంటే మీతో వ్యాపారంచేయనని చెప్పానన్నారు. దీనితో రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని దాయాది దేశాలు కాల్పుల విరమణ క్రెడిట్ నాదే అని ట్రంప్ వ్యాఖ్యలుచేసారు. అంతేకాకుండా యుద్ధం విషయంలోప్రస్తుతం భారత్‌తో చర్చలుజరుపుతున్నట్లు ట్రంప్ చెప్పారు. త్వరలో పాక్‌తోకూడా మాట్లాడతానని వివరించారు. కాల్పుల విరమణపరంగా గతంలో ఎన్నడూ వాణిజ్య అంశాలనను ప్రస్తావించిన దాఖలాలు లేవని, తాను మాత్రమే వాణిజ్యం ప్రాతిపదికగా కాల్పుల విరమణకు ఒత్తిడితెచ్చానని ట్రంప్ అన్నారు.

## బుద్ధవనంలో వరల్డ్ 'మిస్'లు గట్టి భద్రత మధ్య విహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** తెలంగాణ రాజధాని హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న ఆసియా దేశాలకు చెందిన 22 మంది కంటెస్టెంట్స్ బృందం సోమవారం నల్గొండ జిల్లా బుద్ధ వనాన్ని సందర్శించింది.ప్రపంచ సుందరీమణులకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో విజయ విహార్ వద్ద వారికి ఘనంగా స్వాగతం పలికింది. ముందుగా సుందరీమణుల బృందం నాగార్జున సాగర్ తీరాన ఉన్న విజయ విహార్‌లో ఫోటోలు దిగారు.అనంతరం బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధుడి పాదాలకు పూలతో పూజలు చేసి మహాస్థూపంలో జ్యోతులు వెలిగించి ధ్యానంలో పాల్గొన్నారు. మహాస్థూపం వద్ద ప్రపంచ సుందరీమణులకు లంబాడా కళాకారులు లంబాడా నృత్యంతో ఘన స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రాముఖ్యత, బుద్ధుడి జననం నుండి నిర్యాణం వరకు జరిగిన సంఘటనలు ఆర్కియాలజిస్ట్ శివనాగిరెడ్డి వివరించారు. అనంతరం జాతకవనంలో బుద్ధ చరితంపై కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్‌పి శరత్ చంద్ర పవార్,ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తదితరులు మాట్లాడుతూ బుద్ధవనం,నాగార్జున సాగర్ ప్రాముఖ్యతను, తెలంగాణ గొప్పతనాన్ని వివరించారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే రెండో రోజు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయన్నారు.

## జూన్ 13 దాకా హైకోర్టుకు సెలవులు

>> నాథ్, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా కేసులు విచారించనున్నారు. రెండోదశ వెకేషన్ కోర్టులు జూన్ 5, 12వ తేదీల్లో విచారణ చేపడతాయి. జూన్ 5, 12వ తేదీల్లో జస్టిస్ జస్టిస్ ఎం.కిరణ్మయి, జస్టిస్ టి.సి. డి.శేఖర్ డివిజన్ బెంచ్, జస్టిస్ కుంచం మహేశ్వరరావు సింగిల్ బెంచ్ నిర్వహిస్తారు.

## 16న జిల్లా కేంద్రాల్లో తిరంగా ర్యాలీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,మే12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,భారత సైనికులు వెంటే జాతి యావత్తూ ఉందని తిరంగా ర్యాలీ లు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపునిచ్చారు. బిజెపి శ్రేణులతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ భారతీయుల మనోభావాలు కు సంబంధించిన విషయం, అదేవిధంగా స్వదేశీ ఆయుధాలు ఎంత శక్తివంతంగా పనిచేస్తుందో ప్రపంచానికి పరిచయం అయిందన్న విషయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగంలో ప్రస్తావించిన విషయాలు వివరిస్తూ ఎన్ డి ఎ కూటమి నేతలను, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో 16వ తేదీన ర్యాలీ లు నిర్వహించాలన్నారు, అదేవిధంగా 18వ తేదీన మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. భారత సైనికులకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మద్దతు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించాలన్నారు.

## గెస్ట్ లెక్చరర్‌కు వేతనం పెంపు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గెస్ట్ లెక్చరర్ లకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం గంటకు ఇస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375కు పెంచగా, నెలకు గరిష్టంగా రూ.27,000గా నిర్ణయించింది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తాజాగా విడుదలైన జీఓలో ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీల్లో పని చేసే 1,177 మంది గెస్ట్ లెక్చరర్లు లబ్ధి పొందనున్నారు.



ఇటీవల జమ్ములో వీరమరణం పొందిన బిఎస్ఎఫ్ జవాన్ ఇంతియాజ్ భౌతిక కాయాన్ని సోమవారం అంత్యక్రియల కోసం పాట్నాకు తీసుకు వచ్చిన దృశ్యం

# పాక్‌తో 'హాట్'లైన్..

### కాల్పుల విరమణపై చర్చించిన ఉభయ డిజిఎంఒలు

**న్యూఢిల్లీ, మే 12:** భారత్‌పాకిస్థాన్ దేశాల డీజీఎంవోల చర్చలు ముగిశాయి. రెండు దేశాల డీజీఎంవోలు హాట్‌లైన్ ద్వారా చర్చలు జరిపారు. వాస్తవానికి ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం డీజీఎంవోలు ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉంది. కానీ అనివార్యంగా చర్చలను సాయంత్రం 5 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ఇవాళ వేసారు. సాయంత్రం 5 గంటలకు మొదలైన డీజీఎంల చర్చలు సుమారు గంటలపాటు జరిగాయి. భారత డీజీఎంవో రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో కాశీఫ్ చౌదరిలుఈ చర్చల్లో పాల్గొన్నారు. కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకారం తెలిపిన అనంతర పరిస్థితులు, కాల్పుల విరమణ విధివిధానాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

హాట్‌లైన్‌లో ఇంకా ఏం చర్చించారనే వివరాలు సమగ్రంగా తెలియరాలేదు. చర్చల్లో ప్రధానంగా కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పివోకే తదితర అంశాలపైనే చర్చలుజరిగాయనిసమాచారం. కాగా ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోగల బైసరన్ లోయలో పర్యాటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. ఆ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకు ప్రతీకారంగా భారత్ పాక్‌లోని, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో సర్జికల్స్ స్ట్రైక్స్ చేసింది. అదే సమయంలో పాకిస్థాన్ సైన్యం అత్యుత్సాహంతో భారత్‌పై దాడులకు పాల్పడింది.

ఈ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. రెండు దేశాల మధ్య దాడులు, ప్రతి దాడులతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ డీజీఎంవో భారత్‌కు కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారు. అందుకు భారత్ కూడా అంగీకరించింది. సోమవారం మధ్యాహ్నం డీజీఎంవోలు చర్చలకు ప్లాన్ చేశారు. అయితే మధ్యాహ్నం జరగాల్సిన చర్చలు సాయంత్రానికి వాయిదాపడ్డాయి. సాయంత్రం ఇరుదేశాల డీజీఎంలోలు చర్చలు జరిపారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిని విచారణ చేసిన పోలీసులు

>> చేయడానికి ప్రయత్నించాను. పోలీసుల భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే నా పై కేసులు నమోదు చేశారు. వైసీపీ అధినేత జగన్‌కు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారు. దీనిని మేము ప్రశ్నిస్తే మా పై కేసులు పెట్టారు అని ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. తమనేత వైఎస్ జగన్ పర్యటన కోసం రామగిరి మండలంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు నేను పర్యవేక్షించలేదని, ఇందుకోసం పోలీసుల అనుమతిని కూడా నేను కోరలేదని ఆయన చెప్పారు. హెలికాప్టర్‌పై అభిమానులు చొచ్చుకు వచ్చే సమయంలో డీఎస్పీ దగ్గరున్నా మైకు తీసుకొని నేనే కంట్రోల్ కూడా చేశానని, అయితే నేనే రెచ్చగొట్టినట్టు పోలీసులు నాపై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. సికేపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విచారణలో మొత్తం 102 ప్రశ్నలు అడిగారు అని, అన్నింటికీ సమాధానం చెప్పాను అని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పారు. మొత్తం మీడియా, పోలీసులు పాపిరెడ్డి పల్లెలో జరిగిన కురుబ లింగమయ్య హత్యను పక్కదారి పటిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చమీడియా ఈ కేసును సైడ్ ట్రాక్ చేస్తోందని, లింగమయ్య హత్య సంఘటనను, పక్కనపెట్టి హెలికాప్టర్ ఘటనని చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. మీడియానే అన్నీ డిసైడ్ చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. హెలికాప్టర్‌పై దాడి కేసులో హైకోర్టు 41ఎ నోటీసులు ఇచ్చి విచారించమని చెప్పింది అని, అయితే నన్ను అరెస్ట్ చేయమని, లాక్కురండి అని చెప్పారని మీడియాలో ప్రచారం చేశారని ఆయన ఆక్రోసం వెళ్ళగక్కారు.అసలు లింగమయ్య హత్య పరిటాల శ్రీరామ్ పై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు.లింగమయ్య హత్య జరిగిన తర్వాత శ్రీరామ్ విదేశాలకు పారిపోయాడని, చంద్రబాబు హయాంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా ఆయన ప్రశ్నించారు.

## పూర్తిగా గిరిజనులకే

>> సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని గిరిజ నులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

**ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు**

జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యెక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవ కాశాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని ఎన్నికలసమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్దరించడం లేదా అదే స్థాయిలో గిరిజను లకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదిం పులు జరపాలి" అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు విద్యవైద్య సదుపా యాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులు కునే ప్రసక్తేలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఎపి భవన్‌కు చేరిన 400మంది విద్యార్థులు

>> సరిహద్దుల్లోని రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న ఏపీ వాసులు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్నా సాయం కోసం 011-23387089, మొబైల్ నెంబర్లు 9871999430, 9871999053లలో సంప్రదించవచ్చని ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్ తెలిపారు. ఏదైనా అదనపు సమాచారం,సహాయం కావాలంటే ఏపీ భవన్ డిప్యూటీ కమీషనర్ ఎంవీఎస్ రామారావు 9871990081,లైజన్ ఆఫీసర్ వి.సురేష్‌బాబు 9818396787లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 13-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా. 12.35
విశాఖ ఉ.9.08
వర్జ్యం మ.1.34-3.21
దు.ఉ.8.13-9.05, 2) రా.11.40-12.32
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం :** ఉద్యోగాలలో స్వల్పమార్పులు వుంటాయి. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** బాకీలు వసూలవుతాయి. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం.

**కర్కాటకం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో అంచనాలు నిజం చేసుకుంటారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** అనుకోని అవకాశాలు పొందుతారు. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** నిరుద్యోగుల యత్నాలు మందగిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-05Pg3fV.qxd:13-05Pg3fV.qxd 1/1/02 7:41 AM Page 1



# కాలువల తవ్వకం పనులు మే నెలాఖరుకు పూర్తి చేయాలి

## - జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



ఇరిగేషన్ అధికారుల టెలీకాన్ఫరెన్స్ లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క,తూటికాడ తొలగింపు,షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు, గ్రీజు పెట్టడం వంటి నిర్వహణ పనుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 344 కోట్ల రూపాయలు విడుదల చేశారని,ఈ పనులను స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సోమవారం విజయవాడలో జలవనరుల క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలు, ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారాయన.ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వర రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గుర్రపుడెక్క, తూట ‘కాడ వంటి వాటి తొలగింపుకోసం, మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించుకోవాలని సూచించారాయన. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చిందని, నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం, 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావడం అని ఆయన అధికారులకు సూచించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి.ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి నిమ్మల రామానాయుడు, గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యత తో పూర్తి చేయాలన్నారు.



# పొరుగు దేశాల మధ్య సమస్యల పరిష్కారానికి యుద్ధమే కీలకం కాదు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** పొరుగు దేశాల మధ్య సమస్యలను పరిష్కరించుకోవడాని యుద్ధమే కీలకం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యానించారు.మన దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ఉన్మాదాల శిబిరాలపై ఆపరేషన్ సింధూరను సీపీఐ సమర్థించిందన్నారు.అయితే యుద్ధంపై తమ పార్టీ లైన్ తమకుందన్నారు.అందుకే అనివార్యమైతే తప్ప యుద్ధం సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వద్దన్నారు.దీనిపై ఆయనను పాకిస్థాన్‌కు పంపించాలంటూ బీజేపీ సీనియర్ నేత ఎమ్మెల్సీ సోము వీర్రాజు మతిభ్రమించి విమర్శలు చేయడాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఖండించారు.‘ట్రంప్ చెబితే ప్రస్తుతం భారత్ పాక్ యుద్ధం ఆగిందా? లేదా?, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ప్రజల విచక్షణను గాలికి వదిలి ట్రంప్ చెప్పిన మాటలు విని యుద్ధం ఆపేయడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి అమెరికా వెళ్లి గురువు ట్రంప్‌తో ఉంటే మంచిదని హితవు పలికారు.దేశం ఉనికి ప్రమాదం వస్తే వామపక్షాలు ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామన్నారు.మన దేశ ప్రజలపై యుద్ధం ప్రభావం ఉండకూడదన్నారు.

# తిరుపతి ఐఐటికి మహర్దశ

## రూ.2300కోట్లు నిధులు మంజూరు

### అంతర్జాతీయ స్థాయికి తీర్చి దిద్దుతాం: డైరెక్టర్ ప్రొ.సత్యనారాయణ





తిరుపతి ఐఐటి దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటికి మహర్ధశ వస్తుందని రాబోవు రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఐఐటిని తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయనను ప్రభాతవార్త పలకరించినపుడు ఐఐటి రాబోవు 4 సంవత్సరాల్లో చేపట్టబోయే ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వివరించారు. రాబోవు నాలుగు సంవత్సరాలకు గాను కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తిరుపతి ఐఐటికి రూ.2300కోట్లు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం అందిందన్నారు. రాబోవు నాలుగుసంవత్సరాల్లో ఐఐటికి మహార్థశ వస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 2015లో మంజూరు చేసిన ఐఐటిల్లో తిరుపతి పేరుతో ఒక ఐఐటిని, అలాగే ఐసర్‌ను ఏర్పాటుకు మంజూరు చేసారన్నారు. ఐఐటిని 539 ఎకరాల్లో నిర్మాణానికి ప్రణాళికలు రచించి అమలు చేసామన్నారు.2017నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. సుమారు 4 సంవత్సరాల పాటు తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలతో అతిధిగా విద్యాసంవత్సరాలను గడిపామన్నారు.అలాగే హాస్టల్‌ను ప్రైవేటు భవనాల్లో గడిపామన్నారు. రెండేళ్ళ క్రితం ఏర్పేడు మండల కేంద్రంలో సొంత భవనాల్లోకి ప్రవేశించామన్నారు. 2017 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సర వరకు రూ.1100 కోట్లు వెచ్చించినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. సకల సదుపాయాలతో సంపూర్ణ స్థాయిలో తిరుపతి ఐఐటి నిర్వహిస్తున్నామని వివరించారు. సొంత భవనాల్లోకి ప్రవేశించిన తరువాత ఎన్నో ఆవిష్కరణలు ఎన్నో ఒప్పందాలు జరిగాయన్నారు.అంతేకాక విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నామని అయితే తన సిబ్బంది సహకారం ఎంత చెప్పినా తక్కువే అన్నారు.

# టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల వివరాలు

**విజయవాడ,మే12.ప్రభాతవార్త ప్రతినిధి:** టైపురైటింగ్ మరియు షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు కార్యదర్శి జి.వి.రామచంద్ర రావు, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ హ్యాండ్ పరీక్షను ఈ ఏడాది జూలై 12 మరియు 13వ తేదిలలో, టైప్ రైటింగ్ పరీక్షను, ఈ ఏడాది జూలై 19 మరియు 20 వ తేదిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను మే నెల చివరి వారంలో జారిచేయనున్నట్లు ఆయన చెప్పారు. పూర్తి వివరాలు మరియు పరీక్షలకు సంబంధించిన తాజా సమాచారం కొరకు అభ్యర్థులు రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు, మంగళగిరి, అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని జి.వి.రామచంద్ర రావు కోరారు.

# పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాల్ టిక్కెట్లు రెడీ

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల హాల్ టికెట్లు విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ హాల్ టికెట్లను సంబంధిత వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకో వచ్చని విద్యార్థులకు ప్రభుత్వం సూచించింది. విద్యార్థులు.. తమ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపింది. అలాగే మన మిత్ర యాప్ ద్వారా వాట్సాప్‌లో సైతం ఈ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించింది. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ విద్యార్థులు ఎవరైనా వీటి ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది. విద్యార్థులు.. తమ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపింది. అలాగే మన మిత్ర యాప్ ద్వారా వాట్సాప్‌లో సైతం ఈ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించింది. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ విద్యార్థులు ఎవరైనా వీటి ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తిరుమల సమాచారం

## కల్తీనెయ్యి ఘటనపై ఛార్జిషీటు!

### - 15మంది నిందితులుగా పేర్కొన్న సిట్





**తిరుమల,మే 12 ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులకు ఎంతో విశ్వాసమున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలన కేసులో సిబిఐ సిట్ అధికారులు ఛార్జిషీటు దాఖలుచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నెల్లూరు ఏసిబి కోర్టులో సిట్ దాఖలు చేసిన మొదటి ఛార్జిషీట్‌లో 15మందిని నిందితులుగా పేర్కొంది. ఇందులో ఆరుగురిని ఇప్పటికే సిట్ అరెస్టుచేసి, అన్ని కోణాల్లో సమగ్రంగా విచారణ చేపట్టి ఆధారాలు సేకరించింది. మిగిలిన వారిలో నెయ్యిసరఫరాకు చెందిన సరఫరాదారులు, నిర్వాహకులు, ఉద్యోగులు ఉన్నారు. ఏఆర్‌డైయిరీ, బోలేబాబాడెయిరీ, వైష్ణవిడెయిరీల ఉద్యోగులను నిందితులుగా చేర్చిన విషయం తెలిసిందే. ఇద్దరు టిటిడి ఉద్యోగులును ఇప్పటికే అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచింది.20మందిని టిటిడి ఉద్యోగులను సాక్షులుగా పేర్కొంది. సిబిఐ సిట్ అధికారులు పూర్తిగా గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించారు. కల్తీనెయ్యికి సూత్రధారులు,పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలించనున్నారు. ఇప్పుడు నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నారనేది సమాచారం.

## నిండుపౌర్ణమిన వేడుకగా గరుడసేవ



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** చల్లటివాతావరణంలో ఆకాశం ప్రశాంతంగా మబ్బులతో ఉన్న వేళ పౌర్ణమి ఘడియల్లో పున్నమివెలుగుల్లో సోమవారం రాత్రి శ్రీమలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగింది. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు,ఆలయ పేష్కార్ రామకృష్ణ,భక్తులు పాల్గొన్నారు.

## రెండుటన్నుల పుష్పాలు, పత్రాలతో కపిలేశ్వరునికి పుష్పసోయగం



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ద శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 2టన్నులు పత్రాలు, 2టన్నులు పుష్పాలతో శోభాయమానంగా పుష్పయాగ మహోత్సవం నిర్వహించారు. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాంబరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆకులతో కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారి ఉత్సవమూర్తులకు పుష్పాలతో స్పృశించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపిన అర్చకులు పాలు,పెరుగు, తేనె, చెరకురసం, విబూది, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో కలశస్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్,కర్నాటక ,తమిళనాడునుండి దాతలు విరాళంగా పంపిన పుష్పాలు, పత్రాలతో విశేషంగా అభిషేకించారు. ఆలయంలో ఇటీవల బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులవల్లగానీ, అర్చకులవల్ల, అధికారుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం జరిపించడం పరిపాటి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి దరూరు పుల్లయ్య గుండెపోటుతో కన్నుమూత

## - కాంగ్రెస్ నుండి రెండు సార్లు ఎంపిగా ఎన్నిక

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త** అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు, సాగునీటి రంగ నిపుణులు దరూరు పుల్లయ్య (86) గుండె పోటుతో సోమవారం మధ్యాన్నం కన్నుమూశారు. కంప్లి కొట్టాల గ్రామంలోగల తమ పంట పొలాలను చూడటానికి వెళ్లి అక్కడే గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం. ఆయనకు భార్య దరూరు సత్యవతి, కుమారుడు దరూరు రమేష్ (ఛాయాపురం గ్రామం మాజీ సర్పంచ్), ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. చాలా కాలంగా ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దరూరు పుల్లయ్య 1939 జూన్ 20న మద్రాసు ప్రెసిడెన్సీ లో జన్మించారు. చెన్నైలోని లయోలా కళాశాలలో చదువుకున్నారు. మద్రాసు న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన 1977, 1980లో రెండుసార్లు 6వ, 7వ లోక్‌సభకు అనంతపురం నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. 1994లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉరవకొండ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ చేతిలో ఓడిపోయారు. కొన్ని సంవత్సరాల తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లో పాలొంటూ ప్రత్యేక వర్గాన్ని నిర్వహించారు. సాగునీటి రంగంపై అపారమైన అనుభవం కల్గిన దరూరు పుల్లయ్య రాష్ట్రంలోని ప్రధానమైన జలాశయాలు,

ప్రాజెక్టులు వాటి పుట్టుపూర్వోత్తరాలపై అనేక అధ్యయనాలు చేశారు. కరువు పీడిత రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కరువును, వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వాలకు ఎంతో విలువైన సలహాలు, సూచనలు చేసి అనేక ఉద్యమాల్లో సైతం పాల్గొని తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.

హంద్రీనీవా సుజల స్రవంతి పథకంకు అమలుకు ఆయన కృషి చేశారు. జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కనబెట్టి కమ్యూనిస్టు యోధులు వి.కె.ఆదినారాయణరెడ్డితో కలిసి పనిచేశారు. వి.కె మరణానంతరం వి.కె.ట్రస్టు ఏర్పాటు చేయడంతోపాటు ఆయన పేరుమీద వి.కె ట్రస్టు భవనం నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా బళ్లారిలోనే నివశిస్తున్నారు.

# ఏపి-ఇఏపిసెట్ హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**విజయవాడ,మే 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ-ఈఏపీసెట్-2025కు సంబంధించిన హాల్‌టిక్కెట్లను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇంజనీరింగ్ అగ్రికల్చర్,ఫార్మసీ విభాగాలకు కలిపి మొత్తం 3,61,299 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్నాయి. సందేహాలకు 0884-2359599,2342499 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.



# అమరావతి నిర్మాణపనులు పునఃప్రారంభం ఆనందం

## - మంత్రులు అచ్చెన్న, కొల్లురవీంద్ర

**తిరుమల,మే 12 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అభివృద్ధి పనులు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పునఃప్రారంభం కావడం ఆనందంగా ఉందని రాష్ట్రమంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని మంత్రులు ఉద్ఘాటించారు. రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడ ుకున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకమైన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు అమలవుతున్నాయన్నారు. పోలవరం కూడా పూర్తిచేసేలా సిఎం చంద్రబాబుకు శక్తిని ఇవ్వాలని వేడుకున్నామన్నారు. సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్న మంత్రులు విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తిరుమల రెండో ఘాట్‌లో ‘చిరుత’!

## - ద్విచక్రవాహనదారులు బెంబేలు

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి కాలంలో అటవీప్రాంతంలో నీరు,ఆహారం దొరకక దారితప్పిన చిరుతపులులు ఏకంగా ఘాట్‌రోడ్లపై, కాలినడక మార్గాల్లో భక్తులకు కనిపిస్తున్నాయి. అటవీప్రాంతం వదలి భక్తుల సంచారం ప్రాంతాల్లో వచ్చేస్తుండటంతో భయంతో వణికిపోతున్నారు. తాజాగా సోమవారం ఉదయం 9గంటల ప్రాంతంలో తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో వినాయకుడి గుడి సమీపంలో ఓ చిరుతపులి అడవిలోంచి ఘాట్‌రోడ్డు దాటడాన్ని ద్విచక్రవాహనదారులు గమనించారు. వెంటనే భయంతో విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సాధారణంగా శేషాచలంఅటవీ ప్రాంతంలో ఆగస్ట్-సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తి జరుపుకునే అవకాశం ఉన్నందున తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఉంటుంది. అయితే వేసవిలో వర్షాభావ పరిస్థితులతో కుంటల్లో నీరులేక,ఆహారం దొరక్క జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.

# ప్రయాణికుల భద్రతే ప్రధానం

**గుంతకల్లు రైల్వే,మే 12,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవికాలంలో రైలు ప్రయాణికుల భద్రత, రక్షణలకై రైల్వే సిబ్బంది నిబద్దత మరింత చిత్తశుద్దిలతో పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన భద్రతా, సమయపాలన సమీక్ష సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఎస్ఓడి సూర్యనారాయణలతో కలిసి డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే పనితీరును సమీక్షించారు.

# రాజకీయ కక్ష సాధింపులకు పోలీసులా? దిగజారిన శాంతిభద్రతలు : సజ్జల

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను నీరుగారుస్తూ, రాజకీయ కక్షసాధింపులకు వినియోగిస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలపై వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ కక్షసాధింపు చర్యలు, పోలీసులను వినియోగించుకుంటున్న తీరు, దిగజారిన శాంతిభద్రతలు, తాజాగా మాజీ మంత్రి విడదల రజిని పట్ల స్థానిక సీఐ అమానుషంగా వ్యవహరించిన వైనంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాష్ట్రంలో పోలీసులు పరిధి దాటి వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటూ, రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలపై ఉదాహరణలతో సహా సమావేశంలో ప్రస్తావించారు. తాజాగా మాజీ మంత్రి విడదల రజిని పట్ల పోలీస్ అధికారి వ్యవహరించిన తీరు రాష్ట్రంలో పోలీసుల ద్వారా ప్రభుత్వం చేయిస్తున్న దౌర్జన్యకాండకు నిదర్శనమని పలువురు నాయకులు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలు, పోలీస్ యంత్రాంగాన్ని తప్పుదోవలో నడిపిస్తున్న వైనంను ప్రజలు ముందు పెట్టేందుకు వైయస్ఆర్‌సీపీ ఒక కార్యాచరణను సిద్ధం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కార్ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను నొక్కేస్తోందని, ఎవరైనా ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు సైతం కేసుల నమోదులో చట్టపరమైన నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణని అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో పరిస్థితులు దిగజారి పోయాయని, డీజీపీకి ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఇవ్వక పోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నిసార్లు డీజీపీ అపాయింట్‌మెంట్ కోరినా స్పందించ పోవడం దేనికి సంకేతమని నిలదీశారు. ఈ మొత్తం వ్యవహారంను వైయస్ఆర్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటోందని, వ్యవస్థలను కాపాడేందుకు బాధ్యత గల ప్రతిపక్షంగా దీనిపై స్పందిస్తుందని అన్నారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగు నాగార్జున, జోగి రమేష్, విడదల రజిని, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్మోహన్‌రావు, అన్నాబత్తుని శివకుమార్, పార్టీ నాయకులు దేవినేని అవినాష్, వేమారెడ్డి, పోతిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి - వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనస్సు సంతోషంగా ఉందని పలువురు న్యాయమూర్తులు తెలిపారు. హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎవి రవీంద్రబాబు, కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి అరవింద్ కుటుంబసభ్యులతో కలసి , సినీనటుడు రఘుకారుమంచి వేర్వేరుగా సోమవారం “ ఆలయంలోనికి చేరుకున్నారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-530 013.

**Tender Notice**

Open tenders are invited through E-Procurement for the works of: Extension of addl. CMD of 1281 KVA with CL 1281 KW over the existing CMD of 990 KVA with CL 990 KW aggregating to a total CMD of 2271 KVA with Change in CL 2271 KW to HT SC No.RJY959, M/s. Airports Authority of India, Rajahmundry Airport, Madhurapudi (V), Korukonda (M), under HT Category-IIA(i) duly conversion of 11KV potential with 33KV Potential (Dedicated Feeder) in Korukonda Section of operation Division Rajamahendravaram Rural in East Godavari District in APEPDCL. (Partial Turnkey basis).
Bid No:CGM/O&CS/APEPDCL/VSP/5/2025-26
Further details can be viewed in www.apeprocurement.gov.in & www.apeasternpower.com
Contact Phone No:0891-2582207, 7382585503
Advt-26
Sd/- Chief General Manager/O&CS

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**Request for Proposal**

NIT No. 409/ADCL/IPD/2025 Dated: 12.05.2025

Request for Proposal (RFP) for Engagement of Project Management Consultant (PMC) for (i) Construction of Roads, Storm Water Drains, Water Supply Network, Sewerage Network, Utility Ducts for Power & ICT, Reuse Waterline, Pedestrian Tracks, Cycle Track, Avenue Plantation & Street Furniture in E16, N1, N2, N3A&3B, N5 Roads in Amaravali and (ii) Construction of Road, Storm water Drainage, and Utilities for (a) E15 Road Extension to Old National Highway Mangalagiri and (b) E13 Road Extension to National Highway-16; including DLP 2 years in Andhra Pradesh.

The RFP can be downloaded on AP e-procurement portal from 13.05.2025 to 04.06.2025 up to 15.30 Hrs. Due date for submission of Bid is 04.06.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 04.06.2025 @16.30 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in

Sd/- Chairperson and Managing Director, ADCL, Vijayawada

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A - ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
B.O. విశాఖపట్నం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, అల్లెన్ సోల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003.
తేది: 13.05.2025

వార్త

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.

-మహాత్మాగాంధీ

# దాయాదికి తీవ్ర హెచ్చరికలు!

భారత్‌పాక్ పరస్పర దాడుల తర్వాత ప్రధాని మోడీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం ఉగ్రవాదులకు ఒక హెచ్చరిక చేసినట్లయింది. అదే క్రమంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రస్థావరాలకు అన్ని హంగులు కల్పిస్తున్న దాయాదికి తీవ్ర స్థాయి హెచ్చరికలు కూడా చేసింది. పహల్గావ్ దాడి ప్రపంచాన్ని మొత్తం కుదిపేసిందని, మన మహిళల నుదుట సింధూరం దూరంచేస్తే మూల్యం ఏ స్థాయిలో ఉంటుందో కూడా చూపించామని చెపుతూనే మోడీ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులకు గట్టి హెచ్చరికలు పంపించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా కూడా మట్టిలో కలిపేస్తామని ముందు నుంచీ చెపుతున్న మోడీ పొరుగుదేశంతో చర్చలంటూ ఉంటే కేవలం ఉగ్రవాదం, ఉగ్రవాదుల దుశ్చర్యలపైనే ఉంటాయని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను అప్పగించిన తర్వాతనే ఏ చర్చలయినా ఉంటాయని చెపుతూ వచ్చారు. సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో కూడా మోడీ ఇచ్చిన సందేశం ఉగ్రవాదంపై మరింత స్పష్టతనిచ్చింది. కేవలం ఒక్కరాత్రిలోనే భారత సత్తాను చూసిన పాకిస్తాన్ బెంబేలెత్తిపోయిందని, అగ్రరాజ్యాలను ఆశ్రయించి ప్రాధేయపడిందని ఇదంతా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంవల్లనే కాదా అన్న ప్రశ్నలు కురిపించారు. పాక్ స్వయంగా కాల్పుల విరమణకు వద్దామని ప్రాధేయపడితేనే అంగీకరించామన్న సంకేతాలు కూడా ఇచ్చారు. కాల్పుల విరమణ తర్వాత మరే ఇతర చిన్న సంఘటన జరిగినా కూడా కూకటివేళ్లతో ఇకపై పెకలించివేస్తామన్నారు. ఆపరేషన్ సింధూర్ అంటే ఒక పేరు కాదని, ఒక ప్రతిజ్ఞ అని అది ఎలా ఉంటుందో ఈ మూడు రోజుల దాడుల్లోనే తెలిసివచ్చేలా చేసామని, భవిష్యత్తులో దాడులుచేయాలంటే ఇకపై ఎలా ఉంటుందో పాక్ తెలుసుకోవాలన్న సంకేతాలు మోడీ ప్రసంగంలో కనిపించాయి. ఒక్కరాత్రిలోనే పాక్ గుండెలను ఎగిసి తన్నామని భయంతో, రక్షణ కోసం ప్రపంచదేశాలను ఆశ్రయించిందని కూడా గుర్తుచేసిన మోడీ ఉగ్రవాదంపై భారత్ విధివిధానాలు ఇక ఎంతమాత్రం మారబోవని తెగేసి చెప్పారు. ఇదే సంకేతాలు ఇతర ప్రపంచదేశాలకు కూడా పంపించారు. అటు చైనా అయినా ఇటు బంగ్లా దేశ్‌కు కూడా ఈ సంకేతాలు బలంగా వెళ్లాయనే చెప్పాలి. యుద్ధరంగంలో ప్రతిసారి ఓటమి చవిచూసినా పాకిస్తాన్‌కు బుద్ధిరాలేదు. ఇపుడు ఆపరేషన్ సింధూర్‌లో కూడా పలాయనం తప్పలేదు. అణ్వాయుధాలను బూచిగా చూపించి ఉగ్రవాదులను పంపిస్తామన్నా, దాడులు చేస్తామంటే ఎంతమాత్రం భారత్ ఉపేక్షించదని, భారత్ అందుకు సర్వసన్నద్ధంగా నిరంతరం ఉంటుందన్న హెచ్చరికలను మోడీ పంపించారు. ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసి 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని, ఉగ్రవాదుల మృతదేహాలను చూసి పాక్ ఆర్మీ అధికారులు కన్నీళ్లు పెట్టుకున్నారంటే ఉగ్రవాదాన్ని ఆదేశం ఎంతమేర ప్రోత్సహిస్తున్నదో అవగతం అవుతోందని, ప్రపంచదేశాలు పాకిస్తాన్ వైఖరిని కూడా అర్థంచేసుకోవాలని మోడీ తన ప్రసంగంలో పిలుపునిచ్చినట్లయింది. వాస్తవానికి ఓ పక్క దాడులు జరుగుతున్నా మరోపక్క నిరంతరం డిజిఎంఒలు, త్రివిధ దళాల అధిపతులు, రక్షణమంత్రి, విదేశాంగ మంత్రులతోపాటు జాతీయభద్రతా సలహాదారులతో నిత్యం సమీక్షలు జరిపిన మోడీ ఎప్పటికప్పుడు దాడుల సమాచారాన్ని రప్పించుకున్నారు. యుద్ధతంత్రంలో అనుసరించాల్సిన వ్యూహాలు కూడా వారితో చర్చించారు. పాకిస్తాన్ వైపు నుంచి ఒక్కతూటా పేలితే మీరు క్షిపణిని పేల్చండంటూ త్రివిధ దళాలకు స్వేచ్ఛనిచ్చారు. భారత్ పాక్‌ల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ల హాట్‌లైన్ చర్చలపరంగా అనుసరించాల్సిన వ్యూహాలను కూడా వారికి ఉద్బోదించారు. తర్వాత కూడా మోడీ అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణను కూడా సిద్ధంచేయాలని సూచించారు. మూడురోజుల పాటు పాకిస్తాన్‌పై జరిపిన దాడుల్లో కేవలం పౌరజీవనానికి అంతరాయంలేని విధంగా లక్ష్యాలను ధ్వంసం చేసిన విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అదే క్రమంలో సరిహద్దుల్లో కాల్పులకు తెగబడటం, 26 కీలక స్థావరాలను టార్గెట్ చేసుకుని ఉపక్రమించడం వంటి చర్యలతోపాటు భారత్‌లోని విద్యాసంస్థలు, మందిరాలు, మసీదులు గురుద్వారాలపైనా పాక్‌చేసిన దాడులను దృశ్యమాధ్యమంలో కూడా ప్రపంచానికి చేరవేసేలా వ్యూహాలు అమలుచేయడం వెనుక ప్రధాని ఆలోచనే ఉందని తెలుస్తోంది. భారత్‌పై ఇప్పటి వరకూ మూడు సార్లు యుద్ధాలుచేసిన పాకిస్థాన్ ఏ ఒక్క యుద్ధంలో కూడా గెలవలేదు సరికదా తోకముడిచింది. ఇపుడు ఆపరేషన్ సింధూర్‌లో కూడా అదేతీరులో వ్యవహరించింది. ఇకపై దాడులతీరును పరికిస్తే భారత్ తన స్వదేశీ తయారీ ఆయుధ సామగ్రిని వినియోగించడం ద్వారా రక్షణరంగ వ్యవస్థలో కూడా భారత్ స్వయం సమృద్ధితో కొనసాగుతున్నదన్న సందేశంఇచ్చారు. డిఆర్డీవో రూపొందించిన ఆకాశ్ క్షిపణి అయినా ఇజ్రాయిల్ పరిజ్ఞానంతో భారత్‌లోనే తయారుచేసిన డ్రోన్లు అయినా మన రక్షణ రంగం ఇతర దేశాలకు తీసిపోదన్న భావనను కూడా కల్పించారు. ఈ క్రమంలో కాల్పుల విరమణ జరిగినప్పటికీ ఆపరేషన్ సింధూర్ ఇక్కడితో ఆగిపో లేదని చేసిన హెచ్చరికలు కూడా పాక్‌కు అనునిత్యం భయంతో వణికించేవేనని చెప్పవచ్చు. ఇకపై ఎలాంటి దాడులు జరిగినా యుద్ధచర్యలుగానే పరిగణిస్తామని, పర్యవసానాలు ఇలాగే ఉంటాయని, మోడీ తన ప్రసంగంద్వారా భారత్‌ను శాసించాలనిచూసే వారికి హెచ్చరికలు పంపించినట్లయింది.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

# క్రమబద్ధీకరణలో నిరుద్యోగులకూ న్యాయం జరగాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో నియామకాలపై వైస్ ఛాన్సలర్లతో సమీక్ష నిర్వహించారని, కాంట్రాక్టు ఉద్యోగుల్ని మినహాయించి మొత్తం 1588 పోస్టుల్లో కేవలం 402 సహాయ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే జరిగితే ఏండ్ల తరబడి అధ్యాపక వృత్తిలో కొనసాగాలని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మరోసారి నిరాశే మిగులుతుంది. గతంలో ఆర్థికశాఖ చేత ఆమోదం పొందిన పోస్టులు కాకుండా చాలా మంది అధ్యాపకులు ఇటీవలి కాలంలో పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో మరొక సారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినపుడే బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. యూజీసీ నుండి కూడా రావాల్సిన నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.**

డాక్టర్. అశోక్ మంద

తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టుగా నిలిచిన యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీ జరిగి దాదాపు 14 ఏండ్లు గడిచింది. గత ప్రభుత్వం అధ్యాపకుల భర్తీ కోసం యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లు తెచ్చినా అది పలు కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీ కోసం జి.వో నం.21 తీసుకువచ్చింది. ఈ జీ.ఓ. నిబంధనల ప్రకారమే నియామకాలు జరుగుతాయి. జి.వోలో వంద మార్కులకు గాను డిగ్రీ, పీజీలకు కలిపి 20 మార్కులు కేటాయిస్తూ, పీహెచ్‌డికి కేవలం పది మార్కులే కేటాయించడం, వివిధ సబ్జెక్టుల్లో జాతీయ స్థాయిలో నెట్ ఉత్తీర్ణతకు, రాష్ట్ర స్థాయిలో సెట్ ఉత్తీర్ణతకు సమానంగా మార్కులు కేటాయించడం వల్ల ఉద్యోగార్థులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్(నెట్)లో ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్(సెట్)తో పోల్చితే కఠినంగా ఉంటుంది. ఇదిలా ఉంటే ఏండ్ల తరబడి అధ్యాపక పోస్టుల భర్తీ చేయకపోవడం వల్ల యూనివర్సిటీలతో పాటు వాటి అనుబంధ కళాశాలల్లో కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులతో విద్యార్థులకి బోధించడం అనివార్యమైంది. ఇప్పుడు వాళ్లు కూడా తమకు ఉద్యోగ భద్రత కావాలంటూ, రెగ్యులరైజ్ చేయాలని ఆందోళన చేపడుతున్నారు. యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్, పార్ట్ టైం లేదా తాత్కాలిక అధ్యాపకుల క్రమబద్ధీకరణ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 16లో పేర్కొన్న సమాన అవకాశాల సూత్రాన్ని ఉల్లంఘిస్తుంది. ఈ ఆర్టికల్ ప్రకారం ప్రతి పౌరుడికీ ప్రభుత్వ ఉద్యోగాలకు సమాన హక్కు ఉండడమే కాకుండా నియామకాలు పారదర్శకంగా, పోటీ ఆధారంగా జరగాలి. కాంట్రాక్టు లేదా తాత్కాలిక అధ్యాపకులను నేరుగా క్రమబద్ధీకరిస్తే, యూజీసీ నిబంధనల ప్రకారం నెట్/సెట్, పిహెచ్‌డి వంటి అర్హతలు సాధించిన అభ్యర్థులకు అవకాశాలు తగ్గుతాయి. తెలంగాణలో వేలాది మంది అభ్యర్థులు జే.ఆర్ ఎఫ్, నెట్ ఉత్తీర్ణతతో పాటు పిహెచ్‌డి పూర్తి చేసి యూనివర్సిటీ అధ్యాపక ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒక వేళ క్రమబద్ధీకరణద్వారా ఈ ఖాళీలు భర్తీ అయితే ఇక నిరుద్యోగులకు మిగిలేది ఏముంటుంది?. ఆయా సబ్జెక్టుల్లో విషయ పరిజ్ఞానం, నెట్/సెట్, పీహెచ్‌డి లేని వారిని క్రమబద్ధీకరిస్తే, అది విద్యా ప్రమాణాలను తగ్గించడమే కాకుండా, అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేసినట్లు అవుతుంది. దీనివల్ల యూనివర్సిటీలలో బోధనా నాణ్యత కూడా దెబ్బ తినే ప్రమాదం ఉంది. క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు నిరుద్యోగ యువత పక్షాన నిలిచి వారికి అనుకూలంగా ఉన్నాయి. 2024 నవంబర్‌లో తెలంగాణ హైకోర్టు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జివో నం.16ను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ జివో ద్వారా విద్యాశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. అయితే హైకోర్టు, ఈ ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16లకు విరుద్ధమని, సమాన అవకాశాలను హరిస్తుందని స్పష్టం చేసింది. ఈ తీర్పు యూనివర్సిటీ నియామకాలకు కూడా వర్తిస్తుంది. ఎందుకంటే యూనివర్సిటీలు కూడా ప్రభుత్వ నిధులతో నడుస్తాయి. నియామక ప్రక్రియ నియమ నిబంధనలు



రాజ్యాంగ మౌలిక సూత్రాలకు కట్టుబడి ఉండాలి. గతంలో సుప్రీంకోర్టు కూడా ఇలాంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు తప్పనిసరిగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేదా ఇతర ప్రభుత్వ నియామక సంస్థల ద్వారా పారదర్శకంగా జరగాలని ఉన్నత న్యాయస్థానాలు సూచించాయి. యూనివర్సిటీల విషయంలో, యూజీసీ నిబంధనల ప్రకారం నియామకాలు జరగాలని, ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు ప్రత్యేక హక్కు ఉండదని కూడా కోర్టులు వివిధ సందర్భాల్లో స్పష్టం చేశాయి. ఆయా ఉద్యోగాలకు కావాల్సిన అర్హతలు, అభ్యర్థుల మధ్య పోటీ ఆధారంగా నియామకాలను చేపట్టాలని తెలిపాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే అధ్యాపకుల భర్తీ కోసం తీసుకువచ్చిన జి.వో 21లో కొన్ని మార్పులు చేయాలని ఉద్యోగార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి సూచనలకు సానుకూలంగా స్పందించి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేస్తే వేలాది మంది అభ్యర్థులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. కాంట్రాక్టు లేదా తాత్కాలిక అధ్యాపకుల క్రమబద్ధీకరణ వల్ల పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా, క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, రాజకీయ ఒత్తిళ్లు, నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తిని పెంచుతాయి. కొంతమంది పైరవీల ద్వారా కూడా గతంలో అర్హతలు లేకుండానే కాంట్రాక్టు ఉద్యోగులుగా చెలామణి అవుతున్నారనే వాదనలు కూడా ఉన్నాయి. వీటన్నిటి వల్ల నిరుద్యోగ యువత నుండి ప్రభుత్వం మీద వ్యతిరేకత వ్యక్తం అయ్యే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలంటే, అత్యుత్తమ ప్రతిభావంతులైన అధ్యాపకుల్ని భర్తీ చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకుల్లో కూడా చాలామంది ప్రతిభావంతులు, అన్ని అర్హతలు కలిగిన వాళ్లు కూడా ఉన్నారు. కానీ వీరి కన్నా ఎన్నో రెట్ల మంది అభ్యర్థులు అధ్యాపక వృత్తిలో కొనసాగటానికి కావాల్సిన అన్ని అర్హతలున్నా కూడా జీవనోపాధి లేకుండా నిరుద్యోగులుగా బయట మిగిలే ఉన్నారు. వారి పరిస్థితిఅగమ్యగోచరంగా మారింది. యూనివర్సిటీ స్థాయి బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలంటే పారదర్శకతతో కూడిన నియామక ప్రక్రియ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకుల సేవలను గౌరవిస్తూనే, నిరుద్యోగ యువతకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలి. ఉదాహరణకు, కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులకు పోటీ పరీక్షల్లో వయోపరిమితి సడలింపుతోపాటు బోధనా అనుభవానికి గాను మార్కులు ఇవ్వడం ద్వారా వారికి అవకాశం కల్పించవచ్చు. ఈ మధ్యే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో నియామకాలపై వైస్ ఛాన్సలర్లతో సమీక్ష నిర్వహించారని, కాంట్రాక్టు ఉద్యోగుల్ని మినహాయించి మొత్తం 1588 పోస్టుల్లో కేవలం 402 సహాయ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే జరిగితే ఏండ్ల తరబడి అధ్యాపక వృత్తిలో కొనసాగాలని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మరోసారి నిరాశే మిగులుతుంది. గతంలో ఆర్థికశాఖ చేత ఆమోదం పొందిన పోస్టులు కాకుండా చాలా మంది అధ్యాపకులు ఇటీవలి కాలంలో పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో మరొక సారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినపుడే బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. యూజీసీ నుండి కూడా రావాల్సిన నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

# శాంతి చర్చలు సఫలమయ్యేనా?

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు మూడు సంవత్సరాలకు పైగా జరుగుతున్న రష్యా, ఉక్రెన్ యుద్ధంలో ఇరుదేశాలు నష్టపోయాయి. కాకపోతే ఉక్రెన్‌కు భారీ నష్టం సంభవించింది. యుద్ధ నిర్వహణలో రెండు దేశాల సైనిక వ్యవస్థ పలు సమస్యలు ఎదుర్కొన్నాయి. యుద్ధవీరుల లక్ష్యం కూడా శాంతిని కోరు కోవడమే. ఈ దిశలో టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ రెండు దేశాలను సమన్వయ పరచి చర్చలు ప్రారంభిస్తారు. ఈ చర్చలకు పుతిన్, జెలెన్ స్కి ఒప్పుకోవడం ముదావహం. ఈ గురువారం నుంచి ఇస్తాం బుల్‌లో చర్చలు మొదలవుతాయి. మేం మానవతా దృక్ప థంతో వ్యవహరిస్తున్నాం. అందుకే ఈస్టర్ డే, విక్టరీ డే సందర్భంగా కాల్పుల విరమణ పాటించి తమ పారదర్శకత నిరూపించుకున్నాం అని పుతిన్ వ్యాఖ్యణించారు. కాని దురదృష్టం ఉక్రెన్ వీటిని పెడ చేవిన పెట్టిందని పుతిన్ వాపోయారు. అయినా సమర్థవంతంగా ఉక్రెన్ దాడులను అడ్డుకున్నామని పుతిన్ చెప్పారు. ఇప్పుడు రష్యా ప్రకటించిన శాంతి చర్చలకు సిద్ధం అని జెలెన్‌స్కి వ్యాఖ్యానించడం అతనికి యుద్ధంపై గల నష్టం తెలిసి వచ్చినట్లుంది. యుద్ధం ద్వారా అశాంతే రగులుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అటు జెలెన్ స్కికి ఇటు పుతిన్‌కు తెలియడం గమనార్హం. ఇరు దేశాలు పట్టు విడుపులకు, మాటల పంతాలకు పోక శాంతిని కాంక్షించాలి. రష్యా, ఉక్రెన్ యుద్ధం ముగింపుకు విశ్వం అంతా ఎదురుచూస్తోంది. దానికిమొదటి అడుగు కాల్పుల విరమణ. రెండు దేశాలు కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలి. అందుకు ఉక్రెన్ అంగీకరించడం, సోమవారం నుంచి మొదలయ్యే ముప్పై రోజుల కాల్పుల విరమణకు రెండు దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఒక వేళ ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఉల్లం ఘిస్తే ఆంక్షలు విధిస్తాం అని బ్రిటన్ వెల్లడి చేయగా, పలు వురు ఐరోపా నాయకులు కూడా కాల్పుల విరమణే శాంతి ని ప్రొది చేస్తుందని వక్కాణించారు. ఇప్పుడు బంతి రెండు దేశాల మధ్య ఉంది. శాంతా, యుద్ధామా అనేది రష్యా, ఉక్రెన్ దేశాలు నిర్ధారించుకోవాలి. అంది వచ్చిన అవకాశాన్ని ఎవరు వదులుకోకూడదు. యుద్ధం ఆగాలని టర్కీ చేస్తున్న రాయబారం ఫలించాలని, ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు ఫలించాలని కోరుకుందాం. ఈ దిశలో రష్యా, ఉక్రెన్ దేశాలు కూడా శాంతికి ప్రాముఖ్యత ఇవ్వడం శుభ పరిణామం. మూడు ఏళ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో ముఖ్యంగా పౌరులు, వారి బంధువులు నష్టపోయారు. రెండు దేశాలలో పసి పిల్లలు, గర్భిణీస్త్రీలు మరణించారు, వారు ఎదుర్కొన్న అవస్థలు వర్ణించలేం. యుద్ధం ఎప్పుడు ఆగునా అని ఎదురు చూస్తున్నారు. రెండు దేశాలకు పర్యాటకులు రాక పోవడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గి పోయింది. యుద్ధ నష్టం పూడ్చుకోవటంతోనే సరిపోయింది. అనేక చారిత్రక కట్టడాలు, సుందర భవనాలు నేల మట్టం కావడం దురదృష్టం. ఈ విపత్కర పరిస్థితులు చూసే టర్కీ ముందుకు వచ్చి రెండు దేశాల అధ్యక్షులతో చర్చించి

# సోషల్ మీడియా వేదికగా అమరావతిపై మరో కుట్ర?

అన్నవరపు బ్రహ్మయ్య

అధికారం కోల్పోయినప్పటికీ వైఎస్ఆర్ నేతలు ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడుతూనే వున్నారు. అయినా ప్రధాన మంత్రి పర్యటన అనంతరం వైఎస్ఆర్ సిపి నాయకుల వ్యాఖ్యలను, మాటలను ప్రజలు అవాకులు చవాకులుగానే భావిస్తున్నారు. మరల ఏదో రకంగా అమరావతిపై, అధికార తెలుగుదేశం పార్టీపై సోషల్ మీడియా వేదికగా కుట్రపన్నుతున్నారు. ఉదాహరణకి విశాఖపట్నంలో ఉర్సా సంస్థకు ఎకరం 50నుంచి కోటి రూపాయల వంతున స్థలం కేటాయిస్తే 99 పైసలకే ఎకరం కేటాయించినట్లు అభూతకల్పనలు ప్రచారం చేశారు. ఒక మతప్రచారకుడు మద్యం మత్తులో రోడ్డు ప్రమాదంలో మరణిస్తే దానిని హత్యగా ప్రచారం చేస్తున్నారు. ముంబాయి నటి కాదంబరి జత్వాని కేసులో అరెస్టు అయినా పోలీసు ఉన్నతాధికారి అడ్డుపెట్టుకొని కులపరమైన విద్వేషాలు ప్రచారం చేసే పనిలో వున్నారు. నటి జత్వానిపై ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం 6.30 గంటలకు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత కేవలం అర గంటకే అంటే 7 గంటలకు పోలీసులు విమానంలో ముంబాయి బయలు దేరి వెళ్లారు. కేసు బుక్ చేసిన అరగంట ముంబాయి వెళ్లడం ఒక వింత అయితే, ఫిబ్రవరి 2వ తేదీన నమోదు చేసిన కేసు నిమిత్తం జనవరినెలలో విమాన టిక్కెట్లు బుక్ చేయడం మరో వింత. ఈఅంశాల గురించి వివరణ ఇవ్వ కుండా పిఎస్ఆర్ ఆంజనేయులు సత్యసంధుడు అంటూ అరెస్టును కులపరమైన విషయంగా ప్రచారం చేయడానికి సిద్ధం అయ్యారు. అమరావతి వరదలకు మునిగిపోయిందని, అమరావతి ప్రాంత భూములు నిర్మాణాలకు పనికి రావంటూ అవాకులు చవాకులు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ నుంచి విడిపోయిన సమయంలో కూడా ఆంధ్ర లో నూతన రాజధాని ప్రాంతం నిర్ణయంకోసం ఏర్పాటు చేసిన కమిషన్ ఎంపిక చేసిన అయిదు ప్రాంతాలలో విజయవాడగుంటూరు ప్రాంతం కూడా వుంది. ప్రధాన మంత్రి మోడీ అమరావతి పనుల పునః ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ నేతల తీరు చూస్తుంటే మూడు రాజధానుల భ్రమనుంచి బయటకు వస్తున్నట్టు కనిపించడం లేదు. నాడు అధికారంలో వుండగా సజ్జల రామకృష్ణారెడ్డి నిర్వహించిన పాత్రను నేడు అంబటి రాంబాబు నిర్వహిస్తున్నారు. అమరావతి అభివృద్ధికి వైఎస్ ఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశంపార్టీ అడ్డుపడింది అంటూ ప్రధాన మంత్రి పర్య టన అనంతరం అంబటి మాట్లాడిన తీరుతో ప్రజలు విస్తు పోతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్న అయిదు సంవత్సరాలు చంద్రబాబు నిర్మించిన సచివాలయ భవనాల నుంచి పరిపాలన సాగించిన బొత్స సత్యనారాయణ, అంబటిరాంబాబు, గుడివాడ గుర్నాథం వంటి మంత్రులు అమరావతిలో భవనాలు ఎక్కడ వున్నాయి. అంతా స్మశానమే అని వ్యాఖ్యానించిన నేతలు, తాము అధికారంలో వుండగా అమరావతి అభివృద్ధికి కృషి చేశామనని చెప్పడం చూస్తుంటే నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్నట్టువుంది. రాష్ట్ర విభజన అనంతరం తొలివిడతలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు



నాయుడు ఆ సమయంలో ఎన్డీఎ కూటమిలో సభ్యునిగా లేకపోయినప్పటికీ దేశప్రధాన మంత్రిని గౌరవించాలనే మర్యాదతో మోడీతో అమరావతి పనులకు శంకుస్థాపన చేయించడమే కాకుండా ఆనాటి సభకు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరును కూడా ఆహ్వానించారు. రెండో విడత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి అమరావతికి ద్రోహం చేస్తూ మూడు రాజధానుల ప్రతిపాదన ముందుకు తెచ్చా రు. అమరావతికి భూములిచ్చిన రైతులుచేసిన తిరుగులేని పోరాటం, న్యాయపరమైన అభ్యంతరాల నేపథ్యంలో జగన్మోహనరెడ్డి అమరావతి అభివృద్ధికి తట్టెడు మట్టికూడా వేయకపోగా ప్రారంభానికి సిద్ధంగావున్న అనేక భవనాలను పాడుపెట్టారు. మూడో విడత తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలతో కూడిన ఎన్డీఎ కూటమి అధికారంలోకి వచ్చింది. కూటమిలో భాగస్వామిగా వున్న బిజెపి కేంద్రంలో అధికారంలో వున్న నేపథ్యంలో అందిస్తున్న సహకారంతో రాజధాని అమరావతి మరల ఊపిరిపోసుకోవడం ప్రారంభమైంది. మే 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రూ.64,721 కోట్ల రూపాయల అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమ రావతికి అవుటర్ రింగ్ రోడ్, మెట్రో రైల్వే, అమరావతితో జాతీయ రోడ్డుల అనుసంధానం, అమరావతి నూతన రైల్వే లైను ఏర్పాటు వంటి అనేక అభివృద్ధిపనులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అమరావతి అభివృద్ధికి ఇంత పెద్దమొత్తం నిధులను సమీకరించడంలో సహకరించిన ప్రధాన మంత్రి మోడీ చేత పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయించడాన్ని కూడా రాజకీయం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నిజానికి రాజధాని అమరావతి (విజయవాడ, గుం టూరు)పై కుట్ర ఈనాటిది కాదని చెప్పవచ్చు. 1953లో మద్రాసు రాష్ట్రం నుంచి వేరుపడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయంలో కూడా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ప్రకటన వెలువడిన తర్వాత సాంకేతిక అంశాలను నిర్ణయించడానికిభారత ప్రభుత్వం నాడు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వున్న కె.ఎన్. వాంఛను నియమించింది. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలిగా రాజధానిగా విజయవాడనే నిర్ణయించారు. కాని, రాజధాని విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఒక సామాజిక వర్గం ప్రాబల్యం పెరిగి వారు ఆర్థికంగా స్థిరపడతారనే కారణంతో పాటు కమ్యూనిస్టులు బలపడతారనే ప్రచారంకూడా చేశారు. రాయలసీమకు చెందిన ఆనాటి నాయకులుకర్నూలులో రాజధాని ఏర్పాటు చేయాలని పట్టు పట్టారు. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముందుగా నిర్ణయించినట్టుగా విజయవాడ కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయడంలో వివిధ రాజకీయకారణాలతో పాటు సామాజికవర్గాల రాజకీయపోరు కూడా వుందనినాడు పలుపత్రికల్లో వార్తాకథనాలువచ్చాయి. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతి ఎంపికకు అసెంబ్లీ సాక్షిగా మద్దతు పలికారు. రాజధాని పరిధిలోని ఉండవల్లిలో ఇల్లు నిర్మించు కున్నానంటూ ఎన్నికల వేళ జగన్మోహనరెడ్డి మోసపూరిత మాటలను నమ్మిప్రజలు అధికారం కట్టపెట్టారు. ఏరుదాటేవ రకు ఓడమల్లన్న ఏరుదాటిన తర్వాత బోడిమల్లన్న అన్న రీతిలో జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని ఒక రియల్ ఎస్టేట్‌అని లేనిపోని సాకులు చెబుతూ మూడురాజధానులు అంటూ మాటమార్చారు. అమరావతి కోసం ఉద్యమం నిర్వహించిన రైతులు, ప్రధానంగా మహిళలను అధికార బలంతో అణచివేయాలని చూశారు. చివరకు రాజధాని కోసం భూములు ఇచ్చిన ఎస్సిల రైతులపై ఎస్ఎసి, ఎసిటి అట్రా సిటీకి పెట్టారు. చూసిన నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో సాధారణ, తటస్థ ప్రజలు ఆపార్టీ నేతల చేష్టలు, మాటలకు, భీతిచెందారు. ఆ కారణంగా చంద్రబాబు ఏమిస్తారు, ఏమిచేస్తారు అని కాకుండా రాజ ధాని నిలిస్తే

# ప్రజావాక్కు



## డ్రాగన్ విషపు చూపు

**కేవలం** ఇరవై అయిదు నిముషాలలో ఆపరేషన్ సింధూర్ తొమ్మిది ఉగ్రవాదుల ప్రదేశాలలో కాల్పులు జరిపి వంద మందిని చంపామని భారత్ ప్రకటించింది. చాలా సంతోషం. ఇంకా వందలకొద్ది మిగిలే ఉన్నారని అంటున్నారు. పాకిస్తాన్ తాను తలచుకుంటే ప్రపంచాన్నే నాశనం చేయగలమని అంటున్నది. మన ప్రధాని మోడిని ఒదలిబెట్టబోమని అని ఏవేవో కారు కూతలు కూస్తున్నది. వీటిని తేలిగ్గా తీసిపారవేయక నిత్యం అప్రమత్తతను కలిగివుండాలి. దొంగదెబ్బలు తీయడంలో ఘటికురాలీ ఉగ్రదేశం. ఎన్నో అనుభవాలను చవి చూసింది మన దేశం. అలాగే డేంజరస్ డ్రాగన్ విషపు చూపుల పట్ల కూడా అహర్నిశలుజాగ్రత్తలు పాటించాలి. మన పూర్వ ప్రధాని ఇందిరా గాంధి ఈ రెండు సరిహద్దు దేశాల కదలికల్ని ఎప్పటికప్పుడు ఓ కంటితో గమనిస్తూండాలనే వారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఐక్యత ముఖ్యం

**తాము** మాత్రమే దేశ సమస్యలను పరిష్కరించగల సమర్థులమని మరొకరికి అది చేతకాదని గొప్పలు చెప్పుకోవటం పార్టీలను, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం రాజకీయాలు మాట్లాడటం తప్పు. దేనికైనా సమయం, సందర్భం ఉంటుంది. దేశంపై ఉగ్రదాడి జరిగినప్పుడు పార్టీ నాయకులు సంయమనం పాటించాలి. అన్ని పార్టీల వారు ఉగ్రవాద సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయాలి.

-మిథునం, హైదరాబాద్

## పథకాలతో ప్రయోజనాలు

**ఇటీవల** తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమి లేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరుల పనికి హక్కును కల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరోకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్దమొత్తంలో అందిస్తూ మహిళలలో నాయ కత్వ బాధ్యతను సమిష్టి తనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## కులగణన

**తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే కోరుతూవస్తున్నాయి. ఎంత మంది కోరినా కేంద్రంలో పనిచేస్తున్నదిబిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. కులగణన చేపట్టే ప్రయత్నాలు చేయలేదు. తమకసలు కులగణన చేపట్టే ఉద్దేశ్యమే లేనట్టు వ్యవహరించింది. అలాంటిది హఠాత్తుగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలనే నిర్ణయం ఎందుకు తీసుకుంది. పహల్గాం దాడి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికా? లేక బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికా? లేక మరైదానా కారణం ఉందా? అనే అనుమానాలు చాలా మందికి కలుగుతున్నాయి. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకుని ఉంటే ఎవరికి ఎలాంటి అనుమానాలు వచ్చేవి కావు.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రజలు అన్ని గమనిస్తున్నారు

**తెలంగాణలో** కె.సి.ఆర్, ఆంధ్రలో జగన్ పదవుల్లో ఉన్నంత కాలం ఇష్టానుసారంగా ప్రవర్తించారు. ప్రజలను నానా కష్టాలు పెట్టారు. అందుకే ప్రజలు వారిని చాపలా చుట్టి మూలన పడేశారు. మోడీని హెచ్చరించి వదిలేశారు. అధికారం శాశ్వతమనుకుంటు అహంకారం ప్రదర్శిస్తే వారికి పట్టిన గతే ప్రస్తుత పాలకులకీ పడుతుంది.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## సీనియర్లకు ఎక్కువ వేతనాలుండాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో విద్యా శాఖకు సంబంధించి మే జూన్ నెలల్లో స్కూల్స్ ప్రారంభమయ్యే నాటికి టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడానికి, ట్రాన్స్ఫర్లు చెయ్యడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈ నేపథ్యంలో ఎవరు ప్రాతినిధ్యం వారు చేస్తూ ఉన్నారు. ప్రమోషన్లు ఇప్పుడు ప్రాతిపదిక సీనియారిటీ అవ్వాలి కానీ గత కొన్ని దశాబ్దాలుగా అలా జరగడం లేదు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కుంటివారు గుడ్డివారు మొదలగు అంగవైకల్యం ఉన్నవారు, మనోవైకల్యం ఉన్నవారు, ఆటగాళ్లు పాటగాళ్లు అనేక రకాల చట్టాలను లోని లోపాలను అడ్డుగా పెట్టుకుని ప్రమోషన్లు పొందుతూ ఉన్నారు. తత్ఫలితంగా పాఠశాల పర్యవేక్షణ సమంగా జరగడం లేదు. ప్రమోషన్లు ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వాళ్ళకి పోస్టింగ్ ఇవ్వరాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

13-5Pg5exJ.qxd:13-5Pg5exJ.qxd 1/1/02 6:01 AM Page 1



# మా దాడులు ఉగ్రవాదం పైనే..

## పాక్ ఆర్మీ వైఖరివల్లే ఉద్రిక్తతలు ఉధృతం

## దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం: ఎయిర్ మార్షల్ ఎకె భార్తి




**న్యూఢిల్లీ, మే 12:** పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేశామని, కానీ పాకిస్థాన్ మిలిటరీ ఆ ఉగ్రవాదులకు సపోర్టు ఇచ్చిందని, దీంతో ఉద్రిక్తతలు ఉధృతమైనట్లు ఎయిర్ మార్షల్ ఏకే భార్తి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీ ఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యవహరించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్‌లో జరిగిన నష్టాలకు ఆ దేశ ఆర్మీదే బాధ్యత అని ఆయన అన్నారు. తాము కేవలం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాత్రమే పోరాడినట్లు చెప్పారు. భారతీయ వైమానిక రక్షణ వ్యవస్థ పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అద్భుతంగా పనిచేసినట్లు భార్తి తెలిపారు. గత దశాబ్ధ కాలంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్ల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ బలంగా తయారైందన్నారు. భారీ సంఖ్యలో డ్రోన్లు, ఏరియల్ వెహికిల్స్‌తో పాకిస్థాన్ దాడి చేసిందని, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన యూఏఎస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ సిబ్బంది తిప్పికొట్టినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఇండియా టార్గెట్ చేసిన కేంద్రాల ఫోటోలను ఎయిర్ మార్షల్ ఏకే భార్తి ప్రదర్శించారు. మన మిలిటరీ బేస్‌లు, మన వ్యవస్థలన్నీ పూర్తిగా ఆపరేషన్‌లో ఉన్నాయని, భవిష్యత్తులో ఎటువంటి మిషన్ అయినా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని భార్తి తెలిపారు. మీడియా సమావేశంలో చైనాకు చెందిన పీఎల్15 ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్ శకలాలను చూపించారు. ఇండియాపై అటాక్ చేసిన సమయంలో పాకిస్థాన్ ఆ మిస్సైల్‌ను వాడినట్లు తెలుస్తోంది. టర్కీకి చెందిన వైఐహెచ్, సోన్‌గార్ డ్రోన్ల శకలాలను కూడా ఇండియా ప్రదర్శించింది.

**ఆపరేషన్ సింధూర్ సూపర్ సక్సెస్**

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని రక్షణ శాఖ అధికారుల వెల్లడించారు. ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణులను సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఎయిర్ మార్షల్ ఏకే భార్తి వెల్లడించారు. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని తెలిపారు. గగనతల రక్షణ వ్యవస్థలో స్వదేశీ తయారీ ఆకాశ్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. చైనా తయారీ పిఎల్15 వంటి క్షిపణులను పాకిస్తాన్ ప్రయోగిస్తే వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. పౌర నివాసాలకు దూరంగానే దాడులు చేశామని, భారత్ దాడులపై పాకిస్థాన్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

**ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుంది: లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్:** గత కొన్నేళ్లుగా ఉగ్రవాద కార్యకలాపాల తీరు మారినట్లు DGMO లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకుంటున్నారని చెప్పారు. భారత్ ఎయిర్‌ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను లక్ష్యంగా చేసుకోవడం చాలా కష్టమని అన్నారు. గ్రిడ్ సిస్టమ్‌లో అన్ని లేయర్లు దాటగలిగినా ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుందని వెల్లడించారు. పాకిస్థాన్ జరిపిన గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు తెలిపారు.

**19 రోజుల తర్వాత ప్రశాంతం**

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని నియంత్రణరేఖ వెంబడి ప్రశాంత వాతావరణం నెలకొంది. గతరాత్రి ఇక్కడ ఎలాంటి కాల్పుల మోత మోగలేదని, షెల్లింగ్ జరగలేదని భారత సైన్యం వెల్లడించింది. పహల్గాం దాడి తర్వాత నుంచి ఎల్‌ఓసి వద్ద అలజడి నెలకొనగా 19 రోజుల తర్వాత నిన్న రాత్రి ప్రశాంతంగా గడిచిందని తెలిపింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని గంటలకే పాక్ దాన్ని ఉల్లంఘించి కాల్పులకు పాల్పడింది. దీనిపై భారత్ తీవ్రఆగ్రహం వ్యక్తంచేయడంతో దాయాది దేశం వెనక్కి తగ్గింది. దీంతో జమ్మూకశ్మీర్‌లో నిన్న రాత్రి ఎలాంటి కాల్పులు జరగలేదని భారత సైన్యం వెల్లడించింది. ఘర్షణలు తీవ్రస్థాయికి చేరడంతో భద్రతా దళాలు సరిహద్దు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయించారు. దీంతో గత కొద్ది రోజులుగా వారు సురక్షిత ప్రాంతాల్లోనే తలదాచుకుంటున్నారు. అయితే ఇప్పుడే స్వస్థలాలకు వెళ్లవద్దని సరిహద్దు గ్రామప్రజలను జమ్మూకశ్మీర్ యంత్రాంగం హెచ్చరించింది. పేలని షెల్స్ ఇంకా ఉంటాయని, వాటిని గుర్తించాల్సి ఉందని పేర్కొంది. ఇక, పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న ఇతర రాష్ట్రాల్లోను నిన్న రాత్రి పరిస్థితులు సాధారణస్థితికి వచ్చాయి. డ్రోన్లు, కాల్పులు, బాంబుదాడులు జరగలేదు. అయినప్పటికీ భద్రతా బలగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో ఉన్నాయి.



## పాక్ మిరేజ్‌ను కూల్చివేసిన భారత్

**న్యూఢిల్లీ, మే 12:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను భారత ఆర్మీ తాజాగా విడుదల చేసింది. పాకిస్థాన్‌కు చెందిన మిరాజ్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఈ వీడియో ద్వారా భారత్ స్పష్టం చేసింది. 'గగనతలంలో శత్రువును ధ్వంసం చెయ్' అన్న క్యాప్షన్‌తో వీడియోను పంచుకుంది. ఈ వీడియోలో పాక్ మిరాజ్ శిథిలాలను కూడా చూపింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీ ఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## భారత్ దాడులకు బంకర్‌లో దాక్కున్న పాక్ ఆర్మీచీఫ్



**ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టినట్లుగా భారత ఆర్మీ విడుదలచేసిన విడియోలను బట్టి అర్థం అవుతోంది. భారత్ చేసిన దాడులకు సంబంధించిన చిత్రాలను, విడియోలను భారత్ డిజిఎంఒ విడుదలచేసారు. విడియోల్లో పాకిస్థాన్‌కు భారీ నష్టం జరిగినట్లు కనిపించింది. ఇదిలా ఉండగా భారత్ జరిపిన దాడుల్లో నూర్ ఖాన్ వైమానికస్థావరం తీవ్రంగా నష్టపోయి నట్లు చైనా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఆ సమయంలో పాకిస్థాన్ ఆర్మీ ఆసిమ్ మునీర్ బంకర్‌లో దాక్కునట్లు తెలుస్తోంది. శనివారం తెల్లవారు ఝామున భారత క్షిపణులు నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై విరుచుకుపడి ఊహించనిరీతిలో దెబ్బ తీసాయి. దీనితో ఆసిమ్‌మునీర్ బెంబేలెత్తి పోయాడు వెంటనే రావల్పిండిలోని జనరల్ హెడ్‌క్వార్టర్స్‌లోని స్ట్రాంగ్ బంకర్‌లోకి తీసుకెళ్లిపోయినట్లు సమాచారం. నూర్‌ఖాన్ అత్యంత సున్నితమైన సైనిక ప్రాంతం. ఇక్కడ చాలా ప్రధానమైన స్క్వాడ్రాన్‌లు ఉంటాయి. సైనిక సరకు రవాణా సదుపాయాలు ఉంటాయి. సీ-130 ట్రాన్స్‌పోర్టర్‌ల వంటి కీలకమైన ఆస్తులను కలిగి ఉంటుంది. అంతేకాకుండా సాబ్-2000 సైనిక ఉపకరణాల రవాణా విమానాలు కూడా నిలిపి ఉంచుతారు. ఇక గాల్లోనే విమానాలకు ఇంధనాన్ని నింపే ఐఎల్-78 వంటి రీఫ్యూయలర్ విమానాలతోపాటు వివిఐపిలకు సంబంధించిన చిన్న విమానాలకు ఇదే కీలక స్థావరం. అలాగే భవిష్యత్ వైమానిక దళ నాయకులకు శిక్షణాస్థలం కూడా ఇక్కడే ఉంది. ఈ ప్రాంతం పాకిస్థాన్ వ్యూహాత్మకప్రణాళికలకు కీలకమైన ప్రాంతం. ఇక్కడినుంచే అణ్వాయుధ సామగ్రిని పర్యవేక్షిస్తుందిభద్రపరుస్తుంది. ప్రస్తుతం పాక్‌లో 170 లేదా అంతకంటే ఎక్కువ వార్‌హెడ్‌లు ఉన్నట్లు అంచనా. ఈ వార్‌హెడ్‌లు పాక్ వ్యాప్తంగా వివిధప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం. కేవలం 3 గంటల్లోనే నూర్‌ఖాన్, రఫీఖీ, మరిద్, సుక్కూర్, సియాల్‌కోట్, పస్రూర్, చునియన్, సర్గోధ, స్కారు, భోలారి జాకోబాద్‌ల తోసహా 11స్థావరాలపై భారత్ దాడిచేసినట్లు మే 11న జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో డిజిఎంఒ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్‌ఘాయ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.

## ఉగ్రవాదిని మౌలానాగా చూపించే యత్నం

### అడ్డంగా బుక్ అయిన పాక్

**న్యూఢిల్లీ, మే 12:** సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషించే క్రమంలో పాకిస్థాన్ తప్పుల మీద తప్పులు చేస్తోంది. తాజాగా ఆ దేశం మరో తప్పు చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. అగ్రరాజ్యం అమెరికా ప్రకటించిన ఉగ్రవాది హాఫీజ్ అబ్దుర్ రవుఫ్‌ను మోలానాగా చిత్రీకరించే ప్రయత్నాన్ని పాక్ చేసింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవా దులకు పాకిస్థాన్‌లో ఇటీవల అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుర్ రవుఫ్ మోలానాగా వ్యవహరించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అంతేకాదు ఈ ఆపరేషన్‌లో మరణించిన ఉగ్రవాదుల శవ పేటికలకు పాకిస్థాన్ జాతీయ జెండాలను చుట్టారు. అదే సమయంలో హాఫీజ్ రవుఫ్ పక్కనే ఆర్మీ అధికారులు సైతం ఉన్నారు. అయితే మీడియా ముందుకు వచ్చే సమయంలో హాఫీజ్ టోపి ధరించాడు. ఆర్మీ అధికారులు సూచన మేరకే అతడు టోపీ ధరించాడనే చర్చ అయితే జరుగుతోంది. హాపీజ్ రవుఫ్ చిత్రాలు బహిర్గతం కావడంతో భారత్ అధికారులు న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పందించారు. ఈ ఫోటోను వివరిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తుందనడానికి ఇది తిరుగులేని రుజువు అని వారు కుండబద్దలు కొట్టారు. మరోవైపు హాఫీజ్ రవుఫ్ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఉగ్ర వాద సంస్థలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అంతేకాదు జైషే మహమ్మద్ మసూద్ అజార్ సోదరుడే ఈ హాఫీజ్ రవుఫ్.

## మూడు రోజులు అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు

**న్యూఢిల్లీ, మే 12:** భారత వాతావరణ శాఖ ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరుగా వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న మూడు రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిస్తే, మరోవైపు వేడి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఐఎండీ అంచనా ప్రకారం మే 12 నుంచి 15 వరకు ఉరుములు మెరుపులతో పాటు బలమైన గాలులు వీస్తాయి. ఇవి కొన్ని ప్రాంతాల్లో ఉపశమనం కలిగించేలా ఉంటే, మరికొన్ని చోట్ల ఆందోళనకరంగా ఉంటాయని ఐఎండీ పేర్కొంది. దేశరాజధాని ఢిల్లీలో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉంటుందని సూచించింది. తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. విభిన్న వాతావరణ మార్పులు కారణంగా మే 11,12 తేదీల్లో జమ్మూకశ్మీర్, లద్ధాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో 40-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అంచనా వేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలున్నాయని, ఈ రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ముఖ్యంగా అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది. బెంగాల్, బిహార్, ఝార్ఖండ్ తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడి గాలులు వీస్తాయని పేర్కొంది. ఇక ఉత్తరప్రదేశ్‌లోని 20 జిల్లాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ. ఆదివారం ఆగ్రాలో గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. దీంతో హోర్డింగ్స్, చెట్లు కూలిపోవడం వంటివి జరిగాయి.

## టిబెట్, పాక్‌లో భూకంపం: తీవ్రత 5.7గా నమోదు



**టిబెట్, మే 12:** టిబెట్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. పాక్‌ను వణికించిన భూకంపం భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో అల్లాడిపోయిన పొరుగు దేశం పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. శనివారం ఉదయం పాక్‌లో భూ ప్రకంపనలు నమోదైన విషయం తెలిసిందే. మూడు రోజుల వ్యవధిలోనే తాజాగా మరోసారి అక్కడ భూమి కంపించింది. సోమవారం మధ్యాహ్నం 1:26 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. అంతకుముందు శనివారం తెల్లవారుజామున 01.44 గంటలకు పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 4.0గా నమోదైంది. ఇటీవల పాక్‌లో వరుస భూకంపాలు సంభవిస్తున్నాయి. పాక్ యురేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ప్రదేశంలో ఉంది. దాంతో తరచుగా అక్కడ భూకంపాలు వస్తుంటాయి. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తున్ఖ్వా, గిల్గిట్‌బాల్టిస్థాన్ తదితర ప్రాంతాలు యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున ఉండడం వల్ల భూకంపాల బారినపడుతున్నాయి.

## రహస్యాలకు యత్నిస్తున్న పాక్ గూఢచారులు

### వెల్లడించిన భారత నిఘా వర్గాలు



**న్యూఢిల్లీ, మే 12:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇరుదేశాలు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో పాక్ గూఢచారులు మాత్రం భారత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు తాము భారత్ రక్షణ శాఖ అధికారులుగా పేర్కొంటూ జర్నలిస్ట్‌లకు ఫోన్‌చేసి 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి సైనిక అధికారులు చేసే బ్రీఫింగ్, పాక్ విషయంలో చేసే ప్రణాళికలు మొదలైన సమాచారాన్ని సేకరిస్తున్నారని భారత నిఘా వర్గాలు పేర్కొన్నారు. పాక్ దాడిలో భారత్‌లోని ఏయే ప్రాంతాల్లో ఎంత నష్టం జరిగిందనే విషయాలపై కూడా వారు ఆరా తీస్తున్నట్లు వెల్లడించాయి. ఇతర జర్నలిస్టులు, పలువురు పౌరులకు కూడా గూఢచారుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు సమాచారం. ఈ కాల్స్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నుంచి వస్తున్నట్లు చూపిస్తున్నా యని, కానీ భరాత అధకారులెవరూ అటువంటి కాల్స్ చేయరని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అటువంటి కాల్స్ వస్తే ఆన్సర్ చేయవద్దని తమకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

ఇందులో భాగంగా నేడు ఇరుదేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్‌ల మధ్య హాట్‌లైన్‌లో చర్చలు జరగనున్నాయి. భారత్, పాక్ చర్చల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్, త్రివిధ దళాధిపతులు, పలువురు ఉన్నతస్థాయి సైనికాధికారులతో సమావేశమయ్యారు.

## మా యుద్ధవిమానం ధ్వంసమైంది

### దాయాది దేశం అంగీకారం

**ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్‌చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ 'భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది' అని వెల్లడించారు.

### భారత్-పాక్ ప్రత్యక్ష చర్చలకు

## మా మద్దతు : యుఎస్

**వాషింగ్టన్, మే 12:** భారత్, పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమని ప్రకటించిన అమెరికా తాజాగా ఇరుదేశాల మధ్య ప్రత్యక్ష చర్చలకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్-పాక్ అంశంపై యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగించడం, రెండు దేశాల మధ్య కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచడం ఎంతో ముఖ్యమని ఈ భేటీలో ఇరువురు నేతలు అభిప్రాయపడినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరపడానికి అమెరికా సాయం చేస్తుందని మార్కో రూబియో ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా విదేశాంగ శాఖ స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోడీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతిమార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కోరుకుంటున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. అవసరమైతే భారత్, పాకిస్థాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తానని ఆయన ప్రతిపాదించారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని మార్కో రూబియో స్పష్టం చేశారు.

## 17మంది నవజాత శిశువులకు సిందూర్ పేరు




**లక్నో, మే 12:** దేశవ్యాప్తంగా ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ పేరు మారుమోగుతోంది. పహల్గాం ఉగ్రదాడితో రగిలిపోతున్న భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్ర శిబిరాలపై దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. పాక్ వెన్నులో వణుకుపుట్టిస్తూ ఇండియన్ ఆర్మీ చేపట్టిన ప్రతీకార చర్యపై దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. కొందరైతే తమ నవజాత శిశువులకు సింధూర్ అనే పేర్లు పెడుతూ సైనిక జవాన్ల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కుషీనగర్ జిల్లాలో అసాధారణ రీతిలో ఈ సెంటిమెంట్ కనిపిస్తోంది. కేవలం రెండు రోజుల్లో 17 మంది ఆడ శిశువులకు వారి కుటుంబ సభ్యులు సిందూర్ అంటూ నామకరణం చేశారు. ఆపరేషన్ సిందూర్ తమ జీవితాల్లో ఎంతటి ప్రాముఖ్యత సంతరించుకుందో చాటుకున్నారు. సిందూర్ అనేది ఇప్పుడు కేవలం ఒక పేరు కాదని, ఒక భావోద్వేగానికి, దేశం పట్ల గౌరవానికి ప్రతీక అని కుషీనగర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌కే షాహి తెలిపారు. బెడిహరి గ్రామానికి చెందిన అర్చనా షాహి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఆడశిశువుకు ఆమె జన్మనిచ్చారు. పాపకు సిందూర్ పేరు పెట్టాలని ముందే నిర్ణయించుకున్నట్టు చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిలో పలువురు మహిళలు తమ భర్తలను పోగొట్టుకుని పసుపుకుంకుమలను కోల్పోయారని, ఆపరేషన్ సిందూర్ అందర్నీ గర్వంగా తలెత్తుకునేలా చేసిందని చెప్పారు. ఆ కారణంగానే తమ ఆడబిడ్డకు సిందూర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. కాగా, సిందూర్ పేరు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె భర్త అజిత్ షాహి తెలిపారు. పద్రౌనా ఏరియాలోని మదన్ గుప్తా కుటుంబ సభ్యులు కూడా ఇదే సెంటిమెంట్ వ్యక్తం చేశారు. గుప్తా కోడలు కాజల్ గుప్తా కొత్తగా పుట్టిన తన ఆడశిశువుకు సిందూర్ పేరు పెట్టారు. ఈ పేరుతో ఆపరేషన్ సిందూర్ ఎప్పటికి తమకు గుర్తుండిపోతుందని, అందరూ గర్వించే క్షణాలుగా తాము ఆ సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకుంటామని చెప్పారు. తనకు పుట్టిన ఆడశిశువుకు సిందూర్ పేరు పెట్టుకోవడం గర్వకారణంగా భావిస్తున్నట్టు భతాహి బాబు గ్రామానికి చెందిన మరో మహిళ తెలిపింది. సిందూర పెరిగి పెద్దయిన తర్వాత తన పేరుకు అర్థం తెలుసుకుని భరతమాతకు పేరు తెస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పింది. ఆపరేషన్ సిందూర్‌కు గౌరవ సూచకంగా తన శిశువుకు సిందూర్ పేరు పెట్టుకున్నట్టు పద్రౌన ప్రాంతానికి చెందిన ప్రియాంక దేవి తెలిపారు.

## పాక్ ఊసరవెల్లి, ఆ మాటలు నమ్మొద్దు

### బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ భారత్‌కు హెచ్చరిక



**క్వెట్టా, మే 12:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ సైన్యం నియంత్రణ రేఖ వెంట కవ్వింపులకు పాల్పడటంతో భారత్ తిప్పికొట్టింది. ఈ క్రమంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ చేసిన ప్రతిపాదనకు భారత్ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాకిస్థాన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పరోక్షంగా హెచ్చరించింది. పాకిస్థాన్ ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందని వ్యాఖ్యానించింది. పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసమని పేర్కొంది. ఆ దేశంతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీకి విదేశీ మద్దతు ఉందంటూ వస్తున్న విమర్శలను బలూచిస్థాన్ తోసిపుచ్చింది. తాము కీలు బొమ్మలం కాదని, పాకిస్థాన్ ఏం చేసినా చూస్తూ మౌనంగా ఉండబోమని పేర్కొంది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రస్తుత, భవిష్యత్తు సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో తమకు సరైన స్థానం ఉందని చెప్పింది. తనను తాను డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా అభివర్ణించుకుంది. పాకిస్థాన్లోని బలూచ్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. అయితే దేశ వ్యవసాయ యోగ్య భూమిలో బలూచ్ వాటా కేవలం 5 శాతం మాత్రమేనని వెల్లడించింది. బలూచ్‌లో కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుందని, అందుకే పేదరికం ఎక్కువని బీఎల్ఏ తెలిపింది. ఎడారి ప్రాంతం కావడంతో జనాభా తక్కువగా ఉంటుందని, అందుకే అభివృద్ధికి దూరంగా ఉందని పేర్కొంది. అందుకే బలూచ్‌లో అనిశ్చితి నెలకొని వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారని చెప్పింది. ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలని బలూచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారని తెలిపింది.

### చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

## 13 మంది మృతి, మరో 30 మందికి గాయాలు



**నయారాయ్‌పూర్, మే 12:** పెళ్లి వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ శాతం మహిళలే ఉన్నారు. వారితో పాటు నలుగురు చిన్నారులు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటన చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్ బలోదబజార్ రోడ్డులోని సారగావ్ సమీపంలో జరిగింది. ఈ ప్రమాదం సోమవారం తెల్లవారు జామున జరిగినట్టు తెలుస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం చటౌద్ గ్రామానికి చెందిన కొందరు తమ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలో పాల్గొనడానికి చౌతియా ఛత్తీ గ్రామానికి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే వివాహం పూర్తయ్యాక ఓ వాహనంలో రాయ్‌పూర్‌కు బయల్దేరారు. వారు ప్రయాణిస్తున్న వాహనం బలోదబజార్ రోడ్డులోని సారగావ్ సమీపంలోకి రాగానే వేగంగా వచ్చిన ఓ ట్రక్కు ఆ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందగా 30 మందికిపైగా గాయపడ్డారు. అందుకున్న సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలతో పాటు గాయపడిన వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. అయితే గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇక మృతుల్లో తొమ్మిది మంది మహిళలతో పాటు నలుగు చిన్నారులు ఉన్నట్టు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు.

# విశాఖలో డ్రగ్స్ కలకలం

## గాజువాకలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి - ఆటోనగర్ కు చెందిన ఇద్దరు అరెస్ట్
## 2.4 గ్రాముల "ఎండిఎంఏ" స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా దందాకు అడ్డుకట్ట పడడం లేదు. యువతను టార్గెట్‌గా చేసుకుని కొందరు వ్యక్తులు ఈ మత్తు దందాలు సాగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. అందుకు వారు కొత్త కొత్త మార్గాలు ఎంచుకుంటున్నారు. తాజాగా విశాఖ నగరంలోని గాజువాకలో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.. గాజువాక కేంద్రంగా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి ఆ ప్రాంతంలో



నిఘాపెట్టారు.. ఈ మేరకు డ్రగ్స్ రవాణా చేస్తున్న ఆటోనగర్ కి చెందిన చింతల పూడి సత్య కుమార్, కొండపల్లి తరుణ్ కుమార్ లను అదుపులోకి తీసుకున్నారు.. వారి వద్ద నుండి 2.4 గ్రాముల "ఎండిఎంఏ" ను స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం వారిని గాజువాక పోలీసులకు అప్పగించారు..బెంగళూరు నుండి ఎండిఎంఏ ను విశాఖకు రవాణా చేస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపారు... ఈ మేరకు నిందితులను గాజువాక పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు..

## వైభవంగా రెండో విడత చందన సమర్పణ



సింహాచలం ప్రభాత వార్త మే 12

..సింహాద్రి అప్పన్న సన్నిధిలో వైభవంగా రెండో విడత చంద్ర సమర్పణ ఎంతో వైభవంగా జరిగింది. స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి విశేష పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ స్వామి వారిని గోవిందరాజు స్వామి అలంకరణలో ఉభయ దేవేరులతో అభిషేకాలు వేద పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అందంగా అలంకరించి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతర%శీ% స్థానాచార్యులు, దివ్య ప్రబంధ అధ్యాపకులు , దివ్య ప్రబంధాన్ని మధురగానం చేశారు .ఈ సందర్భంగా ఆలయాన్ని రకరకాల పుష్ప జాతులతో అందంగా అలంకరించారు. శ్రీ స్వామిని చూసిన భక్తులు పులకించి పోయారు.

## సంప్రదాయేతర ఇందనంతో విద్యుత్తు వాహన అనుసంధానం
## గీతం వర్సిటీ ఎఫ్‌డిపిలో నిపుణులు



విశాఖపట్నం, మే 12, ప్రభాత వార్త :

సంప్రదాయేతర ఇంధన వనరుల్కెన సౌర, పవన విద్యుత్తును కృత్రిమ మేధ సహకారంతో విద్యుత్తు వాహనాలకు అనుసంధానం చేయడంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ దవలప్‌మెంట్ కార్యక్రమం (ఎఫ్‌డిపి) సోమవారం నిర్వహించారు. ఐఐటి జోధ్‌పూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిశాంత్‌కుమార్, ఐఐటి భువనేశ్వర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.కె.స్వామినాయుడు, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మిస్సోరీ కాన్సాస్ పరిశోధకుడు డాక్టర్ జి.ప్రీతం, రాధానుటెక్నాలజీస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎల్.ఎన్.శాస్త్రి రిసోర్స్ పర్సన్‌లుగా హాజరై అధ్యాపకులకు దిశానిర్ధేశం చేశారు. సంప్రదాయేతర విధానాలలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు శక్తిని కృత్రిమ మేధ సహాయంతో స్మార్ట గ్రిడ్‌లకు కలుపుతూ తద్వారా అవసరమైన విధంగా విద్యుత్తు వాహనాలను ఏవిధంగా రీచార్జి చేయవచ్చో వారు వివరించారు. సౌరశక్తితో నడిచే విద్యుత్తు వాహనాలు, స్మార్ట్ ఛార్జింగ్, బ్యాటరీల సామర్థ్యంతో పాటు భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్తు వాహనాల సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేశారు. ఈ రంగంలో పరిశోధనలకు గల అవకాశాలను అధ్యాపకులు అధ్యయనం చేయాలని నిపుణులు సూచనలు చేశారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అధ్యాపకులు ఈ ఎఫ్‌డిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి కన్వీనర్‌లుగా డాక్టర్ యు.సల్మా, డాక్టర్ ఐ.ఇ.ఎస్.నాయుడు, డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు వ్యవహరించారు.

## పబ్లిక్ స్థలంలో నిర్మాణ పనులను ఆపాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ

గాజువాక,మే 12,ప్రభాతవార్త:



ప్రైవేట్ లే ఔట్ లో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనులను నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు జివిఎంసి అధికారులకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. జివిఎంసి గాజువాక జోన్-6 పరిధి దేశపాత్రుని పాలెం సుబ్రహ్మణ్య నగర్ ఫేజ్-1లో ప్రజాప్రయోజనార్థం పాఠశాల కోసం స్థలాన్ని కేటాయించారు. అయితే లేఅవుట్ యాజమాని ఆ స్థలాన్ని ఇతరులకు అమ్మకం చేయడంతో కొనుగోలు దారులు నిర్మాణాలు చేపట్టారు. ఎల్పి నెంబర్ 25/84తో లేఅవుట్ వుడా ఆమోదం పొంది ప్లాట్లును విక్రయించారు. అయితే ఆ లేఅవుట్లో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలంలో చేపట్టిన నిర్మాణాలను ఆపాలని కోరుతూ 2022లో జివిఎంసి అధికారులకు ప్లాటు ఓనర్స్ తరుపున కొల్లి రమాదేవి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పై జివిఎంసి అధికారులు స్పందించక పోవడంతో రాష్ట్ర హైకోర్టును రిట్పటీషన్ నెం. 153/2022తో ఆశ్రయించారు. రాష్ట్ర హైకోర్టు స్పీకింగ్ అర్డర్ జారీ చేస్తూ జివిఎంసి కమిషనర్ న్ను నిర్ధారించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై అప్పటి జివిఎంసి కమిషనర్ స్కూల్ జోన్లో నిర్మాణాలు చేపడుతున్నట్లు నిర్ధారిస్తూ తక్షణమే పనులు నిలిపివేయాలని ఆదేశం చ డంతో పాటు స్కూల్ జోన్లో నిర్మాణాలు తొలగించినట్టు ఆదేశాలు ఇచ్చినట్టు రాష్ట్ర హైకోర్టుకు ఆర్సెనెంబర్ 009764/2019/222/22 36 02.06.20235 ఉత్తర్వులిచ్చారు. జివిఎంసి కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను నిలిపివేయాలంటూ నిర్మాణదారులు రాష్ట్ర హైకోర్టులో రిట్పిటీషన్ నెంబర్ 15692/2023ను దాఖలు చేశారు. అయితే రాష్ట్ర హైకోర్టులో నిర్మాణ దారులకు అనుకూలంగా ఎటువంటి ఆదేశాలు లేకున్నా తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్కూల్ స్థలం కాపాడాలంటూ కొల్లి రమాదేవి ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేసింది. తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలకు ఫిర్యాదులు అందజేసింది. అయిన ఫలితం లేకపోగా నిర్మాణాలు మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయి. దీంతో ఏప్రిల్ 15,21 తేదీల్లో ప్రజా సమస్యల పరిస్కార వేదికలో అధికారులకు ఫిర్యాదు చేసింది. అయిన ఫలితం లేకపోవడంతో రాష్ట్ర హైకోర్టును తిరిగి రిటిపిటీషన్ నెంబర్ 11734/2025తో ఆశ్రయించారు. ఈ రిటి పిటీషన్ ను విచారణకు చేపట్టిన జస్టిస్ న్యాపతి విజయ్ స్కూల్ స్థలంలో నిర్మాణాలను నిలిపివేయాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు అమలు అయ్యేలా అఫీషియల్ రెస్పాండెంట్స్ జివిఎంసి కమిషనర్, గాజువాక జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని ఆ ఉత్తర్వులలో ఆదేశించారు. అలాగే నిర్మాణదారులకు నోటీసులను ఆరు వారాల లోగా అందించాలని ఆదేశించడంతో పాటు జూలై 28కి కేసును వాయిదా వేశారు.

### అర్జీలు పునరావృతం కాకుండా
## అధికారులు బాధ్యత తీసుకోవాలి
### అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మే 12, ప్రభాత వార్త :



ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ సర్వే, రెవెన్యూ శాఖ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు వారి యొక్క అర్జీ వివరాలను తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏవైనా సందేహాలు ఉంటే అడగవచ్చని కలెక్టర్ తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 208 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 80 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 19, జీవీఎంసీ సంబంధించి 52 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 57 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

### విశాఖ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్‌కు
## 120 ఫిర్యాదులు





(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 120 ఫిర్యాదులు వచ్చాయి.. సోమవారం నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ ఫిర్యాదులు స్వీకరించారు. సిపి శంఖబ్రత ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.. సమస్యకు సంబంధించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## 14న పోలీస్ రక్ష ప్లాజా దుకాణాల లీజుకు బహిరంగ వేలం
### విశాఖ సిటీ అడ్మిన్ ఎడిసిపి

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖపట్నం సిటీ పరిధిలో కేజీహెచ్ డౌన్లో ఉన్న రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న మూడు షాపులను లీజు విధానములో అద్దెకు ఇవ్వబడునని అడ్మిన్ ఎడిసిపి ప్రకటనలో పేర్కొన్నారు.. రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్ లో గల షాప్ నెంబర్ -13 (12 ఎస్ఎఫ్టి x 23ఎస్ఎఫ్టి-గ్రౌండ్ ఫ్లోర్), షాప్ నెంబర్.24(12 ఎస్ఎఫ్టి x 26 ఎస్ఎఫ్టి-ఫస్ట్ ఫ్లోర్), షాప్ నెంబర్.32(12ఎస్ఎఫ్టి x 26ఎస్ఎఫ్టి-ఫస్ట్ ఫ్లోర్) లీజు కి ఇవ్వడం నిమిత్తం బహిరంగ వేలం ప్రక్రియను నియమ నిబంధనలకు లోబడి నిర్వహించబడుననీ పేర్కొన్నారు.. సదరు దుకాణాలకు అడ్వాన్సు చెల్లించి , ప్రతి సంవత్సరం 10 శాతం అద్దె పెంచబడునని తెలిపారం. ఆసక్తి గల సభ్యులు ఈ నెల 14 వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ బార్రక్స్( సిటీ పోలీస్ ఆర్మడ్ రిజర్వ్ ) నందు గల కాన్ఫరెన్స్ హాల్ లో బహిరంగ వేలంలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు..

## అమ్మవారి సారెతో ప్రారంభమైన రెడ్డిపల్లి బంగారమ్మ ఉత్సవం.

పద్మనాభం, మే 12, ప్రభాతవార్త:





మండలంలో రెడ్డపల్లి గ్రామంలో పుప్పాలవారి వీధిలో కొలువు దీరిన బంగారమ్మ తల్లి ఉత్సవాలు సోమవారం అమ్మవారి సారెతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలేళ్ల ఉత్సవంలో బాగంగా గ్రామ మహిళలు తమ ఇళ్లలలో తయారు చేసిన పిండివంటలను తీసికెళ్లి పుప్పాలవారి వీధిలో ఉన్న అమ్మవారి వనంగుడి వద్ద నుండి గ్రామవీధిలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించి కోట్లగుమ్మ వద్ద ఉన్న అమ్మవారి పెద్దగుడిలో పెట్టారు. అయితే మంగళవారం జరగనున్న రథోత్సవానికి రథాలను సిద్దం చేసారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈఉత్సవంలో గ్రామ ఉద్యోగులు కీలకపాత్ర వహించారు. రెడ్డిపల్లి, శేరీఖండం గ్రామాల ప్రజలు ఈ పండగను చేసుకుంటున్నారు.

## సత్యదేవుని ఆలయంలో విశేషంగా వైశాఖ పౌర్ణమి!

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త



పూర్ణ మార్కెట్ ఇసుక కొండ పై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వైశాఖ పౌర్ణమి వేడుక సోమవారం నాడు వైభవంగా జరిగింది . శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు . నూతనంగా నిర్మించినటువంటి ఘాట్ రోడ్ నుండి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి నూతనంగా నిర్మించిన క్యూ కాంప్లెక్స్ ద్వారా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్ లలో మొత్తం 210 వ్రతములు జరిగాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు . శ్రీమన్నారాయణ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. భక్తులకు ఉచిత ప్రసాదం కూడా పంపిణీ చేయడం జరిగింది.

## పద్మనాభంలో మురళీ నాయిక్‌కు సంస్మరణ కార్యక్రమం



పద్మనాభం, మే 12, ప్రభాతవార్త :

ఆపరేషన్ సింధూరలో దేశం కోసం ప్రాణాలను కోల్పోయిన తెలుగింటి బిడ్డ మురళీ నాయిక్ సంస్మరణ కార్యక్రమంను సోమవారం మండల బి.జె.పి.ఆధ్వర్యంలో మండల బి జె పి కార్యాలయంలో నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ నాయిక్ చిత్రపటానికి మండల బి.జె.పి.అధ్యక్షురాలు తమటపు నాగమణి, పద్మనాభం ఇనచార్జి రూపాకుల రవికుమార్, నాయకులు కృష్ణారావు, శోమేశ్వరరావు, వెంకటరావు, పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## సీతం కళాశాలలో 'ఇ-గేమ్' పుస్తకావిష్కరణ




మాధవధార :మే 12 ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో సోమవారం "ఇ-గేమ్"(ఏ డిఫరెంట్ అప్రోచ్ టు లెర్న్ ఇంగ్లీష్ విత్ ఫన్) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, సీతం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బొత్స ఝాన్సీ లక్ష్మి, జేఎన్టీయూ-జీవి రిజిస్ట్రార్ జయసుమ ముఖ్య అతిధులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పౌరులకు మరియు వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులర్పించి వాళ్ళ ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు. ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ ఈ పుస్తకం విద్యార్థులలో ఇంగ్లీష్ భాషాపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసి,ప్రపంచ స్థాయిలో పోటీతత్వం కలిగించగలదని తెలిపారు.ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష అనివార్యమని,ఈ పుస్తకం ద్వారా అలవోకగా నేర్చుకోవచ్చుని,పుస్తకాన్ని అందరికీ అందుబాటులో ఉంచాలని బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు.పుస్తకాన్ని చదివితే ఉద్యోగ అవకాశాల విషయంలో ఎంతో ఉపయోగపడుతుందని జయసుమ వివరించారు.ఈ సందర్భంగా రచయిత ఆర్.యూ. నరసింహం పుస్తక విశేషాలను వివరించి,గ్రామర్ నేర్చే పద్ధతిని సరదాగా మార్చేందుకు ఈ పుస్తకం సహాయపడుతుందని తెలియజేశారు.రచయిత ఆర్.యూ.నరసింహం ను "మ్యాన్ ఆఫ్ విస్డం" అని ముఖ్య అతిథిలు ప్రశంసించారు కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు,ప్రిన్సిపల్ డి.వి. రామమూర్తి , విశాఖ సంస్కృతి పత్రిక ఎడిటర్ పబ్లిషర్ సిరెలా సన్యాసిరావు , ఇతర కళాశాలల ఇంగ్లీష్ అధ్యాపకులు,విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



జగదాంబ మే 12 ప్రభాతవార్త

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నగరంలోని ఎండాడలో గల సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. నర్సులకు ఆరాధ్య దైవమైన ఫ్లోరెన్ సన్ నైటింగేల్ 205వ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో విజయా లూక్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక బృందం ఎండాడలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో డాక్టర్లు, ప్రొఫెసర్లు, పాల్గొని నర్సింగ్ సేవలను కొనియాడారు.రంగానికి వెన్నెముక లాంటిదని విజయా లూక్ సంస్థ కరస్పాండెంట్ డాక్టర్ మమతా ప్రసాద్ ప్రశంసించారు. దీన్ని ప్రారంభించిన దివంగత రెవరెండ్ డాక్టర్ ఎం.పీటర్సన్ లూక్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెయింట్ లూక్స్ కళాశాల కరస్పాండెంట్ ప్రీతంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమల్లి ప్రొఫెసర్ ఓషన్ లీ, డాక్టర్ సుహాసిని, అశ్వని కుమారి, తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ సేవలందించిన పలువురు నర్సులను ఈ సందర్భంగా సత్కరించారు. కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ముగించారు.



**పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే**

# చర్యలు తీసుకోవాలి

**- ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్. జాహ్నవి**

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. వై.శ్రీనివాసరావు, ఎస్.డి.సి. ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్థమయ్యే విధంగా తెలియజేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లి 26 వార్త



## ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాల పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలానికి చెందిన పిపి అగ్రహారం ద్వారపు లక్ష్మి, కే తూటిపాల పైల సత్యవతి, అప్పన్నదొరపాలెం ఎత్తుల రాము, గిడుతూరు సుకల గోపి అనే ఎన్ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం నర్సీపట్నంలో తన క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పంచాయతీలలో వ్యవసాయ ఆధారిత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు మేలు చేసే పనులు చేపట్టాలని సూచించారు. అలాగే, నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్లు తమ బాధ్యతల పట్ల నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఛాయసుధ, ఈఓ పిఆర్‌డీ సీతామహాలక్ష్మి, ఏపీఓ కాశీ, మాకవరపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఆర్‌వై పాత్రుడు, శెట్టి పాలెం సర్పంచ్ అల్లు నాయుడు, మాజీ సర్పంచ్ ఎస్‌విఎన్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు కేక్ కట్ చేసి పల్లా శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగ నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ కర్ణం రవికుమార్, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, గుర్రాల రాము, బీసెట్టి చిన్నారావు, కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## చోడవరంలో పల్లా జన్మదిన వేడుకలు



**చోడవరం, మే 12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం చోడవరం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డే నాగ గంగాధర్, చోడవరం టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు , మాజీ జడ్పిటిసి మత్స్య రాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లి బాబు,మండల ముఖ్య నాయకులు పల్లా అర్జున్, ఆడరి రాము, తెలుగు యువత అధ్యక్షులు దేవర రవి, పార్ధు రాజు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా డీజిల్ తరలింపు

**- కేసు నమోదు వాహనం సీజ్.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా డీజిల్ ఆటోలో తరలిస్తుండగా ఎస్సై విభీషణరావు ఎస్. రాయ వరం మండలం కొరుప్రోలు జంక్షన్ వద్ద పట్టుకున్నారు. సోమవారం ఉదయం ఏపీ 39 యు క్యు 8406 ఆటోలో 50 లీటర్లు కలిగిన 10 క్యాన్లు తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు వాహనం తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు లేకుండా డీజిల్ తరలిస్తున్నట్లు గుర్తించారు బంగారం పాలెం గ్రామానికి చెందిన జగ్గా అనేవ్యక్తి పచ్చ పసగడుగుల అచ్చిబాబు తీసుకువెళుతున్నట్లు గుర్తించారు. ఆటోను స్వాధీనం చేసుకొని అచ్చి బాబుపై కేసు నమోదుచేసి దయచేసి నట్లు తెలిపారు.

**ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో**

## ఘనంగా స్వామి వారికి చక్రస్నానం



**చోడవరం, మే 12, ప్రభాతవార్త**

చోడవరం శ్రీశ్రీశ్రీ ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ వింజమూరి శంకర్, కమిటీ సభ్యులు, శ్రీవారి అక్షయపాత్ర అన్న సమారాధన సేవా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో 11వ తేదీ ఆదివారం నాడు స్వామివారికి, అమ్మవార్లకు లక్ష మల్లెల పూజ జరిగింది, అలాగే ఈరోజు 12వ తేదీ సోమవారం నాడు పూర్ణాహుతి, చక్రస్నానం జరిగినవి, లీలితి రీ ళీ వి ళీ రాజు గుడి ప్రాంగణంలో (బయట) టాయిలెట్స్ నిర్మాణానికి హామీ ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ రీ.ళీ.వి.ళీ. రాజు, బుద్దా నాగ జగదీశ్వరరావు, గేదెల సత్యనారాయణ, దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటి, పప్పు శ్రీను, యలక మల్లిబాబు, పార్ధు రాజు, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, తాడి పనసారెడ్డి, చావలి నూకరాజు (ఖాదీ పంతులు), అర్చకులు శ్రీమాన్ ఆరవెల్లి శేష రామ గోపాలాచార్యులు, గుంటూరు శాంతా రామాచార్యులు, గుంటూరు వాసు, మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు, ఆదికి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఉడిపి పాలిమర్ హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి ఆకస్మిక తనిఖీలు

**నర్సీపట్నం, మే 12, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రవి కుమార్ సోమవారం నర్సీపట్నంలోని పాలి మర్ హోటల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ పార్సిల్ లో ఈగ వచ్చిందని ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ చేపట్టామని చెప్పారు. హోటల్ ను క్షుణ్ణంగా పరిశీలించి పాయసం సక్రమంగా లేకపోవడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ కి తెలియజేశామన్నారు. అలాగే పులిహోర, చట్నీ శాంపిల్స్ తీసుకున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ తనిఖీల విషయంలో రాష్ట్రంలోనే అనకాపల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని అధికంగా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. హోటల్స్ యాజమాన్యానికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కేవలం హోటల్స్ మాత్రమే కాకుండా అంగన్వాడీలు, కేజీబీవీ వంటి వాటిని కూడా నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు.



## ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ముగ్గురు కలిసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కటింగ్ చేసి రాష్ట్ర అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో 95000 సాధించి రాష్ట్రములో ప్రథమ స్థానంలో ఉన్నారని, రాష్ట్ర పార్టీ కార్యాలయం లో నిరంతరం ప్రజాసేవలో ఉంటూ అటు కార్యకర్తలకు ఇటు ప్రజల సమస్యలపై పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత దార్శినికుడు తెలుగుదేశం అధినేత అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో నవ యువకుడు భవిష్యత్తు రాష్ట్ర రథసారథి నారా లోకేష్ నేతృత్వంలో శ్రీనన్న ప్రజాసేవలో మరింత పురోగమించాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం అంటే బీసీలను బీసీ నాయకులకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అనడానికి నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావ్ అని, అతను అన్ని వర్గాల వారికి పారదర్శకంగా ముందుకు వెళ్తున్నారని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు టిడిపి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కసింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరి రమణబాబు టి ఎన్ టి యు సి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వర్రావు పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ కార్యదర్శి సాలాపు నాయుడు ఓమ్మి సత్యనారాయణ మొల్లి రమణ శ్రీకాకుళం గణపతి లోవరాజు విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.




# లోకేష్‌ను కలిసిన ప్రణవ్



**విశాఖపట్నం, మే 12, ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఉండవల్లి క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వి ఎం ఆర్ డి ఎ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, బృహత్ ప్రణాళిక, ఎం ఐ జి బడ్జెట్ అపార్ట్మెంట్ హౌసింగ్ స్కీమ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ పలు సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయ్యే నాటికి విశాఖను అనుసంధానం చేసే రహదారులు అందుబాటులోకి తీసుకురావాలని, నగరంలోని పార్కులన్నీ అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

# ఖాకీ వసూల్..!

## వైన్ షాపు రూ.5వేలు, బార్ అండ్ రెస్టారెంట్ రూ.8,500

## మామూళ్ళ మత్తులో పోలీస్ అధికారి

## పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ద్రుష్టి సారించాల్సిందే



**(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):**

క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో కొందరు అధికారులు గాడితప్పుతున్నారు. ఆర్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. విశాఖ నగర జాతీయ రహదారిని అనుకొని ఉన్న ఓ పోలీస్ స్టేషన్ లోని సీఐ వైన్ షాపులకు, బార్ అండ్ రెస్టారెంట్లకు నెలవారి రేటు ఫిక్స్ చేసేశారు. ప్రతి వైన్ షాప్ కి నెలకు రూ.5వేలు, బార్ అండ్ రెస్టారెంట్ కు రూ.8, 500లను చెల్లించేలా సంబంధిత మద్యం దుకాణాల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వ వచ్చాక తన పోలీస్ స్టేషన్ లిమిట్లో ఏర్పాటైన వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు ఎప్పటినుండి ప్రారంభమయ్యాయో ఆ నెల నుండి మే నెల వరకు మొత్తంగా నెల వారి మామూళ్ళు కలిపి అందజేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారు డిమాండ్ చేస్తున్నారని, ఇందుకోసం ఏర్పాటుచేసిన కానిస్టేబుల్ వైన్ షాప్, బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులకు చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం ఆ స్టేషన్ కు సీఐ తర్వాత అతనే రాజు లాగా వ్యవహరిస్తున్నారనే టాక్ కూడా ఉంది. ఈ కానిస్టేబుల్ నెలవారి మామూళ్లను వసూలు చేసి సిఐ గారి ఇంటికి తీసుకువెళ్లి అందజేస్తున్నట్టు సాక్షాత్తు సిబ్బందే గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే ఆ పోలీస్ స్టేషన్ పై పలు ఆరోపణలు వెలువడుతున్న విషయం తెలిసిందే. మహిళా కేసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు నిందితులతో కుమ్మక్కై కేసులు కట్టకపోవడం, ఒకవేళ కట్టిన స్టేషన్ బెయిలు వచ్చేలా సెక్షన్లు వేయడం వంటి విమర్శలు అక్కడి పోలీసులు ఎదుర్కొంటున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో కూడా అక్కడి బ్లూకోట్స్ పోలీసులు విమర్శలు ఇటీవల ఎదుర్కొన్న విషయం తెలిసిందే. బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేసిన ఆ స్టేషన్ చుట్టూ ఫిర్యాదు కాగితాన్ని పట్టుకొని నెలలు తరబడి తిరగాల్సిందే. సిపి వద్దకు వెళ్తే గాని అక్కడి పోలీసులు పట్టించుకోరు. పోలీసు ఉన్నతాధికారులు సదరు అధికారి బాగోతాలపై విచారణ చేపడితే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని అక్కడి పోలీసులు బాహాటంగా చెబుతుండడం విశేషం.

## విడదల రజనీపై

# అనుచిత ప్రవర్తన దారుణం




**విశాఖపట్నం, మే 12, ప్రభాత వార్త :**

మాజీమంత్రి విడదల రజనీపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం దారుణమని వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర పార్టీ అదేశాలు మేరకు ... మహిళ, ఎస్.సి , బి.సి., విభాగాల ఆధ్వర్యంలో...మాజీ మంత్రి, బీసీ నేత విడదల రజిని పట్ల చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు అనుచితంగా ప్రవర్తించారు. గుంటూరు జిల్లా కంతేరులోనూ పార్టీ ఎంపీటీసీ అయిన కల్పన దళిత మహిళను రాత్రి 3 గంటల సమయంలో పోలీసులు దౌర్జన్యంగా అరెస్ట్ చేశారు. బీసీ, దళిత మహిళలపై కూటమి ప్రభుత్వ వరుస దాష్టికాలను ఖండిస్తూ.. నల్ల బ్యాడ్జీలతో నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే పహల్గాంలో దాడిలో మహిళలు ఎదురుగానే వారి భర్తలను నిర్ధాక్షిణ్యంగా చంపిన ఘటనకు భారతదేశం మొత్తం సమైక్యమై ఉగ్రవాదులను తుది ముట్టించాలని కుల మత పార్టీలకతీతంగా ముక్తకంఠంతో నినదించారని, ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత ప్రభుత్వం త్రివిధ దళాల సహకారంతో శత్రు దేశాలకు సరియైన గుణపాఠం చెప్పి మన భారతదేశం సత్తా ఏమిటో ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిందని అన్నారు. అయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మహిళలంటే గౌరవమే లేకుండా వెనుకబడిన తరగతులకు చెందిన ఒక మాజీ మంత్రి అయిన విడుదల రజినీ కారులో వస్తుండగా ఆమెతో అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా వారి పి.ఆర్.ఓ ను దౌర్జన్యంగా అరెస్ట్ చేయడం చాలా దారుణమని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ప్రతి ఒక్కరిపై పోలీసులతో దాడి చేయిపించి వాళ్ళు నోరు మూయించాలని ఈ ప్రభుత్వం చూస్తుందని, కానీ ఇవన్నీ ప్రజలు చూస్తున్నారని త్వరలోనే దీనికి సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు , సమన్వయ కర్తలు కరణం ధర్మ శ్రీ , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు జాన్ వెస్లీ , పేర్ల విజయ్ చంద్ర , పార్టీ ముఖ్య నాయుకులు ఉడా రవి, గోలాగని శ్రీనివాస్ , మొల్లి అప్పారావు , కొండా రాజీవ్ గాంధీ , నండిపల్లి కృష్ణ రాజు , జహీర్ అహ్మద్ , పోతిన్ హనుమత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్ రావు, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ, కర్రి రామి రెడ్డి , మారుతి ప్రసాద్ , దేవరకొండ మార్కెండేయులు, కార్పొరేటర్లు పద్మా రెడ్డి, శేశికల , బిపిఎన్ కుమార్ జైన్ . కో ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్, జిల్లా కార్యాచరణ కార్యదర్శి ఇమండి సత్యనారాయణ , పద్మ శేఖర్, నియోజక వర్గం అనుబంధ విభాగ అధ్యక్షులు పల్లా చిన్న తల్లి , బంగామ్మ , చిత్రాడ వెంకటరమణ, పార్టీ నాయుకులు కే రామన్న పాత్రుడు , జిలా కర్ర నాగేంద్ర, , వాసు , అంబటి శైలేష్, శ్రీదేవి వర్మ, సత్యాల సాగరిక, రోజా రాణి , శిరీష, మోహన్ రావు, రీసు అనురాధ, కనక ఈశ్వర్ రావు , బి గోవింద్ , అప్పన్న , తదితరులు పాల్గొన్నారు.

# నిత్య ప్రజా సేవకుడు పల్లా

## టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖపట్నం, మే 12, ప్రభాత వార్త :**

అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలతో నిత్యం మమేకమయ్యే నాయకుడు పల్లా శ్రీనివాసరావు అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో గండి బాబ్జి అధ్యక్షతన జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో పల్లా శ్రీనివాసరావు గెలిచారు. పల్లా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గా సేవాలందిస్తున్నారని అన్నారు. పల్లా శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాము అని అన్నారు. 100 సంవత్సరాలు టీడీపీ కి సేవ చేసే అవకాశం పల్లా శ్రీనివాస్ కు ఇవ్వాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు చోడే పట్టబి రామ్, తోట రత్నం, ఉత్తరాంధ్ర జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క కనకరాజు, కార్పొరేటర్లు గోలాగాని వీరరావు, బల్ల శ్రీను, గల్లా చిన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతల పాక సుజాత, బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా బాబ్జి మేయర్ పీలా శ్రీనివాసరావు పట్టాభి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి పల్లా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందే

## అప్పన్న సన్నిధిలో హోంమంత్రి అనిత



**సింహాచలం, మే 12, ప్రభాత వార్త :**

పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందేనని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న యుద్ధాన్ని హోంమంత్రి సమర్ధించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉందని ఆమె వెల్లడించారు. సోమవారం సింహాచలం దర్శనానికి వచ్చిన మంత్రి విలేఖరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకిక వాదాన్ని కాపాడుకోవడంతో పాటు కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా పోరాటం జరగడాన్ని ఆమె సమర్ధించారు. తాము భారత్ లోనే ఉంటామని కాశ్మీర్ ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. పహల్గామ్ సంఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేస్తున్న చర్యలను స్వాగతించాలని పిలుపునిచ్చారు. స్త్రీని శక్తిగా గౌరవించే దేశంలో స్త్రీ ఎదురుగానే కిరాతకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను అంతమొందించాల్సిందెన్నారు. పాకిస్థానం కవ్వింపు చర్యలను తిప్పికొట్టడంలో భారత దళాలు చేస్తున్న ఎదురు దాడిని ఆమె ప్రశంసించారు. సైనిక నిధికి తాను ఒక నెల జీతాన్ని అందజేస్తున్నట్టు ప్రకటించారు. అంతకు ముందు హోం మంత్రి సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకున్నారు. అర్చక పెద్దలతో కలిసి ఈఓ సుజాత మంత్రికి స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అర్చన చేయించుకున్నారు. బేడా మండపంలో మంత్రిని ఆశీనులను చేసి నాదస్వర వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, చందనం ప్రసాదాలను ఈఓ మంత్రికి అందజేసారు.



## సింహాద్రి నాధుని సేవలో హోంమంత్రి వంగలపూడి అనిత



**సింహాచలం మే 12 ప్రభాతవార్త**

రాష్ట్ర.హోమ్ మంత్రి వంగలపూడి అనిత స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ సుజాత ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు వేద పండితులు ధ్వజ స్తంభము వద్ద నాదస్వర వేదమంత్రాలతో ఆహ్వానం పలకి స్వామివారి కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనము వేద పండితులచే వేద ఆశీర్వచనం చేశారు.. ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు వీరితో ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి నక్కాన ఆనంద్ కుమార్ ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి విక్రమ్ పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

## గీతంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి



**విశాఖపట్నం మే 12 ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో సోమవారం తేది: 12%-05-%2025న ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రో%-%వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, తూర్పు నౌకాదళం వైద్య విభాగం ఐ.ఎన్.ఎస్.కళ్యాణి డిప్యూటీ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ కల్నల్ జెస్సీ ఐజాక్, జిమ్సర్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు హాజరయ్యారు. ఈ ఏడాది అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ నినాదం " మన నర్సింగ్ నిపుణులు%-%భవిష్యత్తు %-% ఆర్థిక బలం" అనే అంశంపై వారు ప్రసంగించారు. అంకిత భావంతో నర్సింగ్ వృత్తిలో సేవలు అందించాలని, వృత్తి నైపుణ్యాలతో పాటు విలువలు పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషన్‌బాలు, నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ సి.హెచ్.లావణ్య, ఎస్.వి.ఎల్.పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు. నర్సింగ్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు నర్సింగ్ వృత్తిపై రీల్‌మేకింగ్ పోటీ నిర్వహించారు. విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మే 12న మన్యుసూక్త హోమం



**విశాఖపట్నం మే 12 ప్రభాతవార్త**

స్థానిక మెయిన్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో ఉదయం 9 గంటలకు మాన్యుసూక్త హోమం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు ఆధ్వర్యంలో జరిగింది.రుసుము 516/-. ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హోమం జరుగును.
సదరు హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా,ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును.

## బ్లూమింగ్ స్టార్ పాఠశాలలో ఘనంగా మదర్స్ డే వేడుకలు...





**భీమునిపట్నం మే12 ప్రభాతవార్త :**

స్థానిక బ్యాంక్ కాలనీ ఎర్రబాల భవనంలో బ్లూమింగ్ స్టార్ పాఠశాలలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ సుకుమార్, ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్రబాల కృష్ణవేణి,సీనియర్ సిటిజన్ అప్పలకొండలను పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం మదర్స్ డే ను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన గీతాలు, నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కృష్ణవేణి మాట్లాడుతూ ఒక మంచి ఉద్దేశంతో ఈ పాఠశాలను స్థాపించారని,అన్నిపాఠశాలలా కాకుండా, వినూత్న పద్ధతిలోవిద్యార్థులను ఆల్ రౌండర్ గా తీర్చి దిద్దాలనే సంకల్పం తో,విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా సమాజంపట్ల బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దే నూతన సిలబస్ ను ప్రవేశపెట్టడం చాలా గర్వకారణమనీ ఆమె చెప్పారు. అనంతరం రేఖవాని పాలెం సర్పంచ్ సమ్మిడి.శ్రీను మాట్లాడుతూ బ్ల్యూమింగ్ స్టార్ పాఠశాల సభ్యులు అందరికీ ఆదర్శ ప్రాయంగా మదర్స్ డే వేడుకలు నిర్వహించి,తల్లి విలువతెలియజేయడం చాలా గర్వకారణంగా ఉందని, ఒక నూతన విద్యా విధానంతో ఈ పాఠశాలను మరింత అభివృద్ధి చెందాలని, పంచాయతీ పరంగా పాఠశాలకు ఎటువంటి అవసరం ఉన్న తాను ముందు ఉంటానని ఆయన అన్నారు. అనంతరం రేఖవానిపాలెం ఉపసర్పంచ్ గంగ. శ్రీను మాట్లాడుతూ విద్య ఒకటే కాకుండా క్రీడాల పరంగా పలురకాల జాతీయ, అంతర్జాతీయ క్రీడలను కూడా విద్యార్థి దశ నుంచి అందిస్తూ విద్యార్థుల్లో మానసిక ఎదుగుదలకు బ్లూమింగ్ పాఠశాల స్థాపించడం భీమిలికి ఒక వరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రబాల ఆనంద్, ఎచ్చర్ల.హరి, జనసేన నాయకులు కిరణ్, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో సిబ్బంది కొరతతో స్తంభించిన పనులు..



**తగరపువలస మే12 ప్రభాత వార్త:**

తగరపువలస జీవీఎంసీ1వార్డులో గల బంగ్లామెట్ట కొండపేట పరిధిలోగల చిట్టివలస గ్రౌండ్ సచివాలయంలో గత 5 నెలల నుండి అడ్మిన్, సిస్టమ్ ఆపరేటర్ లేని కారణంగా ఈవార్డులో జరగవలిసిన పనులు కొంతకాలంగా ఏ పనులు సరిగ్గా జరగలేదు. ఈ సచివాలయంలో పనిచేసిన సెక్రటరీలు డిప్టేషన్ పై ఇటీవలే వెళ్లడం జరిగింది. ఈ సమస్య పై సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా వార్డు టీడీపీ సభ్యులు గరే.చంద్రమౌళి, నరవ.రామారావు, తాటిపూడి. అప్పలరాజు,బి. గోవింద్, యూత్ ప్రెసిడెంట్ గరే సదాన%శీ%ద కలిసి జీవీఎంసీ కమిషనర్ కి వినతి పత్రం సమర్పిస్తూ వార్డులో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఏ పనిమీద సచివాలయంకి వెళ్లిన సిబ్బంది లేని కారణంగా పనులు పెండింగ్ లో ఉంటున్నాయని,సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని కమిషనర్ ని వారు కోరారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి



**జగదాంబ మే 12 ప్రభాతవార్త**

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని సభాధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కట్ట మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో జరిగిన బీసీ సమన్వయ కమిటీ ఉత్తరాంధ్ర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసీ సమన్వయ కమిటీ బీసీలందర్నీ కలుపుకుని పార్టీలకతీతంగా బీసీ సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సమగ్ర కుల గణనను సాధించుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి, పోరాటం చేసిన అన్ని సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తుల్లో చేయాల్సిన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలునిచ్చారు. జిల్లా అధ్యక్షులు కట్టా మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాధికారమే మన లక్ష్యమని, రిజర్వేషన్లను 50 శాతం పరిమితి చేయడాన్ని ఎత్తివేయాలని, ఇ డబల్యు స్ రిజర్వేషన్ ని పునః సమీక్ష చేయాలని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో ఆరు జిల్లాలకు అధ్యక్ష, కార్యదర్శులను నియమించుకుని పోరాటం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడం రెడ్డి బాబు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, రాష్ట్ర కోశాధికారి పొట్లూరి దేవి, రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లు రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగుల ఆంజనేయులు, పోచా రమేష్, ఓర్సు భాస్కర్, ఎర్రగుంట్ల రామాంజనేయులు పాల్గొన్నారు. పాకిస్తాన్ పై పోరాటం లో వీర మరణం చెందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రపంచ శాంతికి బౌద్ధమే మార్గం




**జగదాంబ మే 12 ప్రభాతవార్త**

ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉన్న అశాంతి, అసమానతల నిరోధానికి బౌద్ధమే ఏకైక మార్గమని భారతీయ బౌద్ధ మహాసభ (బిఎస్ ఐ)రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శనం పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో గౌతమ బుద్ధుని 2569వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాహుల్ సాంకృత్యాయన్, సామ్రాట్ అశోకుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు. యుద్ధం అనేది కేవలం రాజులూ, రాజ్యాల మధ్యనే కాదు, సమాజంలో అనేక వర్గాలు, కుటుంబాల్లో వ్యక్తుల మధ్య కూడా జరుగుతుందని తెలిపారు. హేతుబద్ధత, శాస్త్రీయత,నైతిక విలువలే మూల సూత్రాలుగా బౌద్ధం విరాజిల్లుతుందని పేర్కొన్నారు. సభకు ఆహ్వానం పలుకుతూ ఎన్ ఎస్ టి ఎల్ టెక్నికల్ ఆఫీసర్ ఎన్.రేణుకుమార్ ప్రజా కాంక్ష ప్రత్యేక సంచిక పుస్తకాన్ని పరిచయం చేశారు. బౌద్ధ రచయిత డాక్టర్ బండి సత్యనారాయణ సాహిత్యంలో బౌద్ధం అంశంపై మాట్లాడుతూ బౌద్ధ మూల సూత్రాలు అంశంపై బి ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి పీ.వీ. సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశంలో సామ్రాట్ అశోకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,రాహుల్ సంకృత్యాయన్ ఎంతో గొప్పగా బౌద్ధ ధమ్మాన్ని ప్రచారం చేశారన్నారు.బౌద్ధమంటే జ్ఞానం,సాంఘిక విప్లవమని పేర్కొన్నారు.బి ఎస్ఐ ప్రతినిధి ఎం.మల్లయ్య రాజు మాట్లాడుతూ పంచశీల సూత్రాలను ఆచరించకపోవడం వల్లే నేరాలు జరుగుతున్నాయన్నారు.

## మాజీ ప్రిన్సిపాల్ దుర్గ కుమారి 25వ వర్థంతి



**జగదాంబ మే 12 ప్రభాతవార్త**

ఏ వి ఎన్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ దుర్గ కుమారి 25వ వర్ధంతి సందర్భంగా మాజీ ఏసీపీ రంగరాజు వివేకానంద ఆశ్రమాలు 200 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏసీపీ రంగరాజు మాట్లాడుతూ ఏ వి ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా దుర్గ కుమారి వెలలేని సేవలు అందించారని, ప్రతి సంవత్సరం ఆమె పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా వివేకానంద ఆశ్రమంలో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలియజేశారు. నిరంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వివేకానంద సంస్థని రంగరాజు అభినందించారు. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు

## వరాహ పుష్కరిణిలో తప్పిన ప్రమాదం



**సింహాచలం ప్రభాతవార్త మే 12..**

శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి వారి పుష్కరణి లో సోమవారం 11సంవత్సరముల బాలిక తొక్కిసలాటలో కిందపడి కోనేరులోకి జారి పడింది. అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. పూర్తి వివరాల లోనికి వెళ్ళగా విజయనగరం జిల్లా చిన్నాపురానికి చెందిన ధరణశ్రీ తల్లిదండ్రులతో కోనేరులో స్నానం చేయుచుండగా తోపులాటలో కిందపడి తలకి గాయమవడంతో స్పృహ కోల్పోయి నీటి లోకి జారింది వెంటనే స్పందించిన స్థానికులు బాలికని కాపాడారు, హుటాహుటిన దేవస్థాన సిబ్బంది కోనేరు కి చేరుకొని బాలికను అపోలో ఆసుపత్రికి తరలించారు. కోనేరు మెట్ల మార్గం నాచు పట్టి ఉండడంతో ప్రమాదం జరిగిందని భక్తులు వాపోయారు. వేలాది మంది భక్తులు స్వామివారి పుష్కరణికి వస్తారు అని తెలిసిన దేవస్థానం అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని భక్తులు వాపోయారు.

## పేదలకు నిత్యావసరాల పంపిణీ



**గాజువాక,మే 12,ప్రభాతవార్త:**

రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు జీవీఎంసీ 65 వ వార్డు కాకతీయ కూడలిలో కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పల్లాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు నిత్యావసరాలు,చీరలు పంపిణీ చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకత్వంతో అందరినీ కలుపుకుని వెళ్తున్న పల్లాకు తెదేపా అధిష్టానం రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు అప్పగించిందన్నారు. వార్డు అభివృద్ధిలో పల్లా మార్క్ స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు జగదీష్,శివంగి నాగేశ్వరరావు,కర్రి కృష్ణ,బేడాడ చిన్న,సిగటాపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సు దినోత్సవం



**గాజువాక,మే 12 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ పిహెచ్ సి ( హాస్పిటల్ )లో స్టాఫ్ నర్స్ అరుణని గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ నర్సు కన్న తల్లితో సమానమని అన్నారు. రోగులకు సపర్యలు చేసి మెరుగైన వైద్యం అందించి వారిని ఆరోగ్యవంతులుగా చేయడంలో నర్సులు ముందుంటారని అన్నారు. 1834 సంవత్సరంలో 38 మంది నర్సుల బృందం క్రిమియన్ యుద్ధంలో గాయపడిన సైనికులకు విశేషమైన సేవలు అందించారని,ఈ బృందానికి ఫ్రొరెన్స్ నైటింగేల్ మార్గదర్శకత్వం వహించారని అందుకే ఆమె సేవలను గుర్తించి ఆమె పుట్టినరోజైన మే 12 ని అంతర్జాతీయ నర్స్ దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు ,బిజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాల కంబాలతో ప్రారంభమైన ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత జెట్లమ్మతల్లి ఉత్సవం





**పద్మనాభం, మే 12, ప్రభాతవార్త**

: మండలంలో పాండ్రంగి గ్రామంలో కొలువుదీరిన ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత జెట్లమ్మతల్లి ఉత్సవాలు ఉయ్యాల కంబాల ఉత్సవంతో సోమవారం తొలేళ్ల ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ రాజువీధిలో ఉయ్యాలకంబాలను ఏర్పాటు చేసారు. అనంతరం గ్రామ ప్రజలు పూజలు చేసారు. మొదటిసారిగా పూర్వ సాంప్రదాయ ప్రకారం బూర్లెవారి కుటుంబంలో ఒకరు ఉయ్యాల ఊగారు.అలాగే ఈ ఉత్సవంలో ముఖ్యమైన ఘట్టం మంగళవారం జరగనున్న సిరిమానోత్సవానికి, రథోత్సవానికి ఉత్సవకమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే అమ్మవారి ఆలయాన్ని పూలమాలు, విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు.గ్రామంలో కూడా ప్రతి వీధిలోను లైటింగ్ ఏర్పాటు చేసారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉండడంతో ఆలయం ప్రాంగణంలో తాటాకుల పందిర్లును ఏర్పాటు చేశారు.



### రెడ్డిపల్లి, పాండ్రంగి గ్రామాల

## అమ్మవార్ల ఉత్సవాలకు పోలీసు బందోబస్తు




**పద్మనాభం, మే 12, ప్రభాతవార్త :**

మండలంలో పాండ్రంగి,రెడ్డిపల్లి గ్రామాలలో సోమ, మంగళవారాలలో జరుగుతున్న గ్రామ దేవతల ఉత్సవాలకు పోలీసుబందోబస్తును ఏర్పాటు చేసినట్లు పద్మనాభం సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఈ రెండు గ్రామాలలో ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 130 మంది పోలీసులను, ఇద్దరు సి.ఐ.లను, పదిమంది ఎస్.ఐ.లను నియమించినట్లు ఆయన అన్నారు.

## పద్ధతి మార్చుకోండి..,!

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే**
**రౌడీలకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్**
**సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్**



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్-1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి త్రినాధరావు, వెస్ట్ ఎసిపి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు.. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాం ఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు..



## పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే

# చర్యలు తీసుకోవాలి

### - ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్. జాహ్నవి

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. వై.శ్రీనివాసరావు, ఎస్.డి.సి. ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మీ, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్ధమయ్యే విధంగా తెలియజేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు పక్కన వెళుతున్న లారీని తప్పించిబోయే ప్రయత్నంలో డివైడర్ ను ఢీ కొట్టి బోల్తా పడింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్నారందరూ సురక్షితంగా బయటపడ్డారు. ట్రాఫిక్ నిల్చుకోవడంతో హైవే సిబ్బంది ట్రాఫిక్ ను నియంత్రించారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.



## ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాల పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలానికి చెందిన పిపి అగ్రహారం ద్వారపు లక్ష్మీ, కే తూటిపాల పైల సత్యవతి, అప్పన్నదొరపాలెం ఎత్తుల రాము, గిడుతూరు సుకల గోపి అనే ఎన్ఆర్జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం నర్సీపట్నంలో తన క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పంచాయతీలలో వ్యవసాయ ఆధారిత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు మేలు చేసే పనులు చేపట్టాలని సూచించారు. అలాగే, నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్లు తమ బాధ్యతల పట్ల నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఛాయసుధ, ఈఓ పిఆర్డీ సీతామహాలక్ష్మి, ఏపీఓ కాశీ, మాకవరపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, శెట్టి పాలెం సర్పంచ్ అల్లు నాయుడు, మాజీ సర్పంచ్ ఎస్విఎన్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు కేక్ కట్ చేసి పల్లా శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగ నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ కర్ణం రవికుమార్, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, గుర్రాల రాము, బీసెట్టి చిన్నారావు, కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## చోడవరంలో పల్లా జన్మదిన వేడుకలు



**చోడవరం, మే 12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం చోడవరం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డే నాగ గంగాధర్, చోడవరం టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు , మాజీ జడ్పిటిసి మత్స్య రాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లి బాబు,మండల ముఖ్య నాయకులు పల్లా అర్జున్, ఆడరి రాము, తెలుగు యువత అధ్యక్షులు దేవర రవి, పార్ధు రాజు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో

## ఘనంగా స్వామి వారికి చక్రస్నానం



**చోడవరం, మే 12, ప్రభాతవార్త**

చోడవరం శ్రీశ్రీశ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ వింజమూరి శంకర్, కమిటీ సభ్యులు, శ్రీవారి అక్షయపాత్ర అన్న సమారాధన సేవా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో 11వ తేదీ ఆదివారం నాడు స్వామివారికి, అమ్మవార్లకు లక్ష మల్లెల పూజ జరిగింది, అలాగే ఈరోజు 12వ తేదీ సోమవారం నాడు పూర్ణాహుతి, చక్రస్నానం జరిగినవి, లీలితి రీ ళీ వి ళీ రాజు గుడి ప్రాంగణంలో (బయట) టాయిలెట్స్ నిర్మాణానికి హామీ ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ రీ.ళీ.వి.ళీ. రాజు, బుద్దా నాగ జగదీశ్వరరావు, గేదెల సత్యనారాయణ, దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటి, పప్పు శ్రీను, యలక మల్లిబాబు, పార్ధు రాజు, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, తాడి పనసారెడ్డి, చావలి నూకరాజు (ఖాదీ పంతులు), అర్చకులు శ్రీమాన్ ఆరవెల్లి శేష రామ గోపాలాచార్యులు, గుంటూరు శాంతా రామాచార్యులు, గుంటూరు వాసు, మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు, ఆదికి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా డీజిల్ తరలింపు

### - కేసు నమోదు వాహనం సీజ్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా డీజిల్ ఆటోలో తరలిస్తుండగా ఎస్సై విభీషణరావు ఎస్. రాయ వరం మండలం కొరుప్రోలు జంక్షన్ వద్ద పట్టుకున్నారు. సోమవారం ఉదయం ఏపీ 39 యు క్యు 8406 ఆటోలో 50 లీటర్లు కలిగిన 10 క్యాన్లు తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు వాహనం తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు లేకుండా డీజిల్ తరలిస్తున్నట్లు గుర్తించారు బంగారం పాలెం గ్రామానికి చెందిన జగ్గా అనేవ్యక్తి పచ్చ పసగడుగుల అచ్చిబాబు తీసుకువెళుతున్నట్లు గుర్తించారు. ఆటోను స్వాధీనం చేసుకొని అచ్చి బాబుపై కేసు నమోదుచేసి దయచేసి నట్లు తెలిపారు.

### రంపచోడవరం పంచాయతీలో

## పడకేసిన సంక్షేమం అభివృద్ధి

### - చుట్టం చూపుగా వచ్చి పోతున్న పంచాయతీ కార్యదర్శి

**రంపచోడవరం మే 12 ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రధాన పరిపాలన కేంద్రం ఐటీడీఏకు కూత వేటు దూరంలో ఉన్న రంపచోడవరం మేజర్ పంచాయతీలో ప్రజలకు అందాల్సిన సేవలు గత కొంతకాలంగా పడకేయడంతో స్థానికులనే ఇబ్బందులు పడుతున్నారు. అనేక సంవత్సరాలు పాటు ఇక్కడ ప్రజలకు రక్షిత మంచినీరు అందించిన పంచాయతీ వద్ద ఉన్న ఫిల్టర్ వాటర్ ప్లాంట్ మూతపడి సంవత్సరాలు అయినా కనీస మరమ్మతులు చేసి అందుబాటులోకి తెచ్చేందుకు పంచాయతీ కార్యదర్శి ఏ మాత్రం ప్రయత్నించడం లేదు.



రంపచోడవరం పంచాయతీ కార్యదర్శి సిబ్బంది ప్రతిరోజూ మధ్యాహ్నం 12 అయిన కార్యాలయానికి రావడం లేదు. చుట్టం చూపుగా వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నారని పంచాయతీకి పనుల మీద వచ్చిన అనేకమంది వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలు పంచాయతీల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే ఇక్కడ కనీసం ప్రజలకు జవాబు చెప్పేందుకు ఉద్యోగులు ఉండకపోవటం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి స్థానికంగా నివాసం ఉండటం లేదు. సుదూర ప్రాంతం నుంచి రాకపోకలు సాగించడం రంపచోడవరం ప్రజలకు శాపంగా మారింది. గ్రామంలో డ్రైనేజీలు శుభ్రం చేయటం మంచి నీటి పథకాల పర్యవేక్షణ సర్పంచ్ ప్రతిరోజు స్వయంగా పర్యవేక్షణ చేసుకునే పరిస్థితి ఉంది. సర్పంచ్ గ్రామంలో సమస్య నిమిత్తం పర్యటించినప్పుడు కనీసం సెక్రటరీ జాడ ఎప్పుడు కనిపించకపోవడం ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏజెన్సీ లోని ఏడు మండలాల పరిధిలోని పంచాయతీలను మండల పరిషత్తులను పర్యవేక్షణ చేసే డి. ఎల్.డి.ఓ. అలాగే డి ఎల్ పి ఓ రంపచోడవరం లోనే ఉంటారు. ఇక్కడే పరిస్థితి ఎలా ఉంటే లోతట్టు ప్రాంతాల్లో పంచాయతీల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.



### నర్సీపట్నం ఉడిపి పాలిమర్ హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి

## ఆకస్మిక తనిఖీలు

**నర్సీపట్నం, మే 12, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రవి కుమార్ సోమవారం నర్సీపట్నంలోని పాలిమర్ హోటల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ పార్సిల్ లో ఈగ వచ్చిందని ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ చేపట్టామని చెప్పారు. హోటల్ ను క్షుణ్ణంగా పరిశీలించి పాయసం సక్రమంగా లేకపోవడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ కి తెలియజేశామన్నారు. అలాగే పులిహోర, చట్నీ శాంపిల్స్ తీసుకున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ తనిఖీల విషయంలో రాష్ట్రంలోనే అనకాపల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని అధికంగా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. హోటల్స్ యాజమాన్యానికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కేవలం హోటల్స్ మాత్రమే కాకుండా అంగన్వాడీలు, కేజీబీవీ వంటి వాటిని కూడా నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు.



## ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త**




రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ముగ్గురు కలిసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కటింగ్ చేసి రాష్ట్ర అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో 95000 సాధించి రాష్ట్రములో ప్రథమ స్థానంలో ఉన్నారని, రాష్ట్ర పార్టీ కార్యాలయం లో నిరంతరం ప్రజాసేవలో ఉంటూ అటు కార్యకర్తలకు ఇటు ప్రజల సమస్యలపై పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత దార్శినికుడు తెలుగుదేశం అధినేత అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో నవ యువకుడు భవిష్యత్తు రాష్ట్ర రథసారథి నారా లోకేష్ నేతృత్వంలో శ్రీనన్న ప్రజాసేవలో మరింత పురోగమించాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం అంటే బీసీలను బీసీ నాయకులకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అనడానికి నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావ్ అని, అతను అన్ని వర్గాల వారికి పారదర్శకంగా ముందుకు వెళ్తున్నారని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు టిడిపి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కసింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరి రమణబాబు టి ఎన్ టి యు సి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వర్రావు పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ కార్యదర్శి సాలాపు నాయుడు ఓమ్మి సత్యనారాయణ మొల్లి రమణ శ్రీకాకుళం గణపతి లోవరాజు విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాల్లో జాయింట్ వీల్ ఎగ్జిబిషన్ దృశ్యాలు








పాడేరు, ప్రభాతవార్త.




## అతిథి గృహాల నిర్వహణపై ఎస్సై సూచనలు - ఎస్.ఐ సాధిక్

**మోతుగూడెం, మే 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్ లను ఆదివారం రాత్రి ఎస్సై తనిఖీలు చేసారు. అనంతరం యాజమాన్లకు పలు సూచనలు ఇచ్చారు. మద్యం సేవించడం గంజాయి సేవించడం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని యాజమాన్లకు తెలియజేశారు అనంతరం అతిథి గృహాలకు కస్టమర్లు వచ్చినప్పుడు ప్రతి వ్యక్తి యొక్క పేరు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, నమోదు చేసిన తర్వాత వారికి గదులు కేటాయించాలని రిసెప్షన్ బుక్కులో ఖచ్చితంగా వారి వివరాలు నమోదు చేయాలని అతిథి గృహాలు యజమానులకు తెలియజేశారు అనంతరం కొత్త వ్యక్తులు మరియు అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా అతిథి గృహాలకు వస్తే వెంటనే 9440900757 పోలీసు వారి నెంబరుకు సమాచారం ఇవ్వాలని అతిథి గృహ యజమానులందరికీ ఎస్సై సాధిక్ తెలియజేశారు.

## జలవిద్యుత్ ప్రాజెక్ట్ల చీఫ్ ఇంజనీర్గా స్వామినాయుడు భాద్యతలు

**మోతుగూడెం, మే 12, ప్రభాతవార్త**



ఏపి జెన్కొ విద్యుత్ సంస్థ సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులకు చీఫ్ ఇంజనీర్గా యం.వి.స్వామినాయుడును నియమిస్తు ఉత్వర్యులు జారిచేయటం తో సోమవారం ఉదయం ఆయన మోతుగూడెం అడ్మిస్ట్రేటివ్ కార్యలయంలో బాద్యలు చేపట్టారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి అందిచేలా క్రిందిస్దాయి సహచర అధికార సిబ్బంది యంత్రంగాంతో ప్రాజెక్టుల పనితీరు మెరుగుపరిచేలా కృషిచేస్తామన్నారు. నూతనంగా భాద్యతలు చేపట్టిన చీఫ్ ఇంజనీర్కు ఎస్.ఇ చినకామేశ్వరరావు డిఈ బాలకృష్ణ డిఈటి ప్రసాదు తదితరులు పుష్పగుచ్ఛంఇచ్చి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ విదినిర్వహణ కొనసాగించిన సిఈ వాసుదేవరావు కడప ఆర్టీపిపికి బదిలిపై వెళ్ళారు.

## మాజీ మంత్రి విడుదల రజనీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### - వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియాదాస్

**కూనవరం, మే 12, ప్రభాతవార్త**



మాజీ మంత్రి విడుదల రజనీపై చిలకలూరిపేట సిఐ సుబ్బారాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అల్లూరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియాదాస్ ఆరోపించారు. కూనవరంలో సోమవారం రోజున జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువైందన్నారు. ఈ ప్రభుత్వంలో రెడ్ బుక్ బుక్ పాలన కొనసాగుతుందన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీలను టార్గెట్ చేసి అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం టేకుల బోరు లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచులు కారం పార్వతి, సున్నం అభిరామ్, స్థానిక ఎంపీటీసీ అనంతలక్ష్మి, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దీకొండ గంగాధర్ రావు, భరత్ మూర్తి, నోముల కొండలరావు, సోందే పాపారావు, చిలకం లక్ష్మణరావు, వెంకన్న, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యసేవలు పొందుతూ ఉపాధ్యాయుడు మృతి

**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త**



గడుఒకుర్తి పంచాయితీ గొబ్బిలమడుగు గ్రామంలో గల ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఈకా గోపి కాకినాడ ఓ ప్రవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో గత ఐదు రోజులుగా వైద్య సేవలు పొందుతూ సోమవారం సాయంత్రం మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. ఉపాధ్యాయులు గోపికి భార్య లక్ష్మీదుర్గ, ముగ్గురు సంతానం కలరు. చెరుకుంపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు గోపి అందరికీ సుపరిచితులు. ఇదే మండలంలో జడ్డంగి, అమినాబాద్ కాలనీ, గొబ్బిలమడుగు పలు గ్రామాల్లో గల పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఉపాధ్యాయులు గోపి మృతి పట్ల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు, సంతాపం తెలిపారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 90 మంది హాజరు

### - ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం

**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ మొదటి, రెండో సంవత్సర పరీక్షలకు 97 మందికి 90 మంది పరీక్షలను వ్రాసారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం వెల్లడించారు. మొదటి సంవత్సర లాంగ్వేజ్ పేపర్.. 1, 2 పరీక్షలకు 51 మంది లో 49 మంది జనరల్, ఇద్దరు ఒకేషనల్ పరీక్షలను వ్రాయాల్సి ఉండగా, జనరల్ ముగ్గురు, ఒకేషనల్ ఒక్కరు హాజరు కాలేదని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. రెండో సంవత్సరం 44 మంది జనరల్, ఇద్దరు ఒకేషనల్ పరీక్షలను వ్రాయాల్సి ఉండగా, జనరల్ పరీక్షలకు ముగ్గురు హాజరు కాలేదన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ సంతోషికుమారి పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ. వి.జి కుమార్

**పాడేరు, మే 12, ప్రభాతవార్త**



పాడేరు శ్రీమోద కొండమ్మ పండుగ సందర్భంగా. అమ్మవారిని ఎపి కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ. వి.జి కుమార్ దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అయన వెంట కొప్పుల వెలమ. నాయకుడు చింతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

**చింతూరు, మే 12, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన జన్మదిన సందర్భంగా ఒకరినొకరు కేకును తినిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, నాయకులు మల్లెల్లి వెంకటేశ్వరరావు, సురేష్ చౌదరి, తివారి మధుసూదన్ రావు, కట్ట శంకర్, రామారావు, తుర్రం చిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో పోటెత్తిన భక్తజనం - అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు







**పాడేరు, మే 12, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మంజు ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మాలకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనంతో ఉత్సవాలు రెండో రోజు సోమవారం పాడేరు పట్నం భక్తులతో పోటెక్కింది. అమ్మవారు దర్శించుకోవడానికి పాడారు శ్రీ మోదకొండమ్మ ఆలయానికి ప్రముఖులు భక్తులు సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పాడేరు అమ్మవారిని అరకు ఎంపీ తనుజరాని, మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ,చెట్టి వినయ్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అమ్మవారు దర్శించుకున్న ఉమ్మడి జిల్లాలా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు,అరకు ఎమ్మెల్యే రిగం మత్యలింగం, అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఒంగోలు ఎస్పీ దామోదర్ దామోదర్ అమ్మవారిని దర్శించుకున్నారు.వీరికి ఎమ్మెల్యే,ఆలయ చైర్మన్ విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో అమ్మవారు



దర్శనానంతరం ప్రముఖులకు ఆలయ కమిటీ అమ్మవారి చిత్రపటాలని అందజేసి ఒక సత్కరించారు. అలాగే భక్తులు వందలాదిగా అమ్మవారిని దర్శించుకున్నారు. పాడేరు మెయిన్ రోడ్ శతకం పట్టు వద్దకొలుగుతీరు ఉన్న అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని, తల్లి ఘటాన్ని, పాదాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఘటంతో మాదిగ డప్పుల తో అలాగే వివిధ దేవతామూర్తుల వేషధారణలో భక్తులతో పాడేరు పట్టణంలో ఊరేగించారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.. సాయంత్రం జాతర చూసేందుకు వచ్చిన భక్తులతో రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి.

## అల్లూరి జిల్లా చింతపల్లి క్యాంపులో జంట హత్యలు

**చింతపల్లి /గూడెం కొత్త వీధి.మే 12 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సిగిలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపులో ఆదివారం అర్ధరాత్రి జంట హత్యలు జరిగాయి. అక్కని ఎందుకు కొడుతున్నావు అని అడిగినందుకు బామ్మర్దిలను పాసవికంగా బావ హత్య చేసిన ఘటన కలకలం సృష్టించింది. ఆదివారం చింతపల్లి క్యాంపులో బంధువులు మృతి చెంద దంతో ఇంద్రావతిలో ఉన్న కృష్ణ, విశాఖ లో ఉన్న రాజు అంత్యక్రియల నిమిత్తం చింతపల్లి క్యాంపుకు వచ్చారు. అంత్యక్రియలు అయిన తర్వాత మృతులు కృష్ణ, రాజు, నిందితుడు గెన్ను లు సీలేరులో మద్యం తాగారు. అక్కడ నుంచి చింతపల్లి క్యాంపు వెళ్లిన తర్వాత నిందితుడికి గెన్ను కృష్ణా రాజులకు ఫుల్లుగా మద్యం తాగించాడు. ఈ నేపథ్యంలో గన్ను భార్యతో గొడవడి కొట్టాడు. మా అక్కను ఎందుకు కొడుతున్నావ్ అంటూ కృష్ణ,రాజులు గేన్నెను ప్రశ్నించే సరికి ఇంటిలోకి వెళ్లి బరిసె తీసుకువచ్చి మృతులపై పాసవికంగా దాడి చేశాడు. ఈ సంఘటనలో కృష్ణా,రాజులు సంఘటన స్థలంలోనే మృతిచెందగా మరొక రాజుకు తీవ్ర గాయాలు కాగా నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదుచేశారు. సంఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### బల్లెంతో దాడిచేసి పొడిచి చంపిన బావ





## 117 జిఓ రద్దు చేయాలి



**పాడేరు,మే12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, బదిలీల షెడ్యూల్ విడుదల చేయడం గురించి మరియు 117 జిఓ రద్దు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన సోమవారం నిర్వహించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా విద్యా రంగాన్ని కుంటుపర్చే జిఓ నెంబర్ 117 ను రద్దు చేస్తామని హామీ యిచ్చి నేటికీ రద్దు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతి శుక్రవారం గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించిప్పటికి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుంది. ఫౌండేషన్ స్కూల్స్ లో 20 మంది విద్యార్థులు కంటే ఎక్కువ మందుంటే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. బేసిక్ ప్రాథమిక పాఠశాలల్లో 21 విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. ఏప్రిల్ నాటికి ఉపాధ్యాయులు, విద్యార్థుల రేషియో పరిగణనలోకి తీసుకోవాలి, ఉన్నత పాఠశాలల్లో రెండోవ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 54 విద్యార్థుల సంఖ్య ను తగ్గించాలని మరియు ఉపాధ్యాయుల బదిలీలు ఆఫ్లైన్ లో నిర్వహించాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి ఐన ప్రభుత్వం విద్యారంగంలోని సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. మహేశ్వరరావు జిల్లా కార్యదర్శులు టి. చిట్టిబాబు, పి.దేముడు, యం. ధర్మ రావు,ఎస్. కన్నయ్య, కె.రఘునాథ్, సి. నాగేశ్వరరావు వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు లంబసింగి,తాజంగిలో కారవాన్ టూరిజం

### - తహసీల్దార్ రామకృష్ణ

**చింతపల్లి, మే 12, ప్రభాతవార్త**

పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి ప్రధానరహదారిలో కారవాన్ టూరిజం కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్థలపరిశీలన చేపట్టామని స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ అన్నారు. సోమవారం తాజంగి, లంబసింగి ప్రాంతాల్లో తహసీల్దార్, రెవెన్యూ ఉద్యోగులు పర్యటించిన కారవాన్ టూరిజం కేంద్రాల ఏర్పా టుకు అనువైన ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కేరళాలో కారవాన్ టూరిజంకి మంచి ఆదరణ లభించిందన్నారు. బస్సులు, వ్యక్తిగత వాహనాల్లో వచ్చే పర్యాటకులకు కారవాన్ కేంద్రాల్లో అవసరమైన కనీస మోలిక సదు



పాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. పర్యాటకులకు బస చేసేందుకు ప్రత్యేక గదులు ఉండవని,సందర్శకులు వ్యక్తిగత వాహనాలోనే ఉంటారన్నారు. అయితే పర్యాటకులకు అవసరమైన మరుగుదొడ్లు, వాష్రూమ్లు, రక్షిత మంచినీరు, క్యాంటీన్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా లంబసింగి, తాజంగి ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల కారవాన్ ఆతిథ్యం అందించాలని జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సంకల్పించారన్నారు. ఈమేరకు కారవాన్ టూరిజంకి అనువైన ప్రాంతాలను గుర్తించాలని అదేశాలు జారిచేశారన్నారు. ఈమేరకు తాజంగి గ్రామ పంచాయతీకి సమీపంలో ఒక స్థలం, లంబసింగి పంచాయతీకి భీమనాపలి గ్రామ సమీపంలో మరో స్థలాన్ని ఎంపిక చేడయం జరిగిందన్నారు. ఈరెండు స్థలాలు మంచి ప్రకృతి సౌందర్య వ్యూ కలిగివున్నాయన్నారు. ఈ రెండు స్తలాల రైతులకు కారవాన్ టూరిజం కేంద్రాల్లో ఉపాది అవకాశాలు కల్పించి భూములను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ.సదానంద్,సిబ్బంది పాల్గొన్నారు.

## "అల్లూరి" స్మృతి.. ఆపై క్రీడా స్ఫూర్తి..!

### - హట్టహాసంగా ప్రారంభమైన అల్లూరి క్రికెట్ టోర్నమెంట్

**కొయ్యూరు, మే 12, ప్రభాతవార్త**

ఒకవైపు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని స్మరించుకుంటూనే, మరోవైపు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ లక్ష్యమని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, కొయ్యూరు సీఐ వెంకటరమణ తదితర వక్తలు అభిప్రాయపడ్డారు. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యూరులో సోమవారం జిల్లాస్థాయి అల్లూరి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమస్యలపై అల్లూరి సీతారామరాజు పోరాటం చేసిన తీరును గుర్తించి, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి ప్రసాద్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభంలో ముఖ్య అతిథులుగా సిఐ వెంకటరమణ, ఎంపీపీ రమేష్, టిడిపి నేత దుచ్చరి చిట్టిబాబు స్థానిక సర్పంచ్ నత్తూరు సోమన్న దొర, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, స్థానిక చిడిపాలెం ఎంపీటీసీ పిల్ల గంగాభవాని, ఐటీడీపీ ఇంచార్జ్ కురుజు శ్రీనుబాబు, అలానే అల్లూరు యూత్ సభ్యులు అనిశెట్టి చిరంజీవి,



బి.శివరామరాజు, అంబటి నూకరాజు, వేణు, లవకుశ, వీర, సమీ, బబ్బు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సోమవారం జరిగిన మొదటి మ్యాచ్లో ఏవైసీబీ వర్సెస్ చింతపల్లి టీచర్స్ టీమ్ల మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్లో మ్యాచ్లో చింతపల్లి టీం మొదట బ్యాటింగ్ చేసి 93 పరుగులకు ఆల్ అవుట్ అవ్వగా తదుపరి రెండో బ్యాటింగ్ చేసిన ఏవైసీ బి 75 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఈ మ్యాచ్ లో చింతపల్లి టీం నుంచి వినోద్ 50 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి మాన్ అఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.

## భక్తులకు ఎస్ బి ఐ మజ్జిగ సరఫరా

**పాడేరు, మే 12, ప్రభాతవార్త**

వేలాది మంది భక్తులకు తమ ఎస్బిఐ ఆధ్వర్యంలో మజ్జిగ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు సందర్శకులు, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ అధికారులు రవి కిరణ్ డి.యం.ఎన్ శ్రీనివాస్, శ్రీనివాస్ నాయుడు, బంగారు రాజు, నరసింహామూర్తి, కిరణ్ కుమార్, వానపల్లి కుమార్, శివ,సూర్య, సత్యనారాయణ, మన్మధ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

**డుంబ్రిగుడరూరల్, మే 12,ప్రభాతవార్త**

మహిళ హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ చోడవరం 9వ న్యాయస్థానం న్యాయమూర్తి కే రత్న కుమార్ తీర్పునిచ్చారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డుంబ్రిగుడ మండలంలోని జోడిగూడ గ్రామానికి చెందిన కిల్లో ధయత్రి కి జీలుగు చెట్టు కలదు. అయితే జీలుగు చెట్టును కిల్లో ముకుందకు అప్పగించి ప్రతిరోజు కల్లుకు సంబంధించి డబ్బులు తీసుకునేవారు. ఈ తరుణంలో జీలుగు చెట్టు యజమానికి ముకుందకు మధ్య వివాదాలు తలెత్తాయి. దీంతో 2013 ఫిబ్రవరి 14న ధయత్రి ముకుంద ఇంటికి వెళ్లి ముకుందతో గొడవ పడ్డారు. అదే సమయంలో ముకుంద భార్య లక్ష్మీ తన భర్తను కొట్టిన దయాత్రిఆపడానికి ప్రయత్నించింది. దీంతో ధయత్రి లక్ష్మీతలపై ఇనపరాడుతూ కొట్టగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రికి తరలించగా ఆమె మృతి చెందింది. సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. చార్జిషీట్లో 20 మంది సాక్షలను చూపిస్తూ అరకు ప్రస్తుత ఇన్స్పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు పర్యవేక్షణలో 2024 సెప్టెంబర్ 24 నుండి 2025 ఏప్రిల్ 25 వరకు 9వ ఏడిజె చోడవరం కోర్టులో విచారణ నిర్వహించారు. విచారణ పూర్తి అయిన అనంతరం నిందితుడిని దోషిగా తొమ్మిదవ ఏడిజె న్యాయమూర్తి కే రత్నకుమార్ సెక్షన్ 235 () సిఆర్పిఎస్ కింద దోషిగా నిర్ధారించి 302 ఐపిసి లో జీవిత ఖైదు పదివేల రూపాయల జరిమానా, ఐపీసీ 324లో రెండు వేల జరిమానా చెల్లించకపోతే మరో రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఐపీసీ 448లో వెయ్యి రూపాయల జరిమానా చెల్లించకపోతే మరో ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని స్థానిక ఎస్సై పాపి నాయుడు తెలిపారు.

## ఏపీ ఓబీఎంఎంఎస్ ఆన్లైన్లో ముందు వెళ్ళని మైనారిటీ అప్లికేషన్లు

### - 18 రోజులుగా ఇదే పరిస్థితి.. ఆందోళన చెందుతున్న అభ్యర్థులు

**చింతూరు, మే 12, ప్రభాతవార్త**

దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయలేదు అన్నట్టు ఉంది మైనారిటీ లోన్ల కోసం ఆన్లైన్లో అప్లికేషన్ల పరిస్థితి. ఆశ పడ్డ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తితే గతనెల 25న ఏపీప్రభుత్వం మైనారిటి నిరుద్యోగులు సబ్సిడీ రుణలకోసం ఆన్లైన్లో అప్లికేషన్లు నింపాలని కొరింది. ఇంత వరకు బాగా నే ఉంది. ఏపీ ఓబిఎంఎంఎస్లో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ అవుతుంది, ఐడి క్రియేట్ అవుతుంది తప్ప మిగిలిన ప్రోసెస్ పూర్తి కావటం లేదు. దాంతో ఆన్లైన్లో అప్లికేషన్స్ పూర్తి అవ్వడం లేదు.మే 25 చివరి తేదీగా సూచించారు. ఆన్లైన్లో అప్లికేషన్లో ఏలిజి బులిటీ స్కీమ్స్ లో. 1.మెయిన్ స్కీం, 2.సెక్టార్, 3.స్కీం,4.యూనిట్ కాస్ట్ ఇవి ఏమి ఆన్లైన్లో ముందుకు వెళ్ళటం లేదు. దాంతో ఎవరి అప్లికేషన్స్ ప్రక్రియ కూడా పూర్తి అవ్వటం లేదు. అల్లూరి జిల్లాకు 32 యూనిట్స్ కేటాఇంచారు. ఇవి కూడా అరకొరే. దీనిపై జిల్లా కలెక్టర్, మైనారిటీ కార్పొరేషన్ అధికారులు స్పందించి తక్షణం సమస్య పరిష్కారం చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. సో అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి. ఇది మైనారిటీ సబ్సిడీ లోన్ల ఆన్లైన్లో పరిస్థితి.

## నేడు ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాడేరు రాక

### - అమ్మవారిని దర్శించుకోనున్న మంత్రి సంధ్యారాణి

**పాడేరు,మే12, ప్రభాతవార్త**



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ నెల 13 వ తేదీ మంగళవారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి రాష్ట్ర జాతరలో పాల్గొనేందుకు రానున్నారు.మంత్రి సంధ్యారాణి అమ్మవారిని దర్శించు కోనున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని అనంతర రోడ్డు మార్గంలో సాలూరు వెళ్లనున్నారు.మంత్రి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు పాడి ఆవుమృతి

గొలుగొండ మే 12 ప్రభాతవార్త



సోమవారం మధ్యాహ్నం నుండి ఈదురు గాలులతో కూడిన వర్షంకు పిడుగులు పడటంతో పాడి ఆవు మృతి చెందింది. ఈ ఎల్ పురం చివర్లో చేనుపాక వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు లాలం సత్యం మూర్తి చెందిన ఆవు లక్ష రూపాయలు విలువ ఉంటుందని పిడుగు పడి మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేసారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన పాడి రైతుకు పరిహారం అందించాలని అధికారులు తమకు జరిగిన నష్టం నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరుతున్నారు.

## స్తంబాలుపడి విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త

సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామం దాటిన తరువాత 11 కె.వి. విద్యుత్ లైన్ల పై తాడి చెట్లు పడటంతో స్తంబాలు పడిపోయాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రంపచోడవరం నుండి విద్యుత్ వచ్చే 33 కె. వి. సమస్య వల్ల కాకరపాడు నుండి విద్యుత్ సరఫరాను తీసుకున్నట్లు ఏ.ఇ కె. అబ్బాయిదొర తెలిపారు.

## ఉత్సవాల్లో తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

పాడేరు, మే 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు పాడేరులో జరుగుతున్న శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఉత్సవాలు జరుగుతున్నా సందర్భంలో కంటిపాటి వైశాలి 5 సం.లు అను బాలిక తప్పి పోగ బాలిక తండ్రి ఈశ్వరరావు అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న హుక్కుంపేట ఎస్.ఐ ఎల్.సురేష్ కు తెలియజేయగా సదరు ఎస్.ఐ తన సిబ్బందితో సి.సి కెమెరాలు డ్రోన్ల ద్వారా పరిశీలించి కొద్ది నిమిషాలలో అమ్మాయి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది ని ప్రశంసించారు.



## మాడుగులలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

వి.మాడుగుల మే 12, ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ జాతర మహోత్సవ సందర్భంగా మాడుగులలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. సోమవారం మాడుగుల స్థానిక హై స్కూల్ ఆట స్థలంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ



సందర్భంగా మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కలసి క్రికెట్ ఆడారు. బండారు సత్యనారాయణమూర్తి బ్యాటింగ్ చేసి ఈ టోర్నీని ప్రారంభించారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులు మాట్లాడుతూ మాడుగుల మోదకొండమ్మ ఆలయ కమిటీ మొదటి బహుమతిని 1 లక్ష 25 వేల రూపాయలును అందిస్తుందని, రెండవ బహుమతిగా 80 వేల రూపాయలు



గత కొద్ది కాలం క్రితం మరణించిన కొట్యాడ రాజా జ్ఞాపకార్థం ఆయన స్నేహితులు అందిస్తున్నట్లు ప్రకటన తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో వివిధ జట్ల మధ్య మే 12వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు క్రికెట్ కొనసాగుతుందని, జూన్ 3వ తేదీన బహుమతి ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, సర్పంచ్ ఎడ్ల కళావతి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు, జనసేన నాయకుడు రొబ్బ మహేష్, కోడా మహేష్, పాఠశాల కమిటీ చైర్మన్ జొన్నపల్లి రమేష్, వడ్డే రాజ్ కుమార్, ఢిల్లీ నానాజీ, క్రికెట్ టీంలు, మాడుగుల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలి

### - తాసిల్దారును కోరిన "కొప్పిశెట్టి "

నక్కపల్లి, ప్రభాతవార్త

ఏపీఐఐసీ భూసేకరణ భాగంగా భూములు ఇచ్చి నమండలంలో కొన్ని గ్రామాల రైతులు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపు విషయమై తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తికి కలసి చర్చించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, గింజాల శ్రీను, డి ఎల్ పురం తోపాటు ఇతర గ్రామాలలో గృహాలు నివాసం కోల్పోయిన బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని ఎమ్మార్వో నరసింహామూర్తి కి వెంకటేష్ వివరించారు. స్పందించిన తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్తానని, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తాసిల్దార్ని కలిసిన వారిలో తెలుగుదేశం నాయకులు సూరిబాబు, గరికిన సింహాద్రి, సూరిబాబు, రాజు,



కిల్లాడ శ్రీను, గోవిందు, గంగరాజు, సత్తయ్య, తాతాజి తదితరులు ఉన్నారు.

### లాలం సూరిబాబు వర్ధంతి సందర్భంగా

## రక్తదాన శిబిరం ఏర్పాటు స్ఫూర్తిదాయకం



నర్సీపట్నం, మే 12, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 1వ వార్డులో టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ లాలం సూరిబాబు మొదటి వర్ధంతిని పురస్కరించుకొని, 1,2వ వార్డుల తెలుగుదేశం పార్టీ వార్డు ఇంచార్జ్‌గానూ, తెలుగు యువత అధ్యక్షుడిగానూ సేవలందిస్తున్న లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పుట్టిన రోజులు, ఇతర కార్యక్రమాలకు అనవసర ఖర్చులు చేయకుండా, ఇటువంటి సమాజపరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశముంటుందన్నారు. ఇది ప్రతి ఒక్కరికి ఉన్న బాధ్యత" అని తెలిపారు. లాలం మురళీకృష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఒకే వార్డులో 80 మంది యువకులు పాల్గొనడం అభినందనీయమని స్పీకర్ కొనియాడారు.

## వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సామూహిక హారతులు

రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో గల శ్రీశ్రీశ్రీ భూదేవి శ్రీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు బివిఎస్ఎన్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రవితేజశర్మ సమక్షంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి 7 గం. గ్రామంలో గల మహిళలు అంతా పాల్గొని సామూహిక హారతులు అందజేసారు. ఈ సందర్భంగా గుప్త మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ లో భాగమైన సమరసత సేవా ఫౌండేషన్ గురువులలో ఒకరైన సాయిరాం గురువు ప్రోత్సాహంతో 2022 సం. సెప్టెంబర్ మాసంలో వచ్చిన పౌర్ణమి నాడు మొదలు పెట్టి నేటికీ ప్రతీ ఏడాది సామూహిక హారతులు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సామూహిక హారతుల వలన ప్రజలలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలను చేశారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ఇది ఒక మంచి ప్రయత్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అడ్డూరి వీర వెంకట సత్యనారాయణరాజు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించి కున్న కాకినాడ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం డి ఖాన్

పాడేరు,మే12, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కాకినాడ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఖాన్,వాసవీ క్లబ్ ప్రతినిధులు దోకుపర్తి అప్పలరాజు(మూర్తి), సత్యవరపు మోహన్ కుమార్, పోలీసు అధికారి పూర్ణ,నారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు.వీరి పేరిట ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైద్యరంగంలో నర్సులది కీలకమైన వృత్తి: వైద్యాధికారినీ భారతి

చింతపల్లి, మే 12, ప్రభాతవార్త



వైద్యరంగంలో నర్సులది కీలకమైన వృత్తియని స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి భారతి కొనియాడారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఏరియా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. తొలుత నర్సుల వృత్తికి గౌరవం, హుందాతాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్సు నైటింగేల్ చిత్రపటానికి వైద్యాధికారులు, నర్సులు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ ని కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అస్పత్రుల్లో చేరిన రోగులకు నర్సులు ఓర్పు, సహనంతోపాటూ అప్యాయంగా పలకరిస్తూ వైద్యం అందిస్తారన్నారు. నర్సులు సమర్థవంతంగా పనిచేస్తేనే ఆస్పత్రికి మంచి పేరు రావ డంతోపాటూ రోగులకు మెరుగైన సేవలందుతాయన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన నర్సులను వైద్యులు సత్కరించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి రుక్మిణి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, నర్సులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందాలి

చింతపల్లి, మే 12, ప్రభాతవార్త




స్వయం సహాయక సంఘాల మహిళలందరూ డిజిటల్ నైపుణ్యత సురక్షిత ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధి జరగాలని వాసవ్య మహిళా మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఒక రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చింతపల్లి మండలం నుండి సుమారుగా 20 స్వయం సహాయక సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ నైపుణ్యత సురక్షిత ఆరోగ్యం వ్యవస్థాపకత వంటి అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలన్నారు. అలాగే సంరక్షకులలో కూడా సాధికారతను పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి సభ్యులు డాక్టర్ బి స్ఫూర్తి, ప్రొఫెసర్ శ్రీమతి సునీత ప్రోగ్రాం కోఆర్డినేటర్ కౌన్సిలర్లు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు 20 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గాజువాక ఎమ్మెల్యే బర్డే వేడుకలు

అగనంపూడి, ప్రభాతవార్త



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యేపల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. అగనంపూడి సంపత వినాయక ఆలయంలో, శివాలయంలోపల్లా శ్రీనివాసరావు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు చేతుల మీదుగా రోగులకు పళ్ళు ఫలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ వరలక్ష్మి ప్రసాదు, వార్డు అధ్యక్షుడు దశంద్ర, నాయకులు కారణం సత్య రావు, బలిరెడ్డి సత్యనారాయణ,చందూ రమేష్, పలక అచ్చుతూ, కసిపల్లి శ్రీనివాసరావు, ముచ్చురాజు, కోటి, కర్రీ అప్పలరాజు, గో ల్లవిల్లి నూకరాజు, వడ్డాది శ్రీను, అప్పారావు, బాబ్జి, తలారిశీను, కోసూరు తాతారావు,టిడిపి మహిళలు, భవాని, గీత, సత్యవతి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

వి.మాడుగుల, మే 12, ప్రభాతవార్త

మాడుగులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మంజూరైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థల పరిశీలన, వసతి మరియు కోర్సులో విషయమై సంబంధిత అధికారులతో చర్చించినట్లు మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి ప్రకటన ద్వారా తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల అధికారులు మరియు మండల నాయకులతో చర్చించామని త్వరలోనే మాడుగులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, జెర్రిపోతుల సూర్యనారాయణ, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

గొలుగొండ మే 12 ప్రభాతవార్త



అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆమె సేవలను కొనియాడారు. సేవలో నర్సుల ప్రాముఖ్యత ఎంతో ఉందని విభాగాల్లో రోగులకు సేవలు అందించి వారు ఆరోగ్య ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్నారని అన్నారు. ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో అన్ని అన్ని అత్యవసర విభాగాలు సాధారణ సేవలో నర్సులు ముందుండి రోగులకు భరోసా కల్పిస్తారని అన్నారు. అనంతరం కేకు ఏర్పాటు చేసి మరి నర్సుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు నాగమణి, ప్రసన్న, పద్మ, రత్నం, అనూష,రమణి,ప్రయాంక తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతులకు నగదు, దాన గిన్నెలు అందజేత

కసింకోట, మే 12, ప్రభాతవార్త



మండలంలోని తాళ్ళపాలెం పాల ఉత్పత్తి దారుల సంస్థ నందు గల 202425 సం.లో సుఖీభవ కార్డులు కలిగిన 145 మంది పాడి రైతులకు విశాఖ డెయిరీ ద్వారా దాణా గిన్నెలు పంపిణీ కార్యక్రమాన్ని యలమంచిలి యూనిట్ ఆఫీసర్ ఎఫ్ ఓ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఈ మధ్య కాలంలో గ్రూపు ఇన్స్యూరెన్స్ పథకం లో ఉండి మరణించి న కర్రి గోవిం దతోరం చిన్నాయుడు వారి కుటుంబ సభ్యుల నామిని లకు 1.00.000/ చొప్పున మొత్తం 2,00,000/ రూ. అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గుమ్మిడి నారాయణ రావు, ఏరియా సూపర్ వైజర్ కాయల సత్యనారాయణ, వేతన కార్యదర్శి విరోతుల శ్రీను ,పాలక వర్గ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్ పై దౌర్జన్యం చేసిన స్టాప్ నర్సును వెంటనే సస్పెండ్ చేయాలి: సిఐటియు

రోలుగుంట, మే 12, ప్రభాతవార్త

అనకాపల్లిలో ఎన్టీఆర్ హాస్పిటల్ లో ఆశ వర్కర్ దౌర్జన్యం చేసిన స్టాఫ్ నర్స్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు నాయకులు ఈ రెల్లి చిరంజీవి రోలుగుంట మండల కేంద్రంలో ఆశ వర్కర్ తో కలిపి నిరసన తెలియజేశారు సందర్భంగా మాట్లాడుతూ కసింకోట పిఎస్సి చెందిన మాధవి అనే ఆశ వర్కర్లు నిన్న అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి ఓ మహిళను డెలివేర్ డేటు ఇవ్వడంతో హాస్పిటల్ తీసుకొని వెళ్లడం జరిగింది. డెలివరీ సమయంలో ఆస్పత్రిలో ఉండగా స్టాప్ నర్సు సరళ అనే స్టాప్ నర్స్ మాదిగనే ఆశ వర్కర్ పై దౌర్జన్యం దౌర్జన్యం చేసిందని అన్నారు సరళ అనే స్టాఫ్ నర్స్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మనీ సత్య జగదా ఇతర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## పాత్రికేయులు హర్షం.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకత్వంలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకమైన బాధ్యతలు నిర్వహిస్తూ, (ఐజేయు) జాతీయ నాయకులు ఆలపాటి సురేష్ కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించడం పట్ల అనకాపల్లి జిల్లా (ఏపీయూడబ్ల్యూజే) నాయకత్వంతోపాటు ఎలక్ట్రానిక్ మీడియా నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు జంక్షన్ వద్ద సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్ధిల్లాలి ఏపీయూడబ్ల్యూజే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చందర్రావు, సీనియర్ పాత్రికేయులు ,ప్రెస్ క్లబ్ గౌర అధ్యక్షులు సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బివివి సత్యనారాయణ, మాజీ కార్యదర్శి సేనాపతి లోవరాజు, కార్యవర్గ సభ్యులు జి .రాజు, కొలనాటి తాతాజీ ,తోటరాజు, ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురం దాసు అప్పలరాజు, ఎలమంచిలి చంద్రరావు తోపాటు పలువురు ఉన్నారు.

## పెన్షన్ విధుల నుంచి తప్పించండి

### : అంగన్వాడి కార్యకర్తలు వినతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రతినెల పెన్షన్ పంపిణీ చేసే విధుల నుంచి తప్పించాలని కోరుతూ ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి నాయకత్వంలో అంగన్వాడీ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ప్రతినెల అదనంగా ఈ పనులు భారం ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎండిఓ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులకు సంబంధించిన ప్రతినెల డేటా ప్రభుత్వానికి పూర్తి వివరాలతో పంపించాలని మరోపక్క మిగతా పనులు ఉండడం కారణంగా ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టి తీసుకెళ్లారు. ఇదే కాకుండా పెన్షన్ల డబ్బులు పంపిణీ కూడా ఉండడం వలన పని భారం పెరిగిపోతుందని తక్షణమే తొలగించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి తెలియజేస్తానని ఎండిఓ హామీ ఇచ్చారు. వారితోపాటు సంఘ నాయకురాలు జయమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు ఉన్నారు.

# కోనలో వైభవంగా నృసింహుని తిరుకళ్యాణమహోత్సవం

## పట్టువస్త్రాలను సమర్పించిన టిటిడి దేవస్థానం



**రాపూరు (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 9 గంటలకు స్వామి ఆరి ఆస్థానమండపంలో పల్లకిలో స్వామి,అమ్మవార్లను వుంచి ఉభయ కర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి,వారిని ఉభయ దేవేరులతో పల్లకీలో తీసుకోని వచ్చి స్వామి వారి కళ్యాణ మండపంలో వుంచారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామి వారికి కళ్యాణ తలంబ్రాలను ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,ఆలయ సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు ఆందజేశారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు వేమంత్రోచ్ఛ రణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ విశిష్టతను,స్వామి,అమ్మ వారి గోత్రాలను, గుంటూరుకు చెందిన పుల్లాభట్ల వెంకటేశ్వర్లు చక్కగా భక్తులకు ఆర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతం స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, సింధు దంపతులు, సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,దేవాదాయ శాఖ ఇఒ నూతలపాటి శ్రీధర్ నాయుడు,

గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హాజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహ రావు,పెమ్మసాని సుగుణమ్మ,మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు,దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు వున్నారు.



## డివైడర్‌ను ఢీకొట్టిన ఆర్టీసి బస్సు 30 మందికి గాయాలు

**చంద్రగిరి, మే 12 ప్రభాతవార్త:** రక్తదాహం తీరని జాతీయ రహదారిపై అర్ధరాత్రి వేళ క్షణ కాలం డ్రైవర్ కునుకు తీశాడేమో వేగంగా డివైడర్‌ను ఢీ కొట్టడంతో 30 మంది తీవ్ర గాయాలపాల య్యారు. తిరుమల డిపో ఆర్టీసి బస్సు తిరువణ్ణామలై నుండి తిరుమలకు వస్తుండగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని అగరాల వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. డివైడర్‌ను ఢీకొట్టిన ధాటికి బస్సు ముందు భాగం ఛిద్రమైంది. అదృష్టవశాత్తు డ్రైవర్, కండక్టర్ సహా ప్రయాణికులు ప్రాణాపాయ స్థితి నుండి గాయాలతో బయటపడ్డారు. ఆదివారం రాత్రి 12.30 గంటల సమయంలో ప్రమాదం జరగడంతో సిఐ సుబ్బరామిరెడ్డి తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనాల ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ రాజారెడ్డిపై కేసు నమోదు చేశారు. పోలీసులు ప్రమాదానికి గురైన బస్సును క్రేన్ సాయంతో తొలగించారు.

# యుద్ధం ఉద్రిక్తతల ఎఫెక్ట్ !

## వేసవి సెలవుల్లోనూ తిరుమలలో మోస్తరుగా భక్తులు

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ -పాక్ మధ్య మొన్నటివరకు నెలకొన్న ఉద్రిక్త యుద్ధ పరిస్థితులు...రాష్ట్రవ్యాప్తంగా భద్రతా పరంగా పటిష్ట తనిఖీలతో కలియుగవైకుంఠం తిరుమలకు వేసవిసెలవుల్లోనూ భక్తుల సంఖ్య మోస్తరుగానే ఉంది. వేసవిసెలవులు నేపథ్యంలో కొండపై భక్తుల సంఖ్య అనూహ్యంగా రద్దీగా కనిపిస్తుంది. అందునా సామాన్యభక్తులకు దేవదేవుని దర్శనం సులభంగా తక్కువ సమయంలో చేయించేందుకు మే 1వతేదీ నుండి జులై 15వతేదీ వరకు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడం, సిఫార్సులేఖలు నిలుపుదలతో తిరుమలకు వచ్చే పలుకుబడి కలిగిన, డబ్బున్న ధనవంతుల భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఇందుకు తార్కాణంగా గత ఏప్రిల్ నెలలో వేసవిసెలవులు ఆరంభంలో దేశం నలుమూలల నుండి రెండువారాలు భారీగా భక్తులు తిరుమలకు రావడం, ఏకంగా సర్వదర్శనానికి 20నుండి 24గంటల సమయం కేటాయించారు. అలాంటిది ఒక్కసారిగా మేనెల 1వతేదీ నుండి తిరుమలలో భక్తుల సంఖ్య తగ్గింది. మేనెల 1వతేదీ 57,863మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకున్నారు. 2వతేదీ 74,344మంది, 3న 84,113మంది, 4న 83,380, 5న 65,095, 6వతేదీ 69,214మంది, 7న 71,001, 8న 64,850, 9వతేదీ 68,213మంది భక్తులు, 10న శనివారం రోజు 85,078మంది, 11వతేదీ ఆదివారం 80,43మంది ఇలా వరుసగా 70వేలమందికి తగ్గకుండా దర్శనం చేసుకోగలిగారు. ఈ సంఖ్యను బట్టి కొండపై వేసవిసెలవుల్లోనూ సాధారణ రోజుల్లాగే మోస్తరుగానే భక్తులు వస్తున్నారనేది తెలుస్తుంది. కాగా సోమవారం సాయంత్రం 6గంటల వరకు 47వేలమంది భక్తులు మహాలఘులోనే శ్రీవారిని దర్శించుకున్నారు. ఇలా ఉండగా ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక దర్శనాల టిక్కెట్లు 25వేలు, ఆర్జితసేవలు 5వేలు,,ప్రత్యేక దర్శనాలు 2వేలు, ఆఫ్‌లైన్‌లో 20వేల వరకు ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులు అందుకుని దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. ఇక ప్రోటోకాల్ దర్శనాలు 2వేలమంది వరకు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ఆన్‌లైన్‌లో రోజువారీగా 500 టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు, తిరుమలలో 800టిక్కెట్లు జారీఅవుతున్నాయి. ఈ టిక్కెట్లు అందుకున్న భక్తులు నేరుగా నిర్దేశిత సమయానికి వైకుంఠమ్ 1 క్యూలైన్లో ఆలయంలోనికి చేరుకుంటే కేవలంనాలుగుగంటల్లోనే ఏడుకొండల వెంకన్న దర్శనం జరుగుతుంది. పాక్‌లో ఉద్రిక్తలతో తీవ్రవాదులు భయంతో కూడా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య కొంతవరకు తగ్గిందనేది తెలుస్తోంది. మొత్తంమీద వేసవిసెలవులు తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. వచ్చిన సామాన్యభక్తులకు గదులు కూడా సులభంగానే కేటాయిస్తున్నారు.

# నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యం

## డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్



ఉత్తమ సేవా అవార్డు అందుకున్న పిఠాపురం నర్సింగ్ సిబ్బందితో తన క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** దేవతలు ఎక్కడో ఉండరని,మన కళ్ళెదుటే ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.అత్యవసర సమయాల్లో తమ ప్రాణాలకు తెగించి ఎందరికో ఊపిరిపోసే నర్సు అమ్మలను మించి దేవతలు ఎవ్వరుంటారన్నారు. కరోనా సమయంలో ఎంత మంది నర్సులు ప్రాణాపాయస్దితిలో ఉన్నవారికి సేవలందించారో మనం ఎప్పటికి మరవలేమన్నారు.అత్యాంత ఆందోళనకరమైన స్దితిలో రోడ్డు ప్రమాద క్షతగాత్రులు వచ్చినప్పుడు నర్సులు చేసే సేవలు తలుచుకుంటే ఎంతో ఆశ్చర్యం వేస్తుందంటూ పవన్ భావోద్వేగానికి గురయ్యారు.వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని పవన్‌కళ్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్పూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు.నిస్వార్ధంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు.నర్సుల చేతి స్పర్శ కూడ రోగిలో మానసిక స్థైర్యంతో పాటు సాంత్వన కల్గిస్తుందని తెలిపారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు భేటీ అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు.

# వివాహితుల జనాభాలో ఏపి దేశంలోనే నం.1

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని సామాజికంశాలకు సంబంధించి వ్యత్యాసాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ మేరకు ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించింది. ఒకవైపు వివాహం అయిన జనాభాలో దేశంలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం మరోవైపు వితంతు/విడాకులు తీసుకున్న/ విడిగా ఉంటున్న వారిలో మూడోస్థానం లో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ పురుషులు వివాహాల్లోనే కాకుండా వితంతు విడాకులు విడిగా ఉంటున్న వారి విభాగంలోనూ దేశంలో మొదటిస్థానంలో ఉన్నారు. మరోవైపు వివాహం అయిన మహిళల్లో అత్యధికంగా కేరళ , హిమాచల్‌ప్రదేశ్ తర్వాత మూడో స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ అతివలు వితంతు విడాకులు విడిగా ఉంటున్న వారి విభాగంలో నాలుగోస్థానంలో ఉన్నారు. కేంద్రంతాజాగా విడుదల చేసిన శాంపిల్ రిజిష్ట్రేషన్ సిస్టం నివేదిక ఈ వివరాలను తెలియజేస్తోంది. దీని ప్రకారం పెళ్లయిన వారిలో ఆంధ్రప్రదేశ్‌ది దేశంలో మొదటి స్థానం కాగా బిహార్ చివరి స్థానంలో నిలిచింది. జాతీయస్థాయిలో పెళ్లికానివారు 51.2% పెళ్లయినవారు 45.5% వితంతు/ విడాకులు/విడిగా ఉంటున్న వారు 3.3% మంది ఉన్నారు.

# రెమ్యూనరేషన్ కోసం టీచర్లు ఎదురుచూపులు!

## సొంత డబ్బుతో ప్యాకింగ్ మెటీరియల్ కొనుగోలు చేసిన వైనం - తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త** పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ విధులు ముగిసిన వెంటనే చెల్లించాల్సిన రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను నేటికీ చెల్లించకపోవడం విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.పదో తరగతి పరీక్షలు ఫలితాలు వచ్చాయి...వచ్చే వారం నుండి సప్లిమెంటరీ పరీక్షలు కూడా ప్రారంభం కానున్నాయి. అయినా కూడా చెల్లించకపోవడంతో విద్యాశాఖపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల విధులకు అనంతపురం జిల్లాలో దాదాపు 1700 మంది ఇన్విజిలేటర్లు (ఉపాధ్యాయులు), దాదాపు 300 మంది సీఎస్, డీవో (హెచ్‌ఎం-ఉపాధ్యాయులు) హాజరైయ్యారు. వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు టిఏ, డిఏ చెల్లించాల్సి వుంది. అదే విధంగా ఏప్రిల్ 3 నుండి 9వ తేదీ వరకు స్పాట్ వాల్యూషన్ (జవాబు పత్రాలు దిద్దడం) జరిగింది. ఈ విధులకు హాజరైన వందలాది మంది ఏఈ,సీఈలు (ఉపాధ్యాయులు)లకు రెమ్యూనరేషన్‌తో పాటు టిఏ, డిఏ కూడా చెల్లించాల్సి వుంది. అలాగే స్పెషల్ అసిస్టెంట్లకు కూడా రెమ్యూనరేషన్ చెల్లించాల్సి వుంది. ఇలా రెమ్యూనరేషన్, టిఏ, డిఏలు చెల్లించడానికి దాదాపు రూ.70 నుండి 80 లక్షలు చెల్లించాల్సి వుంది. ప్రతి ఎడాది పరీక్షలకు ముందుగానే మంజూరు చేయాల్సిన నిధులను ఉన్నతాధికారులు సకాలంలో మంజూరు చేయకపోవడంతో పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ ముగిసి ఇప్పటికీ నెల అవుతోంది. ఫలితాలు కూడా విడుదల అయ్యాయి. ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు కూడా జరుగుతున్నాయి. అయినా కూడా నేటికీ రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను చెల్లించకపోవడంతో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు.

అంతే కాకుండా పరీక్షల విధుల్లో ప్యాకింగ్ మెటీరియల్‌ను కూడా సీఎస్, డీవోలు సొంత డబ్బుతో కొనుగోలు చేయడం గమనార్హం. అంతే కాకుండా 2023-24లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను కూడా ఇంత వరకు చెల్లించలేదని ఉపాధ్యాయ సంఘాలు వాపోతున్నాయి.

## దివ్యాంగునికి గంటలోనే ట్రై సైకిల్ పంపిణీ - కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** దివ్యాంగుని వద్దకే వెళ్ళి సమస్యను ఆలకించి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గంటలోపే అమలుచేసి దివ్యాంగుని కోరికను నెరవేర్చి మానవత్వాన్ని చాటుకున్న జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో అనుకోని సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ఉండాలి అనే అంశంపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ముగించుకుని తిరువూరు పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చూపులు తనవైపు దీనంగా చూస్తున్న దివ్యాంగునిపై పడ్డాయి. ఆయనకు రెండు కాళ్లు పనిచేసే స్థితిలో లేవు. కలెక్టర్ వద్దకు నేరుగా వచ్చి సమస్యనూ చెప్పుకోలేని దీనస్థితి .దీంతో కలెక్టరే స్వయంగా దివ్యాంగుడు కూర్చున్న చోటికి వెళ్లారు. మోకాళ్లపై కూర్చున్నారు. ఆశగా చూస్తున్న దివ్యాంగుడిని చిరునవ్వుతో పలకరించి ఎక్కడి నుంచి వాచ్చరు. ఏమిటి పరిస్థితి ఎందుకోసం వచ్చారు అని అడిగారు. కలెక్టర్ ప్రశ్నలు విన్న దివ్యాంగుడు కన్నీటి పర్యంతమయ్యాడు. విజయవాడ పటమట 10వ డివిజన్‌కు చెందిన గద్దె తంబి తన చేతిలో ఉన్న ఆదార్ కార్డు తన వికలాంగత్వాన్ని నిర్ధారణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఇచ్చిన ధ్రువీకరణ పత్రం కలెక్టర్‌కు చూపిస్తూ తనకు ఉపాధి ఏమీ లేదని నడవలేని స్థితిలో ఉన్నానని తనకు ట్రైసైకిల్ సమకూరిస్తే దాంతో జీవిస్తానని కలెక్టర్ డా.జి.లక్ష్మీశను అభ్యర్థించారు. కలెక్టర్ ఆ వికలాంగుడు ఇచ్చిన పత్రాలను పరిశీలించి తప్పకుండా సమస్యలు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు.

# ప్రపంచగతిని మార్చిన ధర్మం బౌద్ధం

## బుద్ధ జయంతి సభలో మండలి బుద్ధప్రసాద్



ధమ్మవసి తీయగూర సోతా రామం, రచించిన గౌతమ బుద్ధ నృత్యరూపకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్.గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచగతిని మార్చిన ధర్మం బౌద్ధమార్గమని అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఒక సంతుష్టమై జీవనగతి కోసం గౌతమ బుద్ధుడు సాగించిన అన్వేషణ,భిన్న మనో ఆవిష్కరణలకు తావిచ్చిందన్నారు.సమాజం పట్ల.పరస్పర సంఘ జీవనం,శాంతి, హేతుబద్ధ ఆలోచనకు దారి తీసిందన్నారు.సోమవారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం లోని బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి, భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శయన బుద్ధ ప్రాజెక్ట ప్రాంగణంలో బుద్ధ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సభ అధ్యక్షత వహించిన మండలి మాట్లాడుతూ అందరికీ 2,569 వ బుద్ధ జయంతి శుభాకాంక్షలు తెలుపు తున్నానన్నారు. బోధి వృక్షం నీడన తపోదీక్ష ద్వారా తన హృదయంలో వెలిగిన జ్ఞానజ్యోతి కాంతుల్ని ప్రపంచానికి పంచాలని సత్సంకల్పంతో ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించిన గౌతమ బుద్ధుని జన్మ దినం వైశాఖ పౌర్ణమి అని, బుద్ధుని జననం, బోధి ప్రాప్తి, మహాపరి నిర్వాణం అన్ని ఈ పౌర్ణమి నాడే సంభవించాయన్నారు. ఇదివరకు 2017 లో బుద్ధ జయంతి ఉత్సవాలను ఘంటసాల లో ఘనంగా నిర్వహించామన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కనక మేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మరుగున పడిన రాష్ట్ర రాజధాని అమరావతికి పూర్వ వైభవం తీసుకుని వస్తున్న విధంగానే రాష్ట్ర ప్రభుత్వం బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల ఘన చరిత్రను ప్రాచుర్యం కల్పించే ప్రాజెక్టు చేపట్టడం సంతోష దాయకమన్నారు.బౌద్ధ సాహితీ చారిత్రిక సదస్సులో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసారు.

ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలకు పూర్వవైభవం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఇనుప వ్యర్థాలతో జైహింద్ చక్ర

## రూప శిల్పి విజయవాడ శ్రీనివాస్ వడకండ్ల

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇనుప వ్యర్థాలతో అర్థం ఇస్తూ విజయవాడకు చెందిన ప్రముఖ కళాకారుడు శ్రీనివాస్ వడకండ్ల తయారు చేసిన జైహింద్ చక్ర శిల్పం దేశ రాజధాని ఢిల్లీలో కొలువుతీరింది. నేషనల్ ఇంటిగ్రిటీ స్ఫూర్తితో రూపొందించిన ఈ శిల్పాన్ని పార్లమెంట్‌కు వెళ్ళే దారిలో రఫీ మార్గ్ చౌరస్తాలో ఇటీవల నెలకొల్పారు. శ్రీనివాస్,ఈ శిల్పం కోసం 1.5 టన్నుల ఆటోమొబైల్ ఇనుప వ్యర్థాలను వినియోగించారు. నెవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎల్‌సిఐఎల్) అధ్వర్యంలో 10 అడుగుల ఎత్తు,వెడల్పు ఉన్న ఈ శిల్పాన్ని రూపొందించారు.??మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.శిల్పిని అభినందించారు. మన్ కీ బాత్ 75వ ఎపిసోడ్‌లో శ్రీనివాస్ కళాఖండాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. తాజాగా కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖకు చెందిన నెవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ఎల్‌సిఐఎల్) ఆధ్వర్యంలో ఈ శిల్పాన్ని తయారు చేశారు. స్వచ్ఛతాహీ సేవా క్యాంపైన్ 4.0లో భాగంగా దీనిని రూపొందించారు. జాతీయ పతాకం స్ఫూర్తితో ఈ కళాఖండాన్ని తయారు చేశారు. జాతీయ సమగ్రత, సాంస్కృతిక వైవిధ్యం కలగలిసేలా భారతీయ సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను ప్రతిబింబించేలా దీనికి రూపకల్పన చేశారు. 1.5 టన్నుల ఇనుప వ్యర్థాల వినియోగం: పదడుగుల ఎత్తు, వెడల్పుతో తయారుచేసిన ఈ శిల్పం కోసం 1.5 టన్నుల ఆటోమొబైల్ ఇనుప వ్యర్థాలను వినియోగించారు. పైపులు, చిన్న ట్యాంకులు, నట్లు, బోల్టులు, క్లచ్‌ప్లేట్లు, బేరింగ్స్ ఇలాంటి వాటన్నింటినీ వినియోగించారు. బొగ్గు గనుల్లో వినియోగించే వాహనాల నుంచి పనికిరాకుండా పక్కన పడేసిన వ్యర్థాలతోనే దీనిని పూర్తిగా తయారుచేశారు. తమిళనాడులోని కడలూరులో ఉన్న ఎన్ఎల్‌సిఐఎల్ ప్రాంగణంలో మూడు వారాలు ఉండి ఈ శిల్పాన్ని శ్రీనివాస్ తన బృందంతో కలిసి తయారుచేశారు. అనంతరం దీనిని ఢిల్లీకి తీసుకెళ్లి రఫీ మార్గ్ చౌరస్తాలో నెలకొల్పారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

**నెల్లూరు క్రైమ్, మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. నార్త్ ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు కోవూరు పట్టణ పరిధిలోని చుండుగుంట ప్రాంతానికి చెందిన నల్లబోతు సాయి వెంకట ప్రతాప్ (26) నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసు న్నారు. సోమవారం విధుల్లో చేరేందుకు తన స్కూటీపై ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ వంతెన పై వెళుతుండగా వెనక నుండి వచ్చిన ట్రాక్టర్ అతివేగంతో వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ ట్రాలీ స్కూటీని ఢీకొనింది. కింద పడిపోయిన ప్రతాప్ ట్రాలీ చక్రాల కింద చిక్కుకుపోయాడు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో వెళుతుండడంతో చక్రాల కింద నలిగిన ప్రతాప్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ట్రాక్టర్ వదిలి డ్రైవర్ పరారయ్యాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు నార్త్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కన్నుల పండుగగా వేదాద్రి యోగానంద శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**జగ్గయ్యపేట, మే 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో వేంచేసివున్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి గం.12లకు కన్నుల పండుగగా జరిగింది. దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరపున కెసిపి సిమెంట్స్ ఏజీఎం రామ్‌ప్రసాదు ఆధ్వర్యంలో శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తులను తన్మయులను చేసింది. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొని సేవించారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన పరిమళ పుష్పాలాకృతమై శోభిల్లు కళ్యాణ మండపంలో శ్రీభూనీళ రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సహిత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవాన్ని పరాంకుశం వాసుదేవా చార్యుల యాజ్ఞికంలో దేవస్థాన అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణానంతరం తెల్లవారుఝామున స్వామివారికి గరుడసేవ, చలువ-చక్రపవాహన సేవలు నిర్వహించారు. తిరుపతి దేవాదాయశాఖ మల్టీజోన్-2 ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు, శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు, కెసిపి లిమిటెడ్ ఫ్యాక్టరీ వారు పులిహోర, చక్రపొంగలి, మహాజన అన్నదానం, దేవస్థానంలో విద్యుదీపాలంకరణ, కళ్యాణ మండప అలంకరణ నిర్వహించి స్వామివారికి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు, పుష్పాలు, పూల మాలలు సమర్పించారు. రామ్‌కో సిమెంట్స్ వారు అత్యవసర వైద్య సదుపాయాలు, ఉచిత మందుల పంపిణీ శిబిరం నిర్వహించారు. సోమవారం రాత్రి తెప్పోత్సవం నిర్వహించారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

**సంగం (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతైయ్యారు.విషయం తెలిసి సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ తమ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ఇద్దరు చిన్నారులు కోవూరు మండలం చిన్నపడుగుపాడు ఎన్‌టిఎస్ సమీపంలో నివాసం ఉంటున్న బందా గోవిందయ్య, శేషమ్మ, బెలుదారి పనిచేస్తు జీవనం సాగిస్తు కుమారులను చదించుకుంటున్నారు. ఈ ఇద్దరు పిల్లలు అమ్మమ్మవాళ్ళ ఊరు అయిన సంగంకు వెళ్ళి గల్లంతైయ్యారు. పెద్ద కుమారుడు వెంకట చందు 10 వ తరగతికి వస్తాడు. చిన్నకొడుకు వెంకట నందకిషోర్ 8 వ తరగతికి వస్తాడని బంధువులు తెలిపారు.

# వీర జవాన్ మురళి నాయక్ కోసం పాట పాడుతా

## - ప్రముఖ సింగర్ మంగ్లీ

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశము, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ త్యాగాలు వెలకట్టలేనివి అని, దేశ సరిహద్దుల్లో దేశం కోసం సైనికులు ఎంతో శ్రమిస్తూ త్యాగాలు కూడా చేస్తున్నారని, దేశం కోసం తన ప్రాణాల్ని పనంగా పెట్టిన మురళి నాయక్ త్యాగాలు గుర్తుచేస్తూ ఒక పాట కూడా పాడుతానని ప్రముఖ సింగర్ మంగ్లీ వెల్లడి పేర్కొన్నారు. సోమవారం మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించడానికి ప్రముఖ సింగర్ హైదరాబాద్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లిగ్రామానికి విచ్చేసి మురళీనాయక్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి నివాళులు అర్పించి, మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న ప్రముఖ సింగర్ మంగ్లీ మాట్లాడుతూ.. ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయం.. ఒక రకంగా చాలా గర్వంగా కూడా ఉందన్నారు. జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగం దేశంగర్వించ తగ్గ విషయం అన్నారు. భారతదేశం మొత్తం కల్లి తాండా వైపు చూస్తోందన్నారు. మురళీనాయక్ వీర మరణం ఊరికి గొప్ప పేరు తెచ్చి పెట్టిందన్నారు. మురళీనాయక్ నాడు ఈ అమ్మకు మాత్రమే కొడుకు నేడు దేశంలోని ప్రతి మహిళకు ఒక కొడుకుగా నిలిచాడన్నారు. ప్రతి మహిళ నుదుటిన సింధూరం ధరించే సమయంలో మురళీనాయక్‌ను తలుచుకునే విధంగా ఆయన సింధూర్ ఆపరేషన్‌లో వీర మరణం పొందారన్నారు. ప్రభుత్వం మురళీనాయక్ కుటుంబం పట్ల భరోసాగా నిలవడం గొప్ప విషయమన్నారు.

# భారత్ సైన్యానికి రూ.3.15లక్షలు విరాళం



**తిరుపతి,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా దేశంకోసం ప్రాణాలు త్యాగంచేసిన వీరసైనికులకు మద్దతుగా ఇండియన్ ఆర్మీకి తిరుపతి ఆటోమొబైల్స్ అసోసియేషన్ విరాళం ప్రకటించింది. 3.15లక్షల రూపాలయు డిడిని విరాళంగా హోండా మోటార్స్ అదినేత పృధ్వీరెడ్డి పలువురు ఆటోమొబైల్స్ డీలర్లు సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు ఈ డిడిని అందజేశారు. దేశం కోసం నిరంతరం పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలచిన డీలర్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ చంద్ర శివయ్య వర్ధంతి

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు అమరుడుకామ్రేడ్ చంద్ర శ్రీమన్నారాయణ 17వ వర్ధంతి సభను ఆయన స్వగ్రామమైన కమ్మవారిపాలెం గ్రామంలో జిల్లా నాయకుడు కోట్యా నాయక్ అధ్యక్షతన జరిగింది. ముందుగా అమర స్తూపం వద్ద ఎర్రజెండాను ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు ఆవిష్కరించి నివాళులు అర్పించారు. తరువాత కామ్రేడ్ చంద్ర శివయ్య చిత్రపటానికి ఆయన కుమారుడు, ఆయన సోదరులు గ్రామ సర్పంచి రైతు కూలీ సంఘ నాయకులు బంధువులు అభిమానులు పూలదండలతో ఘనంగా నివాళులర్పించారు. తర్వాత జరిగిన సభలో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం తమ పంటలకు మద్దతు ధరలు కూడా లేక తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని అలాగే నిరుద్యోగం తాండవిస్తున్నదని ధరలు పెరిగి సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని మహిళలు దళితులు మైనార్టీ ప్రజలు తమ మనుగడ కరువై బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని అన్నారు. దాదాపు ఇవే సమస్యలతో అటు పాకిస్థాన్‌లో కూడా ప్రజలు ఎదర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటికీ కారణం ఉభయ దేశాల వ్యవసాయ రంగంపై పూర్తిస్థాయిలో సామ్రాజ్యవాద బహుళ జాతికంపెనీలు పట్టు సంపాదించడమేనని అన్నారు. అంతేకాక భూములు, గనులు సముద్ర తీరం మొత్తం సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలు అప్పజెప్పడం కోసం భారత ప్రభుత్వం చట్టాలు చేసిందని ఆయా ప్రాంతాల్లో నివసించే రైతాంగాన్ని గిరిజన ప్రజలను ఆయా భూముల నుంచి అడవుల నుంచి ఖాళీ చేయిం చేందుకు వాళ్ళ మధ్య గొడవలు సృష్టించారన్నారు.

13-5P g7exHMNWJQE.qxd:13-5P g7exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1



# తెలుగుదేశం పార్టీలో రాజుకున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ చిచ్చు

**జగ్గయ్యపేట, మే 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ స్థాయిని మరిచి ఇచ్చిన హామీకి తిలోదకాలిచ్చి ఆప్కాబ్ ఛైర్మన్ పదవిని కల్పించకుండా అవమానపర్చారంటూ టిడిపి నియోజకవర్గ నాయకులు, శ్రేణులు మండిపడుతున్నారు. గతంలో ఎక్సైజ్‌శాఖ మంత్రిగా పనిచేసిన రఘురామ్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో విశేష పరిశ్రమచేసి పార్టీని జిల్లాలో జైత్రయాత్ర చేసే విధంగా సమన్వయంచేసి నాయకత్వ పటిమతో చేసిన పరిశ్రమకు, కృషికి గుర్తింపు లేకుండా కేవలం కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ పదవిని పార్టీ అధిష్టానం కల్పించి సముచిత స్థానం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందంటూ పార్టీ నేతలు తిరుగుబాటు స్వరం పెంచారు.

ఆప్కాబ్ ఛైర్మన్ పదవిని కల్పిస్తామని చెప్తూ కెడిసిసి ఛైర్మన్ పదవికి నియామకంచేసి తుదకు ఆప్కాబ్ ఛైర్మన్ పదవిని వేరొకరిని నియమించటాన్ని కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కెడిసిసి ఛైర్మన్ పదవి నియామకం జరిపే రోజునే ఆప్కాబ్ ఛైర్మన్ పదవి కల్పిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే ఇది అమలుకాకపోవటంతో కార్యకర్తలు మండిపడుతున్నారు. కాగా సోమవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వకుంటే పార్టీ మనుగడ కష్టమవుతుందని అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు పునరాలోచన చేయాలని నియోజకవర్గ ముఖ్యనాయకులు విజ్ఞప్తిచేశారు. 1995లో టిడిపి సంక్షోభంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు తోడు నిలిచి నాటి నుండి నేటి వరకు పార్టీ శ్రేయస్సుకోసం అనేక త్యాగాలు చేసిన జెంటిల్‌మెన్‌కు రాష్ట్రస్థాయి పదవి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయటం తగదని నిరసన వ్యక్తంచేశారు.

నిర్ణయం మార్చుకోకుంటే తామంతా తమ పదవులు వదులుకోడాన్కి సిద్ధంగా ఉన్నామని అల్టీమేటం జారీచేశారు. సమావేశంలో పార్టీ నేతలు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి, మే 12, ప్రభాతవార్త

అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ సోమవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ఇఒ వికె శీనా నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రపఠనాల నడుమ వివిధ రకాల వేషధారణలైన భూత, ప్రేత, పిశాచ, గజకర్ణ, గోకర్ణ వేషధారణలతో, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, భక్తీ గీతాలాపనలతో శ్రీ స్వామి అమ్మవార్ల ప్రదక్షణకు ముందుగా సాగుతూ తిరిగి ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. దారిపొడవునా శ్రీ స్వామి అమ్మవార్ల రథానికి ముందు భక్తులు మోకరిల్లి అనుగ్రహం అందుకున్నారు.

– మే 14న హుండీ లెక్కింపు:
దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 14న బుధవారం నాడు లెక్కిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు.

– దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ:
దుర్గమ్మవారి దర్శనానికి వైశాఖ పౌర్ణమి సందర్భంగా సోమవారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన దర్శనమయ్యేలా ఇఒ వికె శీనా నాయక్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు వేసవి తాపం ఉపశమానికి మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గమ్మవారిని నూతన వధూవరులు కూడా దర్శించుకోగా వారికి దర్శన ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేశారు. – దుర్గమ్మవారి సేవలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు : దుర్గమ్మవారిని సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు వి రామచందర్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన ఇఒ దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



వి రామచందర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## భూభారతి పైలట్ మండలాల్లో స్పీడ్‌గా పరిష్కారమతున్న భూసమస్యలు

### జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :భూ భారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మద్దూర్, లింగంపేట, వెంకటాపూర్, నెలకొండపల్లి 4మండలాల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూభారతి అమలుపై సోమవారం ములుగు, కామారెడ్డి, ఖమ్మం, నారాయణపేట జిల్లాకలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి మార్గం సులు వైందన్నారు. రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూకార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారంలభిస్తుందని ,ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు లేకుండా వారి భూ సమస్యలను పరిష్కారం చూపిస్తారన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాల్సి వస్తే లోతుగా, క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవావాలని. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. సోమవారం నుంచి తహశీల్దార్లకు ఆన్‌లైన్ నమోదు సౌకర్యం కల్పించామని 4 జిల్లాల పరిధిలో వచ్చిన దరఖాస్తులు, ప్రధాన సమస్యలపై చర్చించి నెలాఖరు కల్లా ఒక పరిష్కారానికి రావాలన్నారు. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన నైపుణ్యవంతులైన సిబ్బందిని పంపించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలోకూడా ఎప్పటికప్పుడు అర్హుల జాబితాలను ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు పంపించి ఆమోదం తీసుకోవాలని, వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలన్నారు. సమావేశంలో సిసిఎల్‌ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మకరంద్ నాలుగు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### త్రిసభ్య కమిటీకి రాష్ట్ర ఉద్యోగ సంఘాల జెఏసి ఛైర్మన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ సంఘాల ఛైర్మన్ లచ్చి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రీ మెన్ ఆఫీసర్స్ కమిటీ ముందు హాజరై ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం(సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ (ఓపిఎస్) పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, 317 జివో ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలన్నారు. వీటితో పాటు జేఏసీ భాగస్వామ్య సంఘాలఉద్యోగుల ప్రత్యేక సమస్యల పట్ల ఆయా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించి కమిటీ ప్రభుత్వం తో చర్చించి పరిష్కారం కొరకు కృషి చేయగలమని హామీ ఇచ్చినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.

## అమెరికా వద్దంటే యుద్ధం ఆపిన బిజెపి.. ఆ దేశాన్ని లెక్కచేయని వీరవనిత ఇందిర

### రేవంత్‌రెడ్డిని దూషించినా కాంగ్రెస్‌ని తిట్టినా ఒక్కటే

### హైబ్రిడ్ రాజకీయం కాదు.. నాది నాటు రాజకీయం

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :**అమెరికా వద్దంటే బిజెపి ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపింది, ఇందిరాగాంధీ అమెరికాను లెక్కచేయకుండా బంగ్లాదేశ్ ఆవిర్భావం వరకు పోరాడిన వీరవనిత ఇందరాగాంధీ అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ 1971లో ఇందిరాగాంధీ భయంకర యుద్ధం చేయడమే కాకుండా ఆమె తీసుకొన్న నిర్ణయాలు యావత్ ప్రపంచం మెచ్చుకొందని గుర్తుచేశారు. ఇందిరాగాంధీని అటల్ బిహార్ వాజపాయి అపరకాళీగా వర్ణిస్తూ ప్రశంసించారని, అమెరికా ఒత్తిడిని కూడా డోంట్ కేర్ అని పాకిస్థాన్ పై యుద్ధం చేసిన వీరనారి ఇందిరా గాంధీ అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ నాయనమ్మ చరిత్ర ఇది, బిజెపి వాళ్లకు గాంధీ కుటుంబం పై ఏడుపులు ఎక్కువ చేతలు తక్కువ అని అపహాస్యం చేశారు. రేవంత్‌రెడ్డిని దూషించినా కాంగ్రెస్‌ను దూషించినా ఒక్కటే రండ అంటే అర్థం ఏంటో ఈటెల చెప్పాలి దానికి సమాధానం నేను చెబుతా అని ఆగ్రహంవ్యక్తం చేశారు. బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ వలే హైబ్రిడ్ రాజకీయం కాదని, నాది నాటు రాజకీయం నేను అండర్‌ఏజ్‌లోనే 19 ఏళ్ళకు కౌన్సిలర్‌ను అయినాను అప్పుడు నువ్వు చదువుకొంటున్నావ్ అని ఆయన అన్నారు. నేను రౌడీలకు రౌడీని మంచోడికి మంచోడిని నువ్వు ఎక్కువ ఫీల్ కాకు అంత అవసరం లేదు అని ఈటెల పై విరుచుకు పడ్డారు. కెసిఆర్ పార్టీ పెట్టకపోతే ఈటల ఎవరు అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎవరి వల్ల నువ్వు లీడర్ అఅయ్యావు నీకే అంత ఉంటే మాకు ఎంత ఉండాలి నువ్వు ఒక్క తిట్టుతిడితే మేం వంద తిడుతం కంట్రోల్‌లో ఉండి పరువు కాపాడుకో అని ఆయన హితవు చెప్పారు. బిఆర్ఎస్‌లో పెద్ద నసగాడు ఎందుకని కెసిఆర్ ఈటెలను బయటకు పంపారని ఆయన వివరించారు. ఈటెల రాజేందర్ నువ్వు బిజెపిలో నాకంటే చిన్న పిల్లవాడివి నా చరిత్ర తెలియాలంటే కిషన్‌రెడ్డిని వెంకయ్యనాయుడు, భగవంత్‌రెడ్డిని అడుగు అని అన్నారు. ఈటెల రాజేందర్ నాన్సెన్స్ కామెంట్లు చేయకు అని అన్నారు.

## బిఆర్ఎస్‌లో కవిత పరిస్థితి కరివేపాకు వంటిది

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో కరివేపాకుల కవిత పరిస్థితి దాపురించిందని ప్రభుత్వ విప్ ఐలయ్య ఎద్దేవా చేశారు. సోమవారం సిఎల్‌పిలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు , కవిత ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ లో మూడు ముక్కలాట నడుస్తోంది. అందుకే కవితను బయటకు పంపించాలని చూస్తున్నారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్ర పార్టీ నుంచి బయటకు పంపినట్లే కవిత కూడా బయటకు పంపుతారని చరిత్రను వివరించారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగు తున్నందువల్లనే రైతు బంధు, సామాజిక తెలం గాణ విషయాలను కవిత మాట్లాడుతోంది. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు మాట్లాడితే బాగుండేది పార్టీలో విలువగౌరవం లేకపోవడం వల్లనే కవిత మాట్లాడుతోందని ఆయన అభివర్ణించారు.

మీ నాన్న చేసిన అప్పులు, మీ అన్న చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కవిత నువ్వు లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్ళావు కానీ తెలంగాణ ప్రజల కోసం జైలుకు పోలేదని గుర్తుచేశారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బిఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ధన్యవాదాలు భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చింది సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత మాట్లాడారని అన్నారు. బిఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలు గా మారబోతుందని బీర్ల జోస్యం చెప్పారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్ల దండుకుని ఆ రోజు మాట్లాడకుండా, ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.

## సైన్యానికి దేశమంతా సంఘీభావం తెలిపినా కేంద్రం పోరాటం ఆపేయడం కలచివేసింది

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, మే 12, ప్రభాతవార్త :** ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీ భావం తెలిపిన కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం కలిచివేసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ సైనికులు చేసిన పోరాటం ఎటు వంటి రూపం దాల్చాక ముందే ఒక్క ట్విట్టర్‌తో దేశ సార్వ భౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా మిగిల్చారని తెలిపారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీలా దాయాది దేశాన్ని కట్టడి చేయలేక పోయారని తెలిపారు. అనాడు చిన్నచిన్న ఘటనలు జరిగితే అప్పటి ప్రధాని మన్మోహన్‌ను ప్రశ్నించిన మోడీ ఇప్పుడు చేసిందేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే ట్విట్టర్‌కు స్పందిచడం అందరిని కలిచివేసిందన్నారు. యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్‌గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే కోరుతున్నారని తెలిపారు. ట్విట్టర్‌కు ఎందుకు స్పందించారో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలన్నారు.

అసదుద్దీన్ ఓవైసీ ఎంఐఎం వారు కూడా పాకిస్తాన్‌పై చేసే దాడులకు మద్దతిస్తే విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. జరిగిన పరిణామాలు, ఎందుకు విరమణ చేయాల్సి వచ్చిందో జరిగిన సంఘటనపై ముఖ దర్శనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే సైనికుల మనోధైర్యం దెబ్బతిందన్నారు. ఎందుకు పోరాటాన్ని ఆపారాని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని ఒక భారత దేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నన్నారు.

సమావేశంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ లింగమూర్తి, సింగిల్‌విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ తదితరులు ఉన్నారు.

## ట్రంప్ ప్రకటన భారత్‌కు తలవంపు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్

**హైదరాబాద్ (చిక్కపల్లి), మే 12, ప్రభాతవార్త:** పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ఉగ్రవాద నిర్మూలన యుద్ధం ట్రంప్ మధ్యవర్తిత్వంలో ముగిసినట్టుగా ట్రంప్ ప్రకటించుకోవటం భారతదేశానికి తలవంపుగా ఉన్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ అన్నారు. ట్రంప్ భారతదేశంతో మరీ ప్రత్యేకంగా మోడీతో స్నేహంగా ఉన్నట్లు నటిస్తూనే పాకిస్థాన్‌కు పూర్తి సహా కారం అందిస్తున్నట్టుగా ఈ యుద్ధం ద్వారానైనా మోడీ అర్థం చేసుకుంటే మంచిదన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ట్రంప్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులను తొలగించటానికి అమెరికా ప్రభావం కింద నడుస్తున్న ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మానిటర్ ఫండ్) సంస్థ నుండి లక్ష కోట్ల డాలర్ల అప్పు పాకిస్థాన్‌కు ఇప్పించటంలో ట్రంప్ కపటనాటకం భారత ప్రజలకు పూర్తిగా అర్థమయిందన్నారు. గతంలో అమెరికా ప్రోద్బలంతో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ట్రంప్ ముగిస్తానని ప్రకటించి దాని కొరకు ఉక్రెయిన్‌పై అక్రమంగా ఒత్తిడి తీసుకొచ్చి ఉక్రెయిన్‌లో ఉన్న ఖనిజ సంపదను అమెరికాకు ధారాదత్తం చేయాలని డిమాండ్ చేయటం దుర్మార్గమన్నారు. తప్పని పరిస్థితుల్లో ఉక్రెయిన్ ప్రభుత్వం ఖనిజ సంపద అమెరికాకు ధారాదత్తం చేసే ఒప్పందంపై సంతకాలు చేయాల్సి వచ్చింది. అలాగే పాలస్తీనా దేశంపై ఇజ్రాయెల్‌ను అమెరికా ఉసిగొల్పి యుద్ధాన్ని ప్రోత్సహించింది. అలాంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధాన్ని ఆపుతానని, దానికొరకు గాజా ప్రాంతాన్ని ట్రంప్‌కు ధారాదత్తం చేయాలని షరతు విధించటం ట్రంప్‌లో దాగి ఉన్న రాక్షసుడు బయటపడుతున్నాడు. ఉక్రెయిన్‌లోను, ఇజ్రాయెల్‌లోను యుద్ధానికి పూర్తి కారకులు అమెరికా ప్రభుత్వమేననేది జగమెరిగిన సత్యం. ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేది అమెరికా అనేది అందరికి తెలిసిన విషయమని ఆయన అన్నారు.

## కౌలు రైతుల హామీలు తక్షణమే అమలు చేయాలి

### సాగుదారు గుర్తింపు కార్డుల చట్టాన్ని అమలు చేయాలి

### రైతు స్వరాజ్య వేదిక డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో లక్షలాది కౌలు రైతులు అనేక సంవత్సరాలుగా గుర్తింపు లేక, ఎటువంటి ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందక అప్పుల ఊబిలో పడి ఆత్మహత్య చేసుకుంటున్న వారిని ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్ చేసింది. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా పెరిగి మండలానికి చెందిన కురువ మంజుల. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం జి చెందిన రమాకాంత్, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన మాదాసు మాధవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలానికి చెందింగ్ చాపల సుజాత, భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందింగ్ ముదస్తు సుమలత, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామానికి చెందిన జెడి శ్రీనివాస్ , ఎం.రమేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కు చెందిన రాందాస్, రైతు స్వరాజ్య వేదిక నుండి బి. కొండల్ కన్నెగంటి రవి, విస్సా కిరణ్ కుమార్, ఎస్. ఆశాలత తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన కౌలు రైతులు నిరాశకు లోనవు తున్నారని, తక్షణం 2025 ఖరీఫ్ సీజన్ నుంచి కౌలు రైతులు గుర్తింపు కోసం చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్ చేశారు. రైతు స్వరాజ్య వేదిక, ఇతర రైతు సంఘాల ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొని 2011 భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కౌలు రైతులను పూర్తిగా నిరక్ష్యం చేసి, కౌలుదారులు సంబంధం లేదని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తనకు న్యాయం జరుగుతుందని నమ్మిన తమకు ఇప్పటి వరకు నిరాశే ఎదురయిందని కౌలు రైతులు బాధ వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన కురువ మంజుల. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం జి చెందిన రమాకాంత్, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన మాదాసు మాధవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలానికి చెందింగ్ చాపల సుజాత, భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందింగ్ ముదస్తు సుమలత, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామానికి చెందిన జెడి శ్రీనివాస్ , ఎం.రమేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన రాందాస్, రైతు స్వరాజ్య వేదిక నుండి బి. కొండల్ కన్నెగంటి రవి, విస్సా కిరణ్‌కుమార్, ఎస్. ఆశాలత తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రైతు స్వరాజ్యవేదిక ప్రతినిధులు

## రాష్ట్ర ప్రజలకు బుద్ధపూర్ణిమ శుభాకాంక్షలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** గౌతమ బుద్ధుని జయంతి, బుద్ధ పూర్ణిమ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి ప్రగతి కోసం బౌద్ధం చూపిన బాట నేటికీ ఆచరణీయమన్నారు. తెలంగాణ సమాజపు మానవత్వ పరిమళాలు, శాంతి సహనంతో కూడిన అహింసాయుత జీవన విధానం.. వీటిలోని మూలాలు బౌద్ధ వారసత్వం నుంచే అలవడ్డాయని అన్నారు. అరుదైన బౌద్ధ చారిత్రక సంపద.. గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలను అల్లుకొని తెలంగాణలో బౌద్ధం పరిఢవిల్లిందనడానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. నాగార్జున సాగర్‌లో బుద్ధవనం అంతర్జాతీయ బౌద్ధ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, రాష్ట్రంలోని బౌద్ధ వారసత్వ కేంద్రాలను పునరుజ్జీవింపచేసి ప్రపంచ బౌద్ధ పటంలో తెలంగాణకు సముచిత స్థానాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## బ్యాంకుల జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాసం వర్తింపచేయాలి : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇచ్చే సబ్సిడీ రుణాలను ప్రతి దరఖాస్తుదారునికి వర్తింపచేయాలని బిసి సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జరిగిన 13 బిసి సంఘాల సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి నిర్దేశించిన 6వేల కోట్లు బడ్జెట్‌ను 15వేల కోట్లుకు పెంచాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంలో 50వేలు, లక్ష, 2లక్షలు, 3లక్షలు, 4లక్షల చొప్పున సబ్సిడీ కింద రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే దీనికి సంబంధించి రాష్ట్రంలో 16.26లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. అయితే ఈ రాజీవ్ యువ వికాసం పథకానికి గందరగోళం పరిస్థితులు ఏర్పాటు అయినట్టు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ పథకానికి సిబిల్ స్కోర్ అంటూ ముడిపెట్టి యువతకు రుణాలు అందకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఇప్పటికే సిబిల్ స్కోర్‌తో ముడిపెట్టి బీసీలకు చెందిన 5,35,666 దరఖాస్తులలో సగం దరఖాస్తులు తిరస్కరించినట్టుగా తెలుస్తుందన్నారు. సెలక్షన్ ప్రాసెస్‌లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## చెన్నై విద్యార్థినిపై ఇద్దరు లైంగికదాడి

### ఆలస్యంగా వెలుగులోకి..

**హైదరాబాద్ (కొంపల్లి), మే 12, ప్రభాతవార్త:** చెన్నై విద్యార్థినిపై తోటి విద్యార్థి సహా అతడి మిత్రుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఈ నెల 4న సైబరాబాద్ కమిషనరేట్ బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని చెన్నైలోని కళాశాలలో బయోమెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. అదే కళాశాలకు చెందిన అజయ్ బిటెక్ చదువుతున్నాడు. వీరిద్దరు స్నేహితులే. ఈ నెల 3న హైదరాబాదులో ఉన్నతవిద్య అడ్మిషన్‌ల కొరకు హైదరాబాదు వెళ్లి వద్దామంటూ తన స్నేహితురాలికి అజయ్ చెప్పాడు. అందుకు సమ్మతించిన ఆమె అజయ్‌తో కలిసి హైదరాబాదులోని నిజాంపేట రాజీవ్‌గృహకల్పకు వచ్చారు. అజయ్ మిత్రుడు హరి వీరికి తన ఫ్లాట్లో ఉండడానికి అంగీక రించాడు. దీంతో ఈనెల 4వ తేదీ రాత్రి ముగ్గురు కలిసి పార్టీ చేసుకున్నారు. అనంతరం మద్యం మత్తులో అజయ్ తన స్నేహితురాలిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం హరి కూడా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తిరగబడి కేకలు వేయగా ఇరుగుపొరుగు గమనించి బాచుపల్లి పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేశారు. రాత్రి 1 గంటకు బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి నిందితులు అజయ్, హరిలను అదుపులోకి తీసుకుని పోలీసు కస్టడీకి తరలించారు. బాధితురాలిని వైద్యపరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితులను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు. బాచుపల్లి పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాచుపల్లి ఎస్‌హెచ్‌ఒ ఉపేందర్‌రావు తెలిపారు.

## కాలు నరం తెగిందని ఆస్పత్రికెళ్తే తలకు ఆపరేషన్!

### ఆస్పత్రిలో మృతి

**హైదరాబాద్ (దుండిగల్), మే 12, ప్రభాతవార్త:** కాలు నరం తెగిందంటూ ఆస్పత్రికి వెళ్తే... తలకు ఆపరేషన్ చేసి ప్రాణాలు తీసిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేటలోని ఎరకారం గ్రామానికి చెందిన కుర్ర పరమేష్(26) హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో ఉంటున్నాడు. ఈ నెల 5న బహదూర్‌పల్లిలోని ఒక ఇంట్లో ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో ఇంటి సామాను తరలించేందుకు పనికివెళ్లాడు. సామను షిఫ్ట్ చేస్తున్న క్రమంలో రేకు లాంటి వస్తువు పర మేశ్ కాలికి తగిలి నరంతెగి రక్త స్రావం అయింది. దాంతో గమ నించిన తోటి పనివారు దగ్గర్లో ఉన్న బహదూర్‌పల్లిలోని ఎస్.వి.సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి చికి త్స అందించారు. రెండు రోజులు చికిత్స చేసిన ఆస్పత్రి యాజమాన్యం, రోగి కోలుకున్నాడని రేపు డిశ్చార్జి చేస్తామని చెప్పారు. నాలుగు రోజులు గడిచినా పరమేశ్‌ను డిశ్చార్జ్ చేయట్లేదని అడగ్గా.. పరమేష్ తలలో రక్తం గడ్డ కట్టిందని, ఆపరేషన్ చేశామని, అతని పరిస్థితి సీరియస్‌గా ఉందంటూ వైద్యులు చెప్పారు. తలకు ఆపరేషన్ ఎందుకు చేశారని నిలదీస్తే వైద్యులు సమాధానం దాటవేశారనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉం డగా రోగి పరమేశ్ బతికే ఛాన్స్ తక్కువని అక్కడి వైదులు చెప్పడంతో కుటుంబీకులు అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. తీరా గాంధీ ఆసుపత్రి వైద్యులు రోగి పరమేశ్ మరణించాడని చెప్పడంతో బాధితు కుటుంబ సభ్యులు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ప్యాకర్స్ అండ్ మూవర్స్ వాళ్లపై ఫిర్యాదు ఇవ్వండని అన్నారు. ఎస్.వి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో పరమేశ్ చనిపోతే, ఆస్పతిపై చర్యలు తీసుకోకుండా తమకు అన్యాయం చేస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పరమేశ్ (ఫైల్)

13 -5pg 9.qxd:13 -5pg 9.qxd 1/1/02 6:08 AM Page 1



# వేసవి సమస్యలకు చెక్ ..



చెమట, డీ హైడ్రేషన్.. వేసవిలో ఈ సమస్యలు తప్పవు. ఇక వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్, చెమట కాయలు.. ఇలాంటి సమస్యల జాబితాకు అంతుండదు. మరి వీటికి పరిష్కారం.

**కలబందతో..** సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జుని నేరుగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత రోజ్‌వాటర్‌తో కాసేపు మృదువుగా రుద్దుకోవాలి. అనంతరం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా చెమటకాయలు, సన్‌బర్న్.. వంటివి సునాయాసంగా తగ్గుముఖం పడతాయి. అలాగే ట్యానింగ్ సమస్య నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

**టీ ట్రీ ఆయిల్‌తో...** వేసవిలో తలెత్తే చర్మ సంబంధిత సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు సమర్థంగా ఉపకరించే వాటిలో టీ నట్రీ ఆయిల్ కూడా ఒకటి. చెమటకాయలు ఎక్కువగా వచ్చి ఎర్రగా మారినప్పుడు, మంట, దురద వంటివి అధికంగా ఉన్నప్పుడు టీ ట్రీ ఆయిల్‌లో ముంచిన దూదితో వాటిపై మృదువుగా అద్దుకోవడం వల్ల కాస్త ఉపశమనం లభించే అవకాశాలుంటాయి. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా సన్బర్న్, ట్యానింగ్.. వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.

**ఈ ప్యాక్‌లు కూడా..**

- సమస్య ఉన్న ప్రాంతంలో తేనె రాసి కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి.
- గుప్పెడు వేపాకులు తీసుకొని తగినన్ని నీళ్ల జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమన్నా సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేయాలి.
- రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో సమస్య ఉన్న ప్రాంతంలో రోజుకి 2 లేదా 3 సార్లు మృదువుగా రుద్దుకోవాలి.
- పుచ్చకాయ గుజ్జు లేదా రసాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.
- కర్పూరాన్ని పొడర్‌గా చేసి అందులో కాస్త వేప ఆకు వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి 3 నుంచి 5 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత కడిగేసుకోవాలి.

ఈ చిట్కాలన్నీ వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యలకు సులభంగా చెక్ పెట్టడమే కాదు.. చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఎండాకాలంలో ఈ చిట్కాలు పాటించడంతో పాటు వీలైనంత ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగడం ద్వారా డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మెరిసేలా చేయచ్చు.



# వేల పెళ్లి సంబంధాలు కుదిర్చి..



'పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయమవుతాయంటారు.. వాటిని ఈ భూమ్మీద నా చేతులతో జరిపించే బాధ్యతను ఆ దేవుడు నాకు అప్పగించడం గొప్ప వరం!' అని చెప్పారు డాక్టర్ ప్రియా షా. గత 34 ఏళ్లుగా మ్యాట్రిమోనీ సేవలందిస్తున్న ఆమె.. ఇప్పటి వరకు సుమారు 12 వేలకు పైగా వివాహాలు వారిలో సామాన్యులే కాదు.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. ఈ దేశంలోనే అత్యుత్తమ మ్యాచ్‌మేకర్‌గా గుర్తింపు పొందిన ప్రియ.. ప్రపంచవ్యాప్తంగా జంటల్ని వివాహంతో ఒక్కటి చేసారు. ఇప్పుడు వారంతా పిల్ల పాపలతో సుఖంగా జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. 'పెళ్లనేది రెండు మనసుల్ని ముడివేసే వేడుకే కాదు. కుటుంబాలను ఏకం చేసే అద్భుత క్రతువు' అంటూ ఈతరం జంటలకు వివాహం వివరిస్తున్న ప్రియ.. అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం ...

**ఆ స్వేచ్ఛ నివ్వాలని...!** ప్రియది ముంబయిలో స్థిరపడిన గుజరాతీ కుటుంబం. ఆ రోజుల్లో వాళ్ల కుటుంబంలో అమ్మాయిలకు చిన్న వయసులోనే పెళ్లి చేసేవారట! ఒకవేళ పైచదువులు చదవాలన్నా అత్తమామలు, భర్త ఇష్టంతో పెళ్లయ్యాక చదువుకునేలా కట్టుబాట్లు ఉండేవట! ప్రియ కూడా ఇలాంటి ఆంక్షల మధ్యే పెరిగారు. ఇరవయ్యేళ్లు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. అది కూడా తన తల్లిదండ్రులు చూసి నిశ్చయించిన సంబంధమే! ఎందుకంటే ఆ రోజుల్లో అమ్మాయిలకు తనకు నచ్చిన వరుడిని ఎంచుకునే స్వేచ్ఛ కూడా లేదు. కానీ అదృష్టవశాత్తూ ప్రియను పువ్వుల్లో పెట్టి చూసుకునే భర్త దొరకడంతో ఆమె జీవితం సంతోషమయమైంది. నేను అదృష్టవంతురాలినో లేదంటే మా అమ్మానాన్నలే నాకు తగిన సంబంధం ఊరు నాకు తెలియదు కానీ.. నా వైవాహిక జీవితం సక్సెసైంది. అలాగని అందరమ్మాయిలకూ ఈ అదృష్టం ఉండచ్చు.. ఉండక పోవచ్చు. కొన్నిసార్లు తల్లిదండ్రులు తెచ్చిన సంబంధమైనా విఫలమవ్వవచ్చు.. లేదంటే అమ్మాయికి అబ్బాయి నచ్చకపోవచ్చు. అయితే అబ్బాయిలకు ఎలాగైతే తమకు నచ్చే, నప్పే భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ ఉందో.. అమ్మాయిలకు ఈ స్వేచ్ఛను అందించాలనిపించింది. అప్పుడే వివాహ బంధం సంతోషమయం, శాశ్వతమవుతుంది: ఈ ఆలోచనే 1991లో 'ప్రియా షా ది మ్యాచ్ మేకర్ పేరుతో మ్యారేజ్ బ్యూరో ప్రారంభించేలా చేసింది..అని అంటున్నారు ప్రియ.

**మూడు తరాల గురించి తెలుసుకున్నాకే..!**

అమెరికాలో 'మ్యారేజ్ కన్సల్టెన్సీ' వేదిక ఏ, పీహెచ్ఎ పూర్తిచేసిన ప్రియ.. పరిచయం ద్వారా ప్రతి ఒక్కరికీ అన్ని విధాలా తగిన సంబంధం చూడాలన్న పెట్టుకున్నారు. ఈ ఆశిస్తున్న జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్న జంటలు, వారి కోసం ప్రత్యేక పరిచయ వేదికలను ఏర్పాటు చేయడం మొదలు.. ప్రేమ వివాహాలను అంగీకారంతో జరిపించేలా వారి కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్స్ నిర్వహించారు. మ్యారేజెస్స్.. లవ్ కమ్‌అరేంజ్డ్ మ్యారేజెస్‌గా మార్చేవారు. పెళ్లంటే చేసుకోబోయే మనసులు కలిస్తే సరిపోదు.. వాళ్ల కుటుంబాలు దగ్గిర మా వివాహ వేదికలు ఉపయోగపడుతున్నాయి. అంతేకాదు.. ఆ తమకు వియ్యమందే వారి కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకోవాలన్న ఆరాటం ఉంటుంది. నల్లగా ఉన్నామని.. అందుకే తమకు పెళ్లి కావట్లేదంటూ నా దగ్గర పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయమవుతాయంటారు పెద్దలు దీన్ని నేను బలంగా నమ్ముతాను. మన కోసం మనకు అన్ని విధాలా సరిపోయే భాగస్వామి కచ్చితంగా ఎక్కడో ఓ చోట ఉంటారన్నది నా విశ్వాసం! వాళ్లకూ ఇదే చెప్తా. అలాంటి వారందరినీ ఒక దగ్గరికి చేర్చి వివాహ పరిచయ వేదికను ఏర్పాటుచేస్తాం. ఈ జన్మలో నాకు పెళ్లే కాదన్న నిరాశలో ఉన్నవారెందరో మా వివాహ పరిచయ వేదికల ద్వారా సంబంధాలు కుదిరి ఇప్పుడు సంతోషంగా వైవాహిక జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అన్నట్లు.. నేను వరకట్నానికీ వ్యతిరేకిని. అందుకే నేను కుదిర్చే సంబంధాలలో కట్నానికి ప్రాధాన్యమివ్వను. డబ్బు కంటే వ్యక్తుల మధ్య గౌరవమర్యాదలే అనుబంధాల్ని శాశ్వతం చేస్తాయని నా నమ్మకం'! అంటే తన సేవల గురించి చెబుతున్నారామె.



**వేల జంటల్ని ఒక్కటి చేసి..!** తన 34 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో సామాన్యుల దగ్గర్నుంచి సెలబ్రిటీల వరకు.. స్వదేశీయులు మొదలు విదేశీయుల దాకా ఎంతోమందికి తగిన సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేశారు ప్రియ. వీరిలో పలువురు బాలీవుడ్ ప్రముఖులే కాదు.. డాక్టర్లు, ఇంజినీర్లు, ఎంబీఏ పట్టభద్రులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు, వ్యాపారవేత్తలూ ఉన్నారు. ఇలా ఇప్పటివరకు తన వివాహ పరిచయ వేదిక ద్వారా దేశవిదేశాల్లో ప్రియ సుమారు 12 వేలకు పైగా పెళ్లిళ్లు చేశారట. ఇక వధూవరులకు నచ్చిన, నప్పిన సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసి చేతులు దులుపుకోవట్లేదామె.. వారికి పెళ్లికి ముందు కౌన్సెలింగ్ ఇవ్వడం, పెళ్లి తర్వాత అనుబంధం దృఢమవ్వాలంటే పాటించాల్సిన చిట్కాలు, గొడవల ,అపార్థాలిస్తే వాటిని పరిష్కరించడం.. ఇలా ఆయా జంటలకు కమిట్మెంట్ పాఠాలూ నేర్పుతున్నారు ప్రియ. అందుకే తాను జరిపిన వివాహాల్లో దాదాపు అన్నీ విజయవంతమైనవే అంటారామె. ప్రస్తుతం వారంతా హాయిగా కాపురం చేసుకుంటూ పిల్లపాపలతో సంతోషంగా గడుపుతున్నారంటారు ప్రియ. తరాలు మారుతున్న వివాహాలకు సంబంధించి నేటి యువత ఆలోచన ధోరణి మారుతోంది. డేటింగ్, సహజీవనం.. వంటి పాశ్చాత్య పోకడల ప్రభావం మన దగ్గర పెరిగింది. వీటి మూలంగా చాలామంది విషయంలో నూరేళ్ల దాంపత్య జీవితం మూన్నాళ్ల ముచ్చటవుతోంది. అలా జరగకుండా ఈ తరం జంటలకు పెళ్లి గొప్పతనాన్ని, కమిట్మెంట్ ప్రాముఖ్యతనూ వివాహ పరిచయ వేదికలోనే ప్ర సెషన్లు ఏర్పాటుచేసి వివరిస్తున్నాం. ఇది కూడా ఈ తరంలో మేం జరిపిస్తోన్న వివాహాలు శాశ్వతమవడానికి ఓ కారణం. ఏదైతేనేం.. స్వరంగంలో నిశ్చయమైన పెళ్లిళ్లను భూమిపై జరిపించే బాధ్యతను ఆ భగవంతుడు నా చేతుల్లో పెట్టడం నా అదృష్టం..' అంటూ తరాల్ని బట్ట మారుతోన్న తమ సేవల గురించి చెబుతున్నారీ మహిళా మ్యాచ్ మేకర్. మూడు దశాబ్దాలకు పైగా తన వివాహ సేవలతో దేశంలోనే అత్యుత్తమ మ్యాచ్ మేకర్‌గా ఎదిగిన ప్రియ. ప్రపంచవ్యాప్తంగానూ పాపులారిటీ సంపాదించారు. పలు ప్రతిష్టాత్మక అవార్డులూ సొంతం చేసుకున్నారు. అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు, 'నారీ రత్న అవార్డు' వంటివెన్నో ఆమె ఖాతాలో చేరాయి. ఇక మరోవైపు 'ది మ్యారేజెస్ ఆఫ్ ఇండియా' పేరుతో ప్రత్యేక పత్రికను సైతం నడుపుతున్నారామె.

# సెలవుల్లో పిల్లలకు నైపుణ్యాలు

వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటున్నారు నిపుణులు. ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిద్దామిలా.. ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవుతాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి.



- పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి.
- సెలవుల్ల కూడా తరగతులు, చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. ఆటా కాకుండా మీరేం నేర్పించాలనుకున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది.
- సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాటాడటం, మసలు కోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయ పడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి.

## చెలి చిట్కా

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది.

# పిండి వదలట్లేదా?



ఒకప్పుడు ఉత్తరాది ఆహార పుటల వాట్లలో భాగమైన రోటీ, పరాటాలు ఇప్పుడు దక్షిణాదిన కూడా ప్రాచుర్యం పొందాయి. రోజువారీ ఆహారంలో భాగమయ్యాయి. అయితే, ఇందుకోసం పిండిని సిద్ధం చేయడం, తరవాత చేతులకు పట్టనదాన్ని వదిలించుకోవడం మాత్రం కష్టమే.

1. పిండి సరిగ్గా కలిపితేనే రోటీలు మెత్తగా వస్తాయి. ఎక్కువ సమయం తాజాగానూ ఉంటాయి. అయితే, నీళ్లతో తడపడం వల్ల.. అందులోని గ్లూటెన్ పిండిని జిగురుగా మారుస్తుంది. దీంతో అది వేళ్లకు అంటుకుని ఓ పట్టాన వదలదు. నీళ్లతో కడిగినా పూర్తిగా శుభ్రంకాదు. ఇలాంటప్పుడు కాస్త పొడి పిండిని చల్లి నలిపితే సరి.
2. చేతుల్ని నేరుగా నీళ్లతో కడగితే పిండి త్వరగా వదలకపోవచ్చు. ముందు కాస్త నూనె లేదా నెయ్యి రాసుకుని శుభ్రం చేసుకోండి. చన్నీళ్లకు బదులు గోరువెచ్చని నీళ్ల వాడితే మరీ మంచిది.
3. గోధుమ పిండి చేతులకు బాగా అతుక్కుంటే.. సెనగపిండిలో కొద్దిగా నీళ్ల పోసి కలిపిన మిశ్రమంతో రుద్దండి. వినడానికి కొత్తగా ఉన్నా.. ఇది సులువుగా వదిలిస్తుంది. ఉప్పు నీళ్ల కూడా బాగా పనిచేస్తాయి.

# మరకల్ని వదిలించే లాండ్రీ పాడ్స్



పాపాయి గౌనుపై ఇంకు, చీరపై నూనె.. ఇలా దుస్తులపై రకరకాల మరకలు పడుతుంటాయి. ఇవి మామూలు డిటర్జెంట్‌తో వదిలిపోవు. అలాగని పదే పదే ఉదికితే మృదుత్వాన్ని కోల్పోతాయి. చివరికి డ్రైవాష్‌కి ఇస్తేనే కానీ పని అవ్వదు. మీకూ ఇలాంటి పరిస్థితులు ఎదరయ్యాయా? ఇక, ఇబ్బంది అక్కర్లేదు. సులువుగా మరకల్ని వదిలించే లాండ్రీ పాడ్స్ వచ్చేశాయి. స్టెయిన్ రిమూవర్, సాఫ్ట్‌నర్‌లూ, డిటర్జెంట్ సొల్యూషన్ అన్నీ కలగలిపి తయారు చేసిన వీటిని నీళ్లల్లో వేస్తే చాలు కరిగిపోతాయి. దుస్తులూ సులువుగా శుభ్రపడతాయి. మృదుత్వాన్నీ కోల్పోవు. పెద్ద పెద్ద కంపెనీలూ ఇప్పుడీ పద్ధతిని ఫాలో అవుతున్నాయి. మంచి ఆలోచనే కదూ మరి ఈ మల్టీపర్పస్ పాడ్స్‌ని మీరూ ప్రయత్నించి చూడండి.

# గాజుని సులువుగా మెరిపిద్దాం !



ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటి తో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.

- గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్,లేదా కుచ్చుల నబ్రష్‌తో శుభ్రపరిస్తే సరి.
- గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.
- కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు.
- గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహారపదార్థాలు,తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవుతాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు.

# తినేముందు నీళ్లలో నానబెట్టాలి!

మామిడి పండ్లను చూస్తే క్షణమైనా ఆగలేం.. వాటి రుచిని ఆస్వాదించే దాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆతృతే



వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ పండ్లను తినే ముందు కాసేపు నీళ్లలో నానబెట్టడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎంతసేపు నానబెట్టాలి ?**

.. 'ఎ', 'సి', 'ఇ', 'కె', 'బి', విటమిన్లతో పాటు ఫోలేట్.. వంటి పోషకాలు మిళితమై ఉన్న మామిడి పండ్లు రుచిలోనేకాదు ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే ! ముఖ్యంగా చర్మం, జుట్టు సంరక్షణ విషయాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అయితే ఈ ప్రయోజనాలన్నీ చూకూరాలంటే తినే ముందు వాటిని 1-2 గంటల పాటు నీటిలో నానబెట్టడం మంచిదంటున్నారు. ఒకవేళ వెంటనే తినాలనుకునే వారు కనీసం పావుగంట పాటైనా నీటిలో నానబెట్టాలట!

**చలువ చేస్తుంది ! ...** వేసవిలో తప్ప ఇతర సీజన్లలో దొరకవని కొందమంది అమితంగా వీటిని లాగించేస్తుంటారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తవుతుంది. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖంపై మొటిమలు.. వంటివి తలెత్తుతాయి. ఈ సమస్యలను దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీళ్లలో నానబెట్టాలి. తద్వారా పండ్ల నుంచి శరీరంలో వేడి ఉత్పత్తి చేసే గుణాలు తొలగిపోతాయంటున్నారు నిపుణులు.

**రసాయనాలు తొలగాలంటే...**

మామిడి పండ్లు త్వరగా పండడానికి వివిధ రకాల రసాయనాలు ఉపయోగిస్తారన్న విషయం తెలిసిందే. ఇలా వాడిన రసాయనాలు పండు తొక్కపై చేరతాయి. అది గమనించకుండా వాటిని ఆదరాబాదరాగా శుభ్రం చేసుకొని తీసుకుంటే.. ఆరోగ్యానికే ప్రమాదం! తద్వారా వివిధ ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీటిలో నానబెట్టడమొక్కటే మార్గం! తద్వారా పండు తొక్కకు అంటుకున్న రసాయనాలు తొలగిపోతాయి.

**బరువూ తగ్గచ్చు!...** మామిడి పండ్లలో ఉండే ఫైటోకెమికల్స్, బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు కణాలు కొవ్వు సంబంధిత జన్యువులపై ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలో మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల ఈ సమ్మేళనాల గాఢత తగ్గి, శరీరానికి హానికరమైన కొవ్వుని కరిగించడంలో తోడ్పడుతాయి. తద్వారా బరువూ అదుపులో ఉంచుకోవచ్చు.



ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చు. అయితే బరువు తగ్గాలంటే మాత్రం పండ్లను షేక్స్, స్మూతీస్ రూపంలో కాకుండా నేరుగా తినడమే మంచిదంటున్నారు నిపుణులు.

# "మాటే మంత్రము "

బ్రహ్మ నుండి శబ్దం ఉద్భవించింది. బ్రహ్మమే శబ్దము. అదే నాదము. మన ము రోజూ మాట్లాడే మాటల శబ్దాలు మనపైన, ప్రకృతిపైన ప్రభావం చూపు తాయి. అవే శబ్దాలు వేద మంత్రాలకు సంబంధించినవైతే మరింత గాఢమైన ప్రభావాన్ని చూపుతాయి. అశుద్ధమైన మాటలు వినడం, చెడు దృశ్యాలు చూడటం వంటివి మనసుపై చెడు ప్రభావం చూపుతాయి. ప్రియమైన మాటలు మాట్లాడితే సకల ప్రాణులూ ఆనందిస్తాయి. ఎప్పుడూ హిత, మిత, స్మిత, సత్య వచనాలే పలకాలి. వినయ పూర్వక సత్య వచనాలు పలకడం వలన బంధువులు, స్నేహితులు దగ్గర అవుతారు. అలా మాట్లాడగలిగే వారు సంఘంలో రాణిస్తారు. తైత్తిరీయారణ్యకం లో " మనో వాక్కాయ కర్మాణి శుధ్యన్తామ్ " అని చెప్ప బడింది. మనస్సు, మాట, పనులను (త్రికరణములు) పరిశుద్ధంగా ఉంచుకోవాలి. ఇతరుల మనసులు గాయ పరుస్తూ, బాధించేలా మాట్లాడ కూడదు. అలా చేయడం కూడా హింసే అన్నారు గాంధీజీ. మాట్లాడ కలిగే శక్తి ఉంది కదా అని దుర్భాషలాడ రాదు. చెడు మాటలు మాట్లాడుతూ వాక్శక్తిని దుర్వినియోగం చేయరాదు. అలా మాట్లాడితే ముందు నోరు, తద్వారా, మనస్సు మైల పడతాయి. కనుక చక్కగా, జనరంజకంగా మాట్లాడటం సాధనచేయాలి. " మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు " అన్నారు పెద్దలు. మంచి మాట ఆభరణమే కాదు, దివ్య శక్తి కూడా! దానిని మనం మితంగా, జాగ్రత్తగా వినియోగించాలి. రఘువంశపు రాజు లందరూ "సత్యాయ మిత భాషిణాం" అని కాళిదాస మహాకవి అన్నారు. అం టే సత్య సంరక్షణార్థం ఆ రాజులు మిత భాషిత్వాన్ని పాటించారని అర్థం. అనాయాసంగా అబద్ధాలు, బూతులు మాట్లాడుతూ ఉండే స్త్రీ పురుషులు మానసికంగా వైఫల్యం చెందుతారు.

ఆధ్యాత్మికం

-గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

# తోతాపురి మామిడి పచ్చడి

**కావాల్సినవి :** తోతాపురి పచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం-చిన్నముక్క, పచ్చిమిర్చి-నాలుగు, నువ్వులు-రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు-తగినంత, తాలింపు కోసం, జీలకర్ర, ఆవాలు-అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** మామిడికాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రంగా కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పు వేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూనె లేకుండా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు, అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది.



13-5-25 TERA PAGE 8.qxd:13-5-25 TERA PAGE 8.qxd 1/1/02 6:04 AM Page 1



# నందమూరి హరికృష్ణ మనవడు గ్రాండ్ ఎంట్రీ

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన నందమూరి తారక రామా రావు ఫస్ట్ దర్శన్‌కి వరల్డ్ వైడ్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ద్వారా ప్రతిభావంతులైన కూచిపూడి డ్యాన్సర్, తెలుగు అమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ ముహూర్తం షూట్ హైదరాబాదు లోని ఎన్టీఆర్ ఘాట్‌లో వైభవంగా జరిగింది. ప్రారంభోత్సవ వేడుకకు శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీమతి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి హీరో హీరోయిన్లపై నారా భువనేశ్వరి క్లాప్ కొట్టారు. దగ్గుబాటి పురందేశ్వరి కెమరా స్విచాన్ చేశారు. లోకేశ్వరి గౌరవ దర్శకత్వం వహించగా, నందమూరి సుహాసిని, నందమూరి మోహన్ రూప, శ్రీమంతిని, నందమూరి వసుందర బాలకృష్ణ, దగ్గుబాటి నివేదిత, నందమూరి దీపిక, చలసాని చాము, నందమూరి జయశ్రీ, నందమూరి లక్ష్మీ త్రి హరి కృష్ణ, కంటమెన్ని దీక్షి త స్క్రిప్ట్‌ని అందించారు. నందమూరి మోహన్ కృష్ణ డీవోపీ చేశారు. నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ముహూర్తం షూట్‌లో ఈవెంట్‌లో గారపాటి లోకేశ్వరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాన్న ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్న మహా మనిషి. ఆయన లెగసీని ముందుకు తీసుకువెళ్లడానికి ఆయన కుమారులు, మనవళ్లు ఎంతో కృషి చేస్తున్నారు. వారంతా కూడా స్టార్‌లుగా దూసుకెల్తున్నారు. ఇప్పుడుఆయన మునిమనవడు ఇండస్ట్రీ లోకి వస్తున్నారు. మీ అందరి ప్రోత్సాహం అతడికి చాలా అవసరం. అందరూ తారక రామారావును ఆశీర్వ దించాలని కోరుకుంటున్నాను. అతన్ని పరిచయం చేస్తున్న వైవీఎస్ చౌదరికి, గీతకి థాంక్యూ అన్నారు. దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈరోజు నందమూరి కుటుంబం నుంచి మరో తరం తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కళాకారుడు ఎంతో తపస్సు చేయాలి. కళామతల్లి ఆశీర్వాదం ఉంటే ఉన్నతశిఖరాలు అధిరోహిస్తాడు. మా నాన్న ఒక కళాతపస్వీ. ఆయన క్రమశిక్షణతో చలనచిత్ర రంగానికి తన జీవితాన్ని అంకితం చేశారు. అందుకే ఆయన పేరును భారతీయ సినీ రంగంలో సువర్ణాక్షరాలతో లిఖించారు. తర్వాత బాలకృష్ణ, హరికృష్ణ ఇద్దరూ కూడా చలనచిత్ర రంగంపై చెదరని ముద్ర వేశారు. ఆ తర్వాత తరం నందమూరి కల్యాణ్‌రామ్, నందమూరి తారకరామారావు కూడా అంకితభావంతో తమ ఉనికికి చాటుకున్నారు. అలానే ఇప్పుడు మరో తరం పరిశ్రమలోకి వస్తోంది. మేమంతా రామ్ అని పిలుచుకునే ఎన్టీఆర్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు.



# విడుదలకు 'దీక్ష' రెడీ

ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, పి.అశోకుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రందీక్ష. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపు దిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. జూన్ నెలలో సినిమా విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే మంచి పాయింట్‌తో ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించాం. చాలా అందమైన లొకేషన్స్‌లో, చిత్రీకరణ పూర్తి చేసుకున్నాం. అలాగే మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్‌తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. అలాగే ఈ చిత్రంలో నటించిన నటీనటులందరికీ, సాంకేతిక నిపుణులందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. మా బ్యానర్‌లో రాబోతున్న 41వ చిత్రమిది. చాలా పట్టుదలతో తీశాం. ప్రేక్షకుల సపోర్ట్ మాకు అందుతుందని భావిస్తున్నాం. దీని తర్వాత కబడ్డీ అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఏడాదికి కనీసం రెండు సినిమాలైనా చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని చెప్పారు. హీరో కిరణ్ మాట్లాడుతూ, ఆర్‌కే గౌడ్ ఎంతోమంది కొత్త నటీనటులను ఎంకరేజ్ చేశారు. అందులో నేను కూడా ఉండటం అదృష్టంగా భావిస్తున్నా. ఆయన డైరెక్షన్‌లో హీరోగా నటించడం చాలా హ్యాపీగా ఫీలవుతున్నాను. ఇందులో నటించిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరూ చాలా ప్యాషనేట్‌గా వర్క్‌గా చేశారు. దీక్ష టైటిల్‌కు తగ్గట్టే.. అందరూ చాలా కష్టపడ్డారు. దీంతో పాటు తర్వాతి సినిమాలోనూ నాకు అవకాశం ఇచ్చిన రామకృష్ణ గౌడ్‌కి ధన్యవాదాలుఅని అన్నారు. నటి ఆక్స ఖాన్ మాట్లాడుతూ, నా కెరీర్ స్టార్టింగ్ నుంచి నాకు సపోర్ట్‌గా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఇందులో మంచి పాత్రను పోషించాను. హీరో కిరణ్‌తో పాటు నా తోటి నటీనటులందరూ బాగా నటించారు.



# 23న 'వైభవం'

నూతన నిర్మాణ సంస్థ రమాదేవి ప్రొడక్షన్స్ ద్వారా రూపొందుతున్న వైభవం చిత్రం మే 23, 2025న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది. రుత్విక్, ఇక్రా ఇద్రిసి హీరో హీరోయిన్లుగా పరిచయం కానున్న ఈ చిత్రంలో ఒక ప్రత్యేక కాస్టింగ్ కాల్ ద్వారా ఎంపిక చేయబడిన ఎంతో మంది ప్రతిభావంతులైన నటులు ఇతర పాత్రల్లో కనిపిస్తారు. ఇటీవలే సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నఈ ఫీల్ గుడ్ కామెడీ ఎంటర్టైనర్‌కు సెన్సార్ బోర్డ్ నుండి ఇటీవల కాలంలో అరుదైపోయిన క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది.



ఇదివరకే విడుదలైన రెండుపాటలకీ ప్రేక్షలుల నుండి విశేషస్పందన లభించిందని మేకర్స్ ఆనందాన్ని వ్యక్తంచేశారు. మంచి సినిమాలని ఆదరిచడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారన్న సంగతి మరోసారి ఈ చిత్రంతో నిరూపితమవుతుందని దర్శకుడు సాత్విక్ తెలిపారు.

# 'భైరవం' నుంచి 'డుమ్ డుమారే' విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది, విడుదలైన తొలి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. తాజాగా మేకర్స్ మూడవ సింగిల్ డుమ్ డుమారేని విడుదల చేశారు, ఇది స్నేహానికి అంకితంగాఉన్న ఒక వైబ్రెంట్ సాంగ్. కలర్ ఫుల్ కార్నివల్ నేపథ్యాన్ని కళ్లకు కట్టించిన ఈ సాంగ్, చిత్రంలో ముగ్గురు హీరోల మధ్య ఉన్న స్నేహాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. శ్రీ చరణ్ పాకాల లైవ్లీ బీట్‌లతో కూడిన సంగీతాన్ని అందించగా, మధురమైన ఇంటర్ల్యూడ్‌తో భావోద్వేగాన్ని మేళవించారు. లిరిక్ రైటర్ భాస్కరభట్ల స్నేహం యొక్క గొప్పతనాన్ని అద్భుతంగా రాయగా, గాయకులు రేవంత్, సాహితి చాగంటి తమ పవర్ ఫుల్ వోకల్స్‌తో ఆలపించారు. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ ఆకట్టుకునే విధంగా వుంది. బెల్లంకొండ శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, స్నేహబంధం, పాటని మరింత అద్భుతంగా మార్చింది. డుమ్ డుమారే పాట కేవలం మ్యూజిక్ మాత్రమే కాదు, నిజమైన ఫ్రెండ్షిప్‌ని సెలబ్రేట్ చేసుకునే ఓ వేడుక. ఇది బిగ్ స్క్రీన్‌పై మరింత ఇంపాక్ట్ ఫుల్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. హరి కె వేదాంతం సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మ కడాలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్ రైటర్స్. నటీనటులు:బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్, ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై, సాంకేతిక బృందం: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకే రాధామోహన్, సమర్పణ: డా.జయంతిలాలా్ గడా (పెన్ స్టూడియోస్) సినిమాటోగ్రఫీ: హరి కె వేదాంతం.



# 'శుభం'కు అద్భుతమైన స్పందన..


ప్రముఖ నటి, నిర్మాత సమంత రుత్‌ప్రభు నిర్మాణంలో ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందించిన తొలి చిత్రం శుభం. మే9న ఈ ప్రపంచ వ్యాప్తం గా విడుదలైన ఈ సినిమాకు ప్రీమియర్స్ నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. తొలిరోజున సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తొలి రోజున రూ. 1.5 కోట్లు గ్రాస్ కలెక్షన్స్‌ను సినిమా రాబట్టింది. రెండో రోజున కూడా అదే రెస్పాన్స్‌ను రాబట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విజయవాడలో కొన్ని థియేటర్స్‌ను సందర్శించింది. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండెపూడి, వంశీధర్ గౌడ్, డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల తదితరులు ఇన్‌స్టా లైవ్ ద్వారా ప్రేక్షకులను పలకరించారు. సినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ధన్యవాదాలను తెలియజేసింది. సినిమా నిర్మాతగానే కాకుండా, గెస్ట్ రోల్ పోషించిన సమంత ఎంటైర్ టీమ్ సాధించిన విజయం పట్ల గర్వంగా ఉన్నట్లు తెలియజేశారు. చిత్ర యూనిట్ అంతా ప్రతిభావంతులుగా, బహుముఖ ప్రజ్ఞాశాలురని సమంత పేర్కొన్నారు. చిత్ర యూనిట్‌లోని నటీనటుల చక్కటి నటన, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన శుభం సినిమా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అందరినీ అలరిస్తోంది. రచన, దర్శకత్వం చక్కగా ఉందని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర యూనిట్ ఇన్‌స్టా లైవ్‌లోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు సినిమాకు సీక్వెల్ ఉంటుందా? అని ప్రశ్నించారు. దానికి సమంత స్పందిస్తూ అవునని బదులివ్వటం ద్వారా భవిష్యత్తులో శుభం2 సినిమా ఉంటుందని తెలియజేశారు. శుభం సినిమాలో శ్రావణి తన భర్త పాత్రలో నటించిన శ్రీనివాస్ గవిరెడ్డిని రిమోట్ కావాలనే సన్నివేశం తనకెంతో ఇష్టమని సమంత తెలియజేసింది. ఈ సీన్‌కు ఎంతో కనెక్ట్ అయిన ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో సమంత సినిమాలో నటించిన నటీనటులకు... ఏదో సాధించాలనే వారిలో తపన, ఏదో నేర్చుకోవాలనే వారి మనస్తత్వాలను అలాగే కొనసాగించాలంటూ సమంత సలహానిచ్చారు. సినిమాలో తను చేసిన గెస్ట్ అప్పియ రెన్స్‌లో నటించటంపై సమంత స్పందిస్తూ నేను క్యామియో చేయాలని ముందుగా అనుకోలేదు. షూటింగ్ ముందు రోజు కూడా చేయననిచెప్పాను. అయితే ఇప్పుడు ఆ సన్నివేశంలో నటించటంపై చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఇన్‌స్టా లైవ్ చివరలో శుభం మూవీలో మరిడేష్ పాత్రలో నటించిన నటుడు రాగ్ మయూర్ కనిపించారు. తనకంటే సినిమా బండిలో మరిడేష్ బాబు పాత్రలో నటించిన మెప్పించిన రాగ్ మయూర్ ఎంట్రీకే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని సమంత ఈ సందర్భంగా పేర్కొన్నారు.






# తెలుగులోకి రావడం నా డ్రీమ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతి లాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేశాయి. భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** నేను తమిళ్‌లో చేసిన తొలి సినిమాని డైరెక్టర్ విజయ్ చూశారు. భైరవంలో క్యారెక్టర్‌కు నేనైతే యాప్ట్‌గా ఉంటుందని భావించారు. ఆయన కాల్ చేసి ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. అలా ఈ ప్రాజెక్టులోకి రావడం జరిగింది. **ఇది మీ ఫస్ట్ తెలుగు సినిమా కదా... ఎలాంటి ఛాలెంజెస్ ని ఎదుర్కొన్నారు?** లాంగ్వేజ్ పరంగా ఒక బ్యారియర్ ఉంటుందని ముందుగా భావించాను. అయితే మా డైరెక్టర్, రైటర్ సత్య చాలా హెల్ప్ చేశారు. వారి హెల్ప్‌తో ఈ జర్నీ చాలా స్మూత్‌గా జరిగింది. **ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో బోల్డ్ అండ్ హానెస్ట్, అదే సమయంలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. **నిరూపించుకోవడానికి ఎలాంటి ఛాలెంజ్ ఎదుర్కొంటారు?** రియల్లీ ఇది నైస్ ఛాలెంజ్. నాన్న ఇమేజ్‌ని ఒక గౌరవంగానే భావిస్తాను కానీ అది ఎప్పుడూ ఒత్తిడిగా తీసుకోను. **ఇది మల్టీ స్టార్ సినిమా కదా.. ముగ్గురు హీరోలతో మీ జర్నీ ఎలా ఉండేది?** ఇది రియల్లీ వెరీ ఫన్ ఎక్స్‌పీరియన్స్. మనోజ్ నాకు తెలుసు. ఆయన నన్ను సెట్‌లో చూసి ఇక్కడ ఏం చేస్తున్నావ్ అని అడిగారు. తర్వాత ఈ సినిమాలోని నటిస్తున్నానని చెప్పాను. అది రియల్లీ ఫన్ మూమెంట్. **మ్యూజిక్ గురించి?** శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్‌కి అద్భుతంగా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆ పాట కూడా చాలా వండర్ఫుల్‌గా ఉండబోతుంది. **మీరు తెలుగు సినిమాలు చూస్తుంటారా? మీ ఫేవరేట్ మూవీ?** చూస్తాను. నా ఫేవరెట్ మూవీ మగధీర. ఎందుకంటే నేను ఫస్ట్ థియేటర్లో చూసిన తెలుగు సినిమా అది. అలా రాజమోళికి రామ్ చరణ్‌కి నేను బిగ్ ఫ్యాన్‌గా మారిపోయాను.



# ఆర్ఎస్ నాయుడు సర్వైవల్ యాక్షన్ డ్రామా

కంటెంట్ బేస్డ్ సినిమాలు, భారీ స్థాయిలో మాస్ ఎంటర్టైనర్లు రూపొందించడంలో ప్రత్యేకత కలిగిన క్రేజీ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నవదళపతి సుధీర్ బాబు హీరోగా తమ 51వ ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేసింది. ఈ చిత్రానికి ఆర్ఎస్ నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. పిఎంఎఫ్ఎక్స్ఎస్ చిత్రాన్ని విజినరీ నిర్మాతలు టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. వైవిద్యమైన పాత్రలను ఎంచుకోవడంలో మంచి పేరు తెచ్చుకున్న సుధీర్ బాబు, ప్రతిసారి కొత్తదనం కోసం వినూత్నమైన కథలను ఎంచుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు అదే ధోరణిలో ఈ కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సినిమా అధికారికంగా సుధీర్ బాబు పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేశారు. అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఇందులో సుధీర్ బాబు షర్ట్ లెస్‌గా, సాలిడ్ ఫిజిక్‌తో ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. మెట్లపై మృతదేహాలు పడిపోతుండగా, ఆయన ఒక చేతిలో ఆయుధాన్ని పట్టుకుని పైకెత్తుతూ కనిపించడం చాలా క్యూరియాసిటీని పెంచింది. పిఎంఎఫ్ఎక్స్ఎస్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందించబడుతోంది. పోస్టర్‌లోనే ఉత్కంఠను పెంచుతూ, ఇంటెన్స్ మూడ్‌ను సెట్ చేసింది. ఈపాత్ర కోసం మరోసారి సుధీర్ బాబు తన ఫిజిక్‌ని మేకోవర్ చేస్తూ, కండలు తిరిగిన మాచో లుక్‌లో మారిపోయారు. బలమైన యాక్షన్ పాత్ర కోసం ఆయన బీస్ట్ మోడ్‌లోకి వెళ్ళారు. మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ డీటెయిల్స్ మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: నవదళపతి సుధీర్ బాబు.



# 'ఫ్రైడే' నుంచి సాంగ్ రిలీజ్

దియా రాజ్, ఇనయ సుల్తానా, రిహానా, వికాస్ వశిష్ట, రోహిత్ బొడ్డపాటి హీరో హీరోయిన్స్‌గా నటించిన చిత్రం ఫ్రైడే. ఈచిత్రాన్ని శ్రీ గణేష్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద కేసనకుర్తి శ్రీనివాస్ నిర్మించారు. ఈ సినిమాను డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఈశ్వర్ బాబు ధూళిపూడి తెరకెక్కించారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫ్రై డే నుంచి వచ్చిన పోస్టర్లు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. తాజాగా మదర్స్ డే సందర్భంగా అమ్మ ప్రేమను చాటే పాటను రిలీజ్ చేశారు. అమ్మ అంటూ సాగే ఈ పాటను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత రిలీజ్ చేశారు. అనంతరం ఈ పాటను చూసి చిత్రయూనిట్‌ను అభినందించారు. అమ్మ ప్రేమను చాటి చెప్పేలా ఎంతో అందంగా పాటను చిత్రీకరించారని ప్రశంసించారు. చిత్రయూనిట్ కు ఆమె ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పాటను స్నిగ్ధ నయని ఆలపించారు. మధు కిరణ్ సాహిత్యం ప్రతీ ఒక్కరి మనసుల్ని కదిలించేలా ఉంది. ప్రజ్వల్ క్రిష్ బాణీ ప్రతీ ఒక్కరి హృదయాన్ని తాకేలా ఉంది. ప్రస్తుతం ఈ పాట మదర్స్ డే స్పెషల్‌గా నెట్టింట్లో వైరల్ అయ్యేలా ఉంది. సాంగ్ లాంచ్ అనంతరం నిర్మాత కేసనకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, డైరెక్టర్ ఈశ్వర్ బాబు వల్లే ఈ ఫ్రై డే చిత్రాన్ని నిర్మించాను. ఆయన చెప్పిన కథ నాకు చాలా కనెక్ట్ అయింది. నేను ఎదిగి ప్రయోజకుడ్ని అయ్యే టైంకి మా అమ్మ గారు చనిపోయారు. నా ఎదుగుదలను మా అమ్మ చూడలేదు. ఇక ఈశ్వర్ చెప్పిన కథ నా మనసుకు తాకింది. మదర్స్ డే సందర్భంగా అమ్మ పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు. డైరెక్టర్ ఈశ్వర్ బాబు మాట్లాడుతూ, ఫ్రై డే సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. పహల్గాం అటాక్ తరువాత నా మనసు కదిలిపోయింది. నాకు సామాజిక బాధ్యత ఉంది. గతంలో నేను గాడ్సే మీద సినిమా తీశాను. ఈ ఫ్రై డే చిత్రంలో మదర్ సెంటిమెంట్ ఎక్కువగా ఉంటుంది. మదర్స్ డే సందర్భంగా అమ్మ పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాను చూసిన తరువాత ప్రతీ తల్లి తన కొడుకుని ఓ ఛత్రపతి శివాజీలా, మహా రాణా ప్రతాప్ సింగ్‌లా పెంచుతారు. పోరాడే శక్తిని అమ్మ మాత్రమే ఇస్తుంది అని అన్నారు. హీరో రోహిత్ మాట్లాడుతూ, స్నిగ్ధ పాడిన అమ్మ పాట నన్ను కదిలించింది. ఈ కథను ఈశ్వర్ చెప్పినప్పుడు కాస్త షాక్ అయ్యాను. ఈ మూవీలో ప్రతీ సీన్ ఎంగేజింగ్‌గా ఉంటుంది. అమ్మలం దరికీ హ్యాపీ మదర్స్ డే. చిన్నప్పటి నుంచీ నా ప్రతీ అడుగులో మా అమ్మ తోడుగా ఉండేవారు అని అన్నారు. దియా రాజ్ మాట్లాడుతూ, స్నిగ్ధ ప్రాణం పెట్టి అమ్మ పాటను అద్భుతంగా పాడింది. నాకు ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా అందరినీ కెమెరామెన్ అందంగా చూపించారు. నాకు ఈ చిత్రంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. రిహాన మాట్లాడుతూ, ఫ్రై డే సినిమా గురించి ఇప్పుడే ఎక్కువగా చెప్పలేను. స్నిగ్ధ పాడిన అమ్మ పాట అందరినీ కదిలిస్తుంది. నాకు ఈ చిత్రంతో మంచి టీం దొరికింది.



13-5pg10m:13-5pg10m.qxd 5/12/2025 11:26 PM Page 1



## జర్మనీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ టోర్నీలో..
# విజేతగా ఇంగ్లండ్ స్టార్ హ్యారీ

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక జర్మనీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ లీగ్ బుండెస్ లీగ్‌లో హ్యారీ కేన్ తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. 2024-25 బుండెస్ లీగ్ సీజన్‌లో బాయెర్న్ మ్యూనిక్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) జట్టును విజేతగా నిలబెట్టాడు. ఏకంగా ఆరుసార్లు కెరీర్‌లో మేజర్ ట్రోఫీలు సాధించే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయిన హ్యారీ ఏడో ప్రయ త్నంలో విజయవం తమయ్యాడు. ఈ క్రమంలో తన కెరీర్ లో లోటుగా ఉన్న మేజర్ ట్రోఫీని అందుకున్నాడు. బెర్లిన్‌లో సోమవారం బొరుసియా మొంచెన్‌గ్లాడ్‌బాచ్ క్లబ్‌తో జరిగిన 33వ లీగ్ మ్యాచ్‌లో మాన్యుయేల్ నెయుర్ సారథ్యంలోని బాయెర్న్ మ్యూనిక్ జట్టు 2-0 గోల్స్ తేడాతో గెలిచింది. తద్వారా ఈ సీజన్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే బాయెర్న్ మ్యూనిక్ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి బుండెస్ లీగ్ టైటిల్‌ను హస్తగతం చేసుకుంది. మ్యూనిక్ జట్టుకు హ్యారీ కేన్ 31వ నిముషంలో, మైకేల్ ఒలిస్ 90వ నిముషంలో ఒక్కో గోల్ అందించారు. ఈ సీజనులో 30 మ్యాచ్‌లు ఆడిన హ్యారీ కేన్ 25 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా సీజన్‌లోని నామమాత్రపు చివరి మ్యాచ్ ఈ నెల 17న హాఫెన్‌హీమ్ జట్టుతో బాయెర్న్ మ్యూనిక్ టీం తలపడుతుంది.



ఇక మొత్తం 18 జట్లు ఇంటా, బయట పద్దతిలో బుండెస్ లీగ్‌లో పోటీప డుతున్నాయి. ఒక్కో జట్టు 34 మ్యాచ్‌లు ఆడుతుంది. 33 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న బాయెర్న్ మ్యానిక్‌జట్టు 24 విజయాలు సాధించింది.7 మ్యాచ్‌లను డ్రా చేసుకుని, 2 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 95గోల్స్ సాధించి, 32 గోల్స్‌ను సమర్పించుకుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 79 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను ఖరారు చేసుకుంది.




# టెస్టులకు గుడ్ బై
## రోహిత్ బాటలోనే విరాట్

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు టెస్టులకు కింగ్ కోహ్లి రిటైర్మెంట్‌తో షాక్ ఇచ్చాడు. రోహిత్ శర్మ బాటలోనే టెస్టు క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు స్టార్ క్రికెటర్ కోహ్లి. ఈమేరకు ఇన్‌స్టాలో సోమవారం సుదీర్ఘ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో భారతదేశం తరపున అత్య ధిక పరుగులు చేసిన నాల్గవ ఆటగాడిగా కోహ్లి రిటైర్ అయ్యాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ తర్వాత టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది కోహ్లినే. ఇంగ్లాండ్ పర్యటనకు తనను ఎంపిక చేయెద్దని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)కి ముందుగానే సమాచారమిచ్చిన కోహ్లి తాజాగా తన రిటైర్మెంట్‌ను అధికారికంగా ప్రకటించాడు. ఈ సమయంలో రిటైర్మెంట్ వద్దని బీసీసీఐ వారించినప్పటికీ కోహ్లి వాటిని పట్టించుకోలేదు. 2011లో భారతదేశం వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన రెండు నెలల తర్వాత, అతను జమైకాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇక 2025 జనవరిలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నూతన సంవత్సర టెస్ట్ సందర్భంగా అతను ఈ ఫార్మాట్‌లో చివరిసారిగా కనిపించాడు. 123 టెస్టుల్లో కోహ్లి 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. వాటిలో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు - 254 నాటౌట్. 2019లో దక్షిణాఫ్రికాతో పుణెలోని మహారాష్ట్ర క్రికెట్‌అసోసియేషన్ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో ఈ అత్యుత్తమ ప్రదర్శనచేశాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు.

**'ప్రేమతో సైనింగ్ ఆఫ్'**

"టెస్ట్ క్రికెట్‌లో నేను తొలిసారి బ్యాగీ బ్లూ దుస్తులు ధరించి 14ఏళ్లు అయింది. నిజాయితీగా చెప్పాలంటే, ఈ ఫార్మాట్ నన్ను ఈ ప్రయాణంలో తీసుకెళ్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. ఇది నన్ను పరీక్షించింది. తీర్చిదిద్దింది. జీవితాంతం నేను పాటించాల్సిన పాఠాలు నేర్పింది. తెల్లని దుస్తుల్లో ఆడటంలో ఏదో లోతైన విషయం దాగుంది. నిశ్శబ్దమైన ఆనందం, సుదీర్ఘమైన రోజులు, ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉండిపోతాయి. అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక అయిన విషయం కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చాను. ఆశించిన దాని కంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావం తో ఈ ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నా. ఈ గేమ్ నేను మైదానంలో ఆడిన నా తోటి ప్లేయర్లు, ఈ ప్రయాణాన్ని నేను చూడటానికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రేమతో ఇక 269, సైనింగ్ ఆఫ్" అని కోహ్లి తన పోస్టులో రాసుకొచ్చాడు.

# ఐపిఎల్ హిస్టరీలో చెత్త రికార్డ్స్
## ముందే నిష్క్రమించిన నాలుగు జట్లు.. జాబితాలో చెన్నై, ముంబయి, బెంగళూరు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. 12 మ్యాచ్‌ల్లో ఏకంగా 9 ఓడి, 3 మ్యాచ్‌ల్లో నెగ్గి 6 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. ఫలితంగా సీజన్ 18నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా చెత్త రికార్డ్ మూటుగట్టుకుంది. అయితే టోర్నీ నుంచి అందరికంటే ముందే నిష్క్రమించడం చెన్నైకు ఇది రెండోసారి. 2020లో తొలిసారి ఈ చెత్త రికార్డ్ నమోదు చేసింది. మరి ఇప్పటి వరకు ఐపీఎల్ హిస్టరీలో టోర్నీ నుంచి తొలుత పలు జట్టు నిష్క్రమించాయి. దక్కన్ ఛార్జర్స్ 2008 నుంచి 2012 సీజన్‌లలో ఐపీఎల్‌లో పాల్గొంది. ఇందులో 2008, 2011, 2012లో మొదటగానే ఎలిమినేట్ అయ్యింది. పుణె వారియర్స్ ఇండియా కేవలం మూడు సీజన్లలో 2011, 2012, 2013 లోనే ఆడింది. ప్రతి సీజన్‌లోనూ లీగ్ స్టేజీలోనే తొలి సారిగా వైదొలిగిన టీమ్‌ల జాబితాలో చోటు సంపాదించుకుంది. ఇక దిల్లీ క్యాపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలుచుకోలేదు. కానీ చరిత్రలో మూడుసార్లు తొలుత నిష్క్రమించిన జట్టుగా నిలిచింది. 2014లో 14 మ్యాచ్‌ల్లో కేవలం రెండే నెగ్గి లీగ్ టేబుల్‌లో అట్టడుగున నిలిచి అందరి కంటే మొదటగా నిష్క్రమించింది. 2018లో 5 మ్యాచ్‌ల్లో, 2023లో కూడా 5 మ్యాచ్ ల్లోనే గెలిచి ఇంటిబాట పట్టింది. పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకూ రెండుసార్లు టోర్నీ నుంచి తొలుత నిష్క్రమించింది. 2010లో ఆడిన 14మ్యాచ్‌లలో నాలుగు మాత్రమే నెగ్గి పదింట్లో నిరాశపరిచింది. లీగ్ టేబుల్‌లో చివరి స్థానంలో నిలిచి టోర్నీ నుంచి ఇంటిబాట పట్టింది. 2015లో 14 మ్యాచ్‌లకు కేవలం 3 మ్యాచ్‌లలో విజయం సాధించి పాయింట్స్ టేబుల్‌లో చివరి స్థానంలో నిలిచి మొదటగా వైదొలిగింది. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోవడం గమనార్హం. ఆర్సీబీ ఇప్పటివరకూ రెండు సార్లు లీగ్ నుంచి తొలుత వైదొలిగింది. 2017లో ఆడిన 14 మ్యాచ్‌లలో 3 మాత్రమే నెగ్గి పదింట్లో ఓడి ఒక మ్యాచ్ టై చేసుకుని ఇంటిబాట పట్టింది. 2019లో 5 మ్యాచ్ లలో గెలిచి 8 మ్యాచ్ లలో నిరాశపరిచి మొదటగా నిష్క్రమించింది. ముంబయి ఇండియన్స్ ఇప్పటి వరకూ 2013, 2015, 2017, 2019, 2020లో టైటిల్ కైవసం చేసుకుంది. అయితే రెండుసార్లు లీగ్ నుంచి మొదటగా ఎలిమినేట్ అయ్యింది. 2022లో ఆడిన 14 మ్యాచ్‌లలో నాలుగింట్లో మాత్రమే విజయం సాధించింది. 2024 లోనూ నాలుగే నెగ్గి 10 మ్యాచ్‌లలో ఓటమి చెంది లీగ్ నుంచి తొలుతగా బయటకు వచ్చింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 3సార్లు (2012, 2014, 2024) టైటిల్ గెలుచుకుంది. ఒక్కసారి మాత్రమే లీగ్‌లో తొలుతగా వైదొలిగింది. 2009లో టీమ్ ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం మూడునెగ్గి, 10 ఓటమిపాలై మొదటగా నిష్క్రమించింది. కాగా 2013లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చింది. వచ్చిన మూడేళ్లకే 2016లో ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో రాణించలేదు. 2021 ఐపీఎల్ సీజన్‌లో 14మ్యాచ్‌లలో 3 మాత్రమే నెగ్గి 11 విఫలమైంది. దీంతో లీగ్ నుంచి నిష్క్రమించిన తొలి టీమ్‌గా నిలిచింది.

## ఆసియా బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్‌కు త్రుటిలో చేజారిన పతకాలు

**న్యూఢిల్లీ:** ఆసియా వ్యక్తిగత చెస్ ఛాంపియన్‌షిప్ బ్లిట్జ్ విభాగంలో భారత్‌కు త్రుటిలో రెండు కాంస్య పతకాలు చేజారాయి. పురుషుల విభాగంలో తమిళనాడు గ్రాండ్ మాస్టర్ మరళీ కార్తికేయన్, మహిళల విభాగంలో ఒడిశా అమ్మాయి పద్మిని రౌత్ నాలుగో స్థానంలో నిలిచి కాంస్య పతకాలను కోల్పోయారు. నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత కార్తికేయన్ ఏడు పాయింట్లతో మరో ముగ్గురితో కలిసి ఉమ్మడిగా నాలుగో స్థానంలో నిలిచాడు. దాంతో మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించారు. రష్యాకు చెందిన రుడిక్ మకారియన్ మూడో స్థానంతో పాటు, కాంస్య పతకం ఖరారైంది. కార్తికేయన్‌కు నాలుగో స్థానం, భారత్‌కు చెందిన మరో ప్లేయర్ నీలాశ్ సాహాకు ఐదో స్థానం, చైనాకు చెందిన జియాంగ్ హావోచెన్‌కు ఆరో స్థానం లభించాయి. పురుషుల విభాగంలో మొత్తం 111 మంది ప్లేయర్లు పోటీపడగా, 8 పాయింట్లతో రష్యాకు చెందిన 15 ఏళ్ల ఇవాన్ జెమ్లియాన్స్కి విజేతగా అవతరించాడు. ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల సినా మొవాహెద్ 7.5 పాయింట్లతో రజతాన్ని దక్కించుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత పద్మిని రౌత్, చైనాకు చెందిన యుజిన్ సాంగ్, కజకిస్తాన్‌కు చెందిన ఎల్నాజ్ కలియాక్‌మెత్ ఏడు పాయింట్లతో సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. దాంతో మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా కాంస్య పతకాన్ని ఖరారు చేయగా, అది యుజిన్ సాంగ్‌కు లభించింది. పద్మిని నాలుగో స్థానంలో, ఎల్నాజ్ ఐదో స్థానంలో నిలిచారు. 7.5 పాయింట్లతో కజికిస్తాకు చెందిన అలువా నుర్మాన్, రష్యాకు చెందని వాలెంటీనా గునీనా సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంక్‌లను వర్గీకరించగా, నుర్మాన్‌కు స్వర్ణం, గునీనాకు రజతం లభించాయి.




## మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో..
# భారత్ షూటర్స్ చెనాయ్, సబీర కంచుమోత

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ షాట్‌గన్ వరల్డ్ కప్-2025 లో భారత షూటర్లు సత్తా చాటారు. కినన్ చెనాయ్, సబీరా హ్యారిస్‌లు పతకంతో మెరిశారు. నికోసియా వేదికగా జరుగుతున్న మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అదరగొట్టి కంచు మోతో మోగించారు. మూడో స్థానం కోసం తుర్కియే షూటర్లతో పోటీ పడిన ఈ జోడీ అద్భుత ప్రదర్శనతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 34వ స్థానంలో నిలిచిన భారత ద్వయం అసమాన ప్రతిభాపాటవాలతో పతకం కొల్లగొట్టడం విశేషం. ఐఎస్ఎస్ఎఫ్ షాట్‌గన్ వరల్డ్ కప్ మిక్స్‌డ్ పోటీల క్వాలిఫికేషన్‌లో నిరాశపరిచిన కినన్, సబీరలు ఆ తర్వాత పుంజుకున్నారు. టీమ్ విభాగంలో 142 పాయింట్లు సాధించి 34వ స్థానం సాధించారు. మూడో స్థానం కోసం తుర్కియే ద్వయం తొల్గా టన్సర్, పెలిన్ కయాపై 34-33తో విజయం సాధించారు. అగ్రస్థానంలో నిలిచిన చైనా బంగారు పతకం గెలవగా, పోలాండ్ షూటర్లు సిల్వర్ సాధించారు. భారత్‌కు చెందిన శార్దూల్ విమాన్, కీర్తి గుప్తాలు 137 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచారు.


# అప్పుల్లో తమిళనాడు టాప్..

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలోని రాష్ట్రాల్లో ఏటికేడు అప్పులు పెరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు భవిష్యత్తులో తమకు ఉపయోగపడేలా స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనకు అప్పులను వాడుతున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాల్లో వేతనాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు వంటి వాటికోసం వీటిని వినియోగిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉందని ఇటీవల ఆర్‌బిఐ నివేదిక తెలిపింది. మధ్య మొత్తం తమిళనాడు రుణాలు రూ.1.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బలమైన ఆర్థిక వ్యూహం, వృద్ధి ఆధారిత పెట్టుబడుల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తూ తమిళనాడు రాష్ట్రం పెట్టుబడులను సమీకరిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గత కొన్నేళ్లుగా అప్పుల్లో తమిళనాడు నిలకడగా ముందంజలో ఉంది. సంవత్సరాలవారీగా అప్పులు వివరాలు ఇలా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.87,977 కోట్లు, 2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో రూ.87వేల కోట్లు, 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.13 లక్షల కోట్లు, 2025 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2024 నుంచి 2025 ఫిబ్రవరి వరకు రూ.1.01 లక్షల కోట్లు. తమిళనాడు తర్వాత 2025 ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్ర రూ.99వేల కోట్ల అప్పుతో రెండో స్థానంలో నిలిచింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయంలో 22శాతం పెరుగుదలను రాష్ట్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థికవృద్ధికి బలమైన నిబద్ధతను సూచిస్తుంది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 28.7శాతంలోపు దాని డెట్-జిఎస్‌డిపి నిష్పత్తి 26.43శాతంగా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వం, సుస్థిరతను నిర్ధారిస్తుంది.



# రూ.16 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, మే 12:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. అమెరికా చైనా వాణిజ్య చర్చలు, రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలు ఇందుకు తోడయ్యాయి. దీంతో మన సూచీలు ఆకాశమే హద్దుగా పైకెగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకు పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. ఇన్వెస్టర్లు సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ సెన్సెక్స్ ఆరంభంలోనే 80,803.80 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవి చూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు కూడా 4 శాతం మేర రాణించాయి.






ఇంధనం, రవాణా, లోహాలు, రసాయనాలు, ఆతిథ్యం వంటి రంగాలలో ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితి పెంచింది. దీని వల్ల వినియోగం గణనీయంగా పెరుగుతుంది. దీనికి తోడు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# భారత్ వృద్ధి 6.5శాతం: సిఐఐ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 6.5శాతం వృద్ధి చెందుతుందని పరిశ్రమల సంఘం సిఐఐ అంచనా వేసింది. భౌగోళిక రాజకీయ సమస్యల వల్ల కొంత ప్రభావం ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధిని కొనసాగగలదని కూడా సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి అన్నారు. పెరుగుతున్న వాణిజ్య సవాళ్ల నేపథ్యంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవ డానికి దేశం కీలక వాణిజ్య భాగస్వాములతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను కొనసాగించాలని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పెట్టుబడులకు కొంత అవరోధం ఏర్పడవచ్చు. ఇది స్వల్పకాలమే, ఆ తర్వాత పరిస్థితులు సాధారణంగా మారతాయని సంజీవ్ పూరి వివరించారు. ఈ కారణంగా దేశ ఆర్థిక వృద్ధి అంచనాను 6.5శాతంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించింది. ద్రవ్యోల్బణం క్రమంగా దిగివస్తోంది. తాజా

# ప్రీమియం స్కూటర్లపై టీవిఎస్ ఫోకస్!

**ముంబై, మే 12:** దేశీయ స్కూటర్ల మార్కెట్ అంతకంతకూ విస్తరిస్తోంది. ప్రస్తుతానికి 110, 125 సీసీ సెగ్మెంట్‌దే హవా. ఇందులో హోండా యాక్టివా, టీవీఎస్ జుపిటర్, సుజుకీ యాక్సెస్ వంటివి సత్తా చాటుతున్నాయి. తనదైన స్పోర్టీ లుక్‌తో టీవీఎస్‌కు చెందిన ఎన్‌టార్క్ కూడా కుర్రకారును ఆకట్టుకుంటోంది. మరోవైపు ప్రీమియం, పెర్ఫార్మెన్స్ స్కూటర్లకు ఆదరణ పెరుగుతోంది. దీనిపై టీవీఎస్ దృష్టి పెట్టింది. ఎన్‌టార్క్ రూపంలో 150 సీసీ సెగ్మెంట్‌లోకి ప్రవేశించాలని చూస్తోంది. ప్రస్తుతం ప్రీమియం స్కూటర్ల సెగ్మెంట్‌లో యమహా ఏరోక్స్ 155, హీరో మోటోకార్ప్ జూమ్ 160, ఆప్రిలియా 160 సీసీ మోడళ్లు అందుబాటులో ఉన్నాయి. యమహా మొత్తం సేల్స్‌లో ఏరోక్స్ 155వాటా 45 శాతం మాత్రమే. హీరో మోటోకార్ప్ మొత్తం అమ్మకాల్లో జూమ్ వాటా కూడా అంతంత మాత్రమే. కానీ, కుర్రకారు అంచనాలు పెరుగుతున్నాయి. తదనుగుణంగా ప్రీమియం స్కూటర్లకు డిమాండ్ పెరగబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా ఎన్‌టార్క్‌ను 150 సీసీలో తీసుకొచ్చేందుకు సన్నద్ధం అవుతోంది.



# 32 విమానాశ్రయాలు ఓపెన్

**న్యూఢిల్లీ, మే 12:** భారత్‌పాక్ నడుమ ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను మే 15 వరకు మూసివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తొలగిపోవడంతో విమానాశ్రయాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. తొలుత ఈనెల 15 వరకు వాటిని మూసి వేయాలని భావించినప్పటికీ పరిస్థితులు మెరుగుపడటంతో వాటిని తెరిచినట్లు అధికారులు వెల్లడించారు. పౌర విమానయాన కార్యకలాపాలు వెంటనే అందుబాటులోకి వస్తాయని.. ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విమానాల సేవలు, వివరాలకు సంబంధించిన ఇతర విషయాలు తెలుసుకోవడానికి ప్రయాణికులు ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్‌లను పర్యవేక్షించాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సూచించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని వివిధ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో సరిహద్దులకు దగ్గరగా ఉన్న దాడులు జరిగేందుకు అవకాశమున్న చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లూథియానా,భుంటార్, కిషన్‌గఢ్, పటియాలా,శిమ్లా, ధర్మశాల, భఠిండా, జైసల్మేర్, జోధ్‌పుర్, లేహ్, బికనేర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఇటీవల ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో ఈ సేవలను తిరిగి పునరుద్ధరించింది.



# వాణిజ్యం

## టారిఫ్ వార్‌కు విరామం..

**వాషింగ్టన్, మే 12:** పరస్పర ప్రతీకార సుంకాల ప్రకటనలతో ప్రపంచ దేశాలకు, స్టాక్ మార్కెట్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన అమెరికా, చైనా ఓ అవగాహనకు వచ్చాయి. పోటాపోటీగా విధించుకున్న టారిఫ్‌లను తాత్కాలికంగా తగ్గించేందుకు నిర్ణయించాయి. ఇరుదేశాలు 90 రోజుల పాటు తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గించుకుంటాయని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన వాణిజ్య చర్చల్లో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది. వివిధ భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రతిగా ఆ దేశం కూడా టారిఫ్ వార్‌కు దిగింది. దీంతో ట్రంప్ చైనా ఉత్పత్తులపై అమెరికా తన టారిఫ్‌లను 145 శాతానికి పెంచగా.. చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ఆర్థిక మాంద్యం భయాలు తలెత్తాయి. ఈ క్రమంలో అమెరికా, చైనా ప్రతినిధులు స్విట్జర్లాండ్ వేదికగా జరిపిన వాణిజ్య చర్చల్లో టారిఫ్‌లను తాత్కాలికంగా వాయిదా వేసేందుకు నిర్ణయించారు. ఇందులోభాగంగా అమెరికా దిగుమతులపై చైనా తన సుంకాలను 115 శాతం అంటే 125 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనుంది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గిస్తుంది. 90 రోజుల పాటు ఈ టారిఫ్‌లు అమల్లో ఉండేలా ఇరుదేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor :Damerla Sai Baba , *Responsible for selection of news under the PRB Act. Regd.No. H/SD/337/12-14.